

'63 మార్చి నెల జ్యోతి
60 పైసలు
బాలు
అదే పదివేలు
జ్యోతి
జ్యోతి
మార్చి - 1963





''జ్యోతి'' ప్రారంభోత్సవం గడచిన [illegible] తేదీన విజయవాడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జరిగింది. రెండు వందల మందికి పైగా ఆహూతులైన [illegible] ప్రముఖుల సమక్షంలో ప్రముఖ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు. ''ఆంధ్రజ్యోతి'' ఎడిటర్ శ్రీ నార్ల వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు.

''జ్యోతి'' నెలనెలాభివృద్ధి పొందాలని తాము వాంఛిస్తున్నట్టు వారిరువురు తమ ప్రసంగాలలో తెలియజేశారు.

''జ్యోతి'' ప్రారంభ సందర్భంలో పలువురు మిత్రులు, అభిమానులు, ప్రముఖ రచయితలు, సినీ కళాకారులు [illegible] శుభాకాంక్షలు పంపించారు. వారందరికి మా కృతజ్ఞత.

తొలిమాట

జ్యోతి పేజీలు మీరు ఎంత గబ గబ తిరగేద్దామనుకున్నా సాధ్యపడకుండా సాధ్యమైనన్ని సమ్మోహనాస్త్రాలు సంచిక నిండా గుప్పించాము. మోకాల్లోతున జోకులు, కార్టూనులు, కథా చిత్రాలు మీకు అడుగడుగునా తగుల్తాయి; జాగ్రత్తగా చూసుకుంటూ పోవాలి.

ఇది దాదాపు ఒక ప్రత్యేక సంచికగా తయారు కావడంలో ఆరుద్ర గారు చాలా తోడ్పడ్డారు. కూనలమ్మ పదాలు (20వ పేజీ) ఒక ముఖ్యాకర్షణ. నాల్గో మజిలీ (28) అలివేలు అంతరంగంలోని మధుర తరంగం. మళయాయనం (41) కుటుంబరావు గారి తీవ్ర పరిశోధనా ఫలితం. కనక-వీణ (59) గద్యకు పరమావధి. ఇతర విశేషాలకు పేజీ త్రిప్పండి.

అదీ విషయము. అన్నట్టు రానున్న (ఏప్రిల్) సంచిక నిఝంగా ప్రత్యేక సంచిక. ఉగాదికే వస్తుంది. ఇంకా బోల్డు పేజీలూ అవీ వుంటాయి. వెల మామూలే.

పోతే, మీ వైఖరి చూడగా జ్యోతికి మీరింకా చందా కట్టనట్టు కనబడుతుంది. మా వూహని అర్జెంటుగా అపోహ చెయ్యండి.

సచిత్ర మాస పత్రిక
బకింగ్‌హామ్‌పేట పోస్టు :: విజయవాడ-2

మేనేజింగ్ ఎడిటర్ : వి. వి. రాఘవయ్య

విడిప్రతి వెల : 60 న. పై. ఏడాది చందా ఏడు రూపాయలే

సంపుటి 1 మార్చి 1963 సంచిక 2

కథా-కమామీషూ

రాజకీయవార్తావరణం – 6

టోకున శ్రీశ్రీ జోకులు ... భాగవతుల శంకరశాస్త్రి – 9

రామ్మూర్తి పెళ్ళయింది ... రావి కొండలరావు – 10
వలపుకోసమై వలలోపడెనే ...

కూనలమ్మ పదాలు ... ఆరుద్ర 20
పాతబాణీ, కొత్తవాణి

మానసోల్లాసమ్ ... వి. ఎ. కె. రంగారావు – 26

నాల్గో మజిలీ ... శ్రీసుభా – 28
ఆడ బ్రదుకే మధురం

భామా కలాపం – 40
మగవారికి మాత్రమే !

మశకాయనం ... కొడవటిగంటి కుటుంబరావు – 41
దోమజాతిలో మానవ లక్షణాలు

చతుర గణితం – 47
పాత కథ, కొత్త పాయింటు

రామారావు చతుర్శ్లోకాలు ... మధురాంతకం రాజారాం 48
జీవితం చాలీ చాలని దుప్పటి...

సర్దుకుపోండి ... రత్నా మహీధర్ – 57
ఆడవారికి మాత్రమే

కనక - వీణ ... మల్లాది రామకృష్ణశాస్త్రి – 59
కవిసార్వభౌముని కవితా వల్లకిని మీటిన రాజహంస కథ

మార్పుకి మరో పేరు ... శివరాజు సుబ్బలక్ష్మి – – 73
ఆడ బ్రదుకే మధురం ? ?

ఆరుద్ర బాతాఖానీ ... ... – 89
అప్పుతచ్చుల విందు

ప్రార్థన ... బాలగంగాధరతిలక్ – 90
ఎ హిమ్ టు హిమ్

వివాహ జీవితంలో సెక్స్ ... సెక్స్‌పర్ట్ – 92

లిటరేచర్ ... ... – 105

చైత్రయాత్ర ... ... చిత్రరథుడు – 107

తుదిమాట ... . [జోకోక్తులు] – 120

సంపాదక వర్గం :
నండూరి రామమోహనరావు, ముళ్ళపూడి వెంకట రమణ,
బాపు, *వి. ఎ. కె. రంగారావు, రావి కొండలరావు,*

Edited and Published by V.V. Raghavaiah and
Printed by him at Andhra Printers Ltd., Vijayawada-2.

రాజకీయ వాతావరణం

ఈ వ్యాసం ప్రారంభించే నాటికి జనరల్ బడ్జెట్ ప్రతిపాదన ఇంకా జరగలేదుగాని, వానరాకడ ముందు మబ్బుల మసక అలముకున్నట్టుగా వివిధ వస్తువుల ధరలపై బడ్జెట్ నీడ పడడం ప్రారంభమైంది. ఈ సారి పన్నుల ప్రతిపాదనలు భారీ యెత్తునే వుండచ్చునని ఊహాగానం. ముఖ్యంగా తుపాను వచ్చే ముందు ప్రశాంతిలాగా రైల్వే బడ్జెట్ చప్పగా, చల్లగా వుండిపోవడంతో కొత్త బడ్జెట్‌ను గురించి అన్నివర్గాలు మరింతగా బెంగపెట్టుకొనడం సహజం.

దేశంలోని ఆత్యయిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని చూస్తే రైల్వే బడ్జెట్‌లో పెద్దగా విశేషాలేమీ లేవనే చెప్పాలి. టిక్కెట్ రేట్లు మళ్ళీ పెరగలేదన్నది- సామాన్యుడు గట్టిగా వూపిరి పీల్చి హాయిగా నిట్టూర్పు విడవవలసిన విషయం. అయితే రైల్వేమంత్రి బొత్తిగా బంగారు కొండ అనుకోడానికి వీల్లేదు. సరుకుల రవాణా సర్‌చార్జిని నూటికి అయిదు వంతులు, పార్సిళ్ళ రవాణా సర్ చార్జిని పది వంతులు పెంచేశారు. దీనివల్ల రైల్వేలకు అదనంగా 19 కోట్లు ఆదాయం లభిస్తుంది. రైల్వేలు ఈ కొత్త కోట్లు తొడుక్కోనడం, అందులో నాలుగుకోట్లు ప్రభుత్వ ధన కోశానికి చేరడం సంతోషించదగినదేగాని, దీనివల్ల పారిశ్రామిక వస్తువుల ఉత్పత్తి వ్యయం పెరక్క తప్పదు; దాని ప్రభావం ధరలపై పడకనూ తప్పదు.



సర్దార్ స్వర్ణసింగ్

పోతే, ప్రయాణీకుల సౌకర్యాలు కొంతవరకు హెచ్చిస్తామని రైల్వే మంత్రి వాగ్దానం చేశారు. స్లీపింగ్ కోచ్‌లు మరిన్ని రైళ్ళలో ఏర్పాటు చేయడంవల్ల మరికొందరు అదృష్టవంతులు సుఖంగా రాత్రి ప్రయాణాలు చెయ్యవచ్చు. ఇలాంటివే పెట్టెలలో ఫ్యానులు, త్రాగు నీటి సౌకర్యమును మున్నగునవి. మంచిదేగాని, రైళ్ళలో రద్దీ తగ్గే అవకాశం మావు మేర దూరంలో కనబడడం లేదు. ప్రస్తుతం ఈ సమస్య మరొక పుష్కరమో, పురుషాంతరమో గడిచినా పరిష్కారం కాదేమో నన్నంత భయంకరంగా వుంది. అందుచేత వచ్చే సంవత్సరంలో 152 కోట్ల 46 లక్షలు రైల్వేలకు చెల్లించనున్న (నిరుటికంటె అయిదు కోట్లు ఎక్కువ) మూడవ తరగతి ప్రయాణీకులు కొత్త రైల్వే బడ్జెట్‌ను చూసి సంతోషంతో నృత్యం చెయ్యవలసిన అగత్యం కనబడదు.

కాశికి పోయినవాడు, కాటికి పోయినవాడు ఒకటేనని వెనకటి కొక సామెత. ఈ రోజుల్లో రైల్వే ప్రమాదాలు - సారీ - రైల్వే ప్రయాణాలూ అలాగే వున్నాయి. ప్రమాదాలపై దర్యాప్తులు, నివారణకు కమిటీల నియామకాలు, వాటి సిఫార్సులు సజావుగానే సాగిపోతున్నాయి గాని, ప్రభుత్వ వాగ్దానాలను రైల్వే ప్రమాదాలు అంతగా మన్నిస్తున్నట్టు తోచదు.

ఆంధ్రకు సంబంధించి నంతవరకు - ప్రత్యేక మండల నిర్మాణావకాశం బొత్తిగా ప్రబంధ కన్య కటిస్థలంలా, ఒకటో రకం అతిశయోక్తిలా మిగిలిపోతోంది. ఈ మండలం ఏర్పడితేగాని ఆంధ్రప్రదేశ్ రైల్వే అవసరాలు పై వారికి తెలియవు, తీరవు. మనది ఎంత వ్యవసాయరాష్ట్రమైనా, మనకీ రైల్వేలు అవసరమేగదా. ముందు ముందు పారిశ్రామికంగా మన రాష్ట్రం అభివృద్ధి చెందితే (హా! హా!) ఈ అవసరం మరింతగా పెరగదా? అయితే ఒకటి: పారిశ్రామికాభివృద్ధికి ముందు రైల్వే సౌకర్యాల అభివృద్ధి కూడా జరగాలనుకోండి.

ఏమైనా, ఒకందుకు మాత్రం రైల్వే శాఖను అభినందించక తప్పదు. మన పాజీ (అభినవ నాజీ) మిత్రుడు చేసిన దండయాత్ర ఫలితంగా - సైనికుల రాకపోకలతో నేమి, వారికి సామగ్రి సరఫరాతో నేమి - ఈశాన్య ప్రాంతంలో రైల్వేలపై మహాభారం పడింది. ఈ భారాన్ని రైల్వేలు ప్రశంసనీయంగా వహించాయి. దేశరక్షణ కృషిలో రైల్వేల దొక ముఖ్య పాత్ర అని సర్దార్ స్వర్ణసింగ్ అన్నదానిలో అతిశయోక్తి ఏమీ లేదు.



శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి

ఆంధ్ర బడ్జెట్

ఇక రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి. ఇది, బ్రహ్మానందరెడ్డిగారి బడ్జెట్‌ను బట్టి చూస్తే ఏమంత బ్రహ్మానందకరంగా లేదు. ఆదాయం 118.36 కోట్లు కాగా, ఖర్చు 118.26 కోట్లు, పదిలక్షల మిగులు నామ

మాతృదేశ రక్షణ ఒక మహా పరిశ్రమ
దానికి పెట్టుబడి నిర్విరామ శ్రమ

మాత్రం మాత్రమే. రొక్కం నిల్వలో గత సంవత్సరం తరుగు 18 లక్షల చిల్లరకాగా, ఈ యేడాది 9,78 కోట్లకు ఆ తరుగు పెరగ వచ్చునని అంచనా. ప్రణాళికకు ఈ యేడు న్యాయంగా 64 కోట్లు ఖర్చు చెయ్యవలసి వుండగా, కేంద్రం తను సహాయంచేస్తానన్న 42 కోట్లను అత్యయిక స్థితి దృష్ట్యా 32.90 కోట్లకు తగ్గించివేసినందున మన ప్రణాళికా వ్యయాన్ని కూడా 55.27 కోట్లకు తగ్గించుకోవలసి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఈయేడాదిలో ప్రజలనుంచి ఋణ సేకరణ చేయడం లేదు. కేంద్రమే సేకరించి మన వాటాగా 11 కోట్లు యిస్తుంది. అయితే, ఇది కాస్తా కేంద్రాని కివ్వవలసిన అప్పుల కిందే జమ అయిపోతుంది గనక మనకి లాభించే దేమీ లేదు,

కాగా, ఎలా లేదన్నా ప్రణాళికా వ్యయం నిమిత్తం 20.87 కోట్లు దాకా రాష్ట్రం తనంతట తాను సమకూర్చుకోవాలి. ఇందులో, కొంత కరెంట్ రివిన్యూల మిగులు, విద్యుచ్ఛక్తి బోర్డు ఋణాలు మొదలైన వాటి వల్ల భర్తీ అయినా ఇంకా 9.60 కోట్లను ఎలాగైనా సేకరించుకోవాలి. మోటారు బండ్లపై పన్ను హెచ్చింపువల్ల, అమ్మకం పన్ను సవరణవల్ల మరొక రెండుకోట్లు ఆదాయం వస్తుంది. మరొక నాలుగుకోట్లను సంపాదించడానికి సీరా షాపులపై కట్టుదిట్టాలు చేయాలని, పట్టణాలలో ఖాళీ స్థలాలపై తగు పన్ను విధించాలని ఆర్థిక మంత్రి యోచిస్తున్నారు. ఎంత చేసినా ఇంకా మూడు కోట్లదాకా సేకరించాలి. దీని విషయమై ఆలోచన ఆర్థిక మంత్రి ప్రస్తుతానికి వాయిదా వేశారు. ఇప్పటికే పన్నులతో ఆపన్నులైపోయిన ప్రజలపై మరింత భారం వేయడం తగదు. ప్రభుత్వం తన ఖర్చును మరింత అదుపు చేసి, పొదుపు చేయడం వల్లనే ఈ లోటును భర్తీ చేయవలసి వుంది.

ఏమైనా మనం తలపెట్టిన ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టులు ఫలోన్ముఖమై, వాటి నుంచి రావలసినంత ఆదాయం రావడం మొదలెడితేగాని రాష్ట్ర ఆర్థిక స్థితి చెప్పుకోదగినంతగా మెరుగుపడదు.

వ్యావసాయికంగా అనావృష్టి, అంతకంటె ఎక్కువగా అతివృష్టివల్ల చాలా నష్టం జరిగినా, పరిస్థితి సంతృప్తికరంగానే వుంది. కాని పరిశ్రమల సంగతేమిటి? వాటి కవసరమైన విద్యుచ్ఛక్తి సంగతేమిటి?

అన్ని రాష్ట్రాల సమానాభివృద్ధే తనలక్ష్యమని కేంద్రం పదే పదే నొక్కి వక్కాణిస్తున్నా, ఆంధ్రుల దగ్గిరికి వచ్చేసరికి శీతకన్ను వేస్తోంది. రామచంద్రపురం దగ్గిర భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణం వాయిదా పడబోయే వరకూ వచ్చి మళ్ళీ పరిస్థితి సర్దుకుంది. ఈ ఫ్యాక్టరీ నిర్మాణం యథావిధిగా కొనసాగుతుందని భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం హామీ ఇచ్చారనుకోండి. కాని మనకింకా న్యాయంగా రావలసిన శ్రీశైలం-నాగార్జునసాగర్ ప్రాజెక్టు, పోచంపాడు ప్రాజెక్టుల సంగతేమిటి? కృష్ణా, గోదావరీ నదీజలాల వివాదం చివరి కేమవుతుంది? గోదావరి నీరు కృష్ణలోకి, కృష్ణనీరు మదరాసుకు పోవలసిందేనా? పుష్కలంగా నీరు, ఖనిజ సంపదా అన్నీ వుండి ఆంధ్రుల నోట్లో శని తప్పదా?

ఇవన్నీ వెండి తెరపై చూడుడు.

యోకున శ్రీశ్రీ జోకులు

ఒకసారి మదరాసు సెంట్రల్ స్టేషనులో శ్రీశ్రీ కనబడితే మొక్కపాటి నరసింహశాస్త్రిగారు "ఊరికేనా?" అని ప్రశ్నించారు.

"ఊరికే" అని శ్రీశ్రీ సమాధానం.

ఈ రెండో జోకులోనూ శ్రీశ్రీగారే కథానాయకుడు. మదరాసులో పూర్వం ఒక తెలుగు కాఫీ హోటేలు వుండేది. దాని ప్రత్యేకత పెసరట్లు. కొందరం వెళ్ళి కుర్చీలలో కూర్చొని కావలసినవి ఆర్డరిస్తున్నాం. శ్రీశ్రీ తనకి సహజమైన పరధ్యానంలో వున్నాడు. అందరం అట్లు ఆర్డరు చేసి "శ్రీశ్రీగారూ! మీకూ అట్టు చెప్పేం" అన్నాం.

ఆయన "అట్లే కానిండు" అన్నాడు.

ఈ మూడో జోకులోనూ మదరాసే రంగస్థలం. ఆ రోజుల్లో వుండే దేవుడు మేలు చేసి ఇప్పటికీ వుంటున్న, ఆ మాట కొస్తే ఎప్పటికీ వుండే ఆలిండియా రేడియోవారు ఒక కవి సమ్మేళనం ఏర్పాటు చేశారు. అన్నట్టు, ఇప్పటికీ, ఎప్పటికీ ఆలిండియా రేడియో అక్కడ వున్నా, తెలుగు కవి సమ్మేళనాలు మాత్రం అచ్చోట (హా! గతించిన ముచ్చటలు). సరే రేడియోవారు రమ్మంటే, పేరు మోసిన కవులు కొత్త రచనలుచేసి వాటిని పట్టుకొని ప్రొద్దుటే హాజరయ్యారు. అందరూ వచ్చారు గాని కృష్ణశాస్త్రిగారు రాలేదు. "ఏం చెప్మా, ఇంకా రాలేదు" అని కవులు తమలో తాము అనుకొంటూ వుండగా శ్రీశ్రీ "సకాలానికి రావడం శాస్త్రీయం. రాకపోవడం కృష్ణశాస్త్రీయం" అని జోకాడు. కొంత సేపటికి కృష్ణశాస్త్రిగారు వచ్చారు. మధు మధురంగా, లలిత లలితంగా, "ఏమర్రా! మీరంతా కొత్త రచనలు రాసుకొచ్చారా? నే నేం రాయలేదే" అని శాస్త్రిగా రన్నారట.

తక్కున శ్రీశ్రీ "మీరు రాయని భాస్కరుడిలా గున్నారు" అని ఉపమానించాడు.

ఒకసారి... ఈసారి మదరాసులోకాదు, విశాఖపట్టణంలో, అందులోనూ సముద్ర తీరాన శ్రీశ్రీగారూ, వేదుల సత్యనారాయణ శాస్త్రిగారూ కలసి నడుస్తున్నారు. వేదుల వారు అనే రోలు శ్రీశ్రీ అనే మద్దెలతో తన కష్టాలు చెప్పుకొని "ఎందుకొచ్చిన బ్రతుకు శ్రీశ్రీ! ఈ మనిషిగా, పైపెచ్చు తెలుగు కవిగా పుట్టడం కన్న ఈ సముద్రతీరంలో పీతగా పుట్టినా బాగుండేది. ఈ కష్టాలు లేకపోను" అన్నారట.

శ్రీశ్రీ "పీత కష్టాలు పీతవి!" అని ఫిలాసఫించాడు.

రాళ్ళబండి కుటుంబరావుగారు వేసిన ప్రశ్న: "శ్రీశ్రీగారూ! మీ రెప్పుడైనా బట్టతల మీద పద్యం రాశారా?"

"అబ్బే! నే నెప్పుడూ కాగితాలపైనే రాస్తాను" అని జవాబు,

రామ్మూర్తి పెళ్ళయింది!





రావి కొండల రావు

బస్సుకోసం పడిగాపులు కాస్తూ ఫర్లాంగున్నర పై చి
లుకున నించున్న క్యూలో చిట్టచివర వచ్చి చేరిన వసంత,
కొంత సేపటికి మధ్య కొచ్చి - వెనక్కు తిరిగి చూసుకుని
"పూర్వకాలం" నాటి తన స్థానాన్ని తలచుకుని, తను ఎంత
ముందు కొచ్చిందో వూహించుకొని, "ఓయబ్బో" అ
నిట్టూర్చి ముందు నడక సాగించింది. ఈ లోపల వచ్చే
బస్సులు వస్తున్నాయి - అట్లాగే పోతున్నాయి.ఎక్కుతున్నవా

ఎక్కుతున్నారు - మిగతావాళ్లు క్యూలో పడి కొట్టుకుంటున్నారు. వసంత వెనక్కు తిరిగి చూసుకోవటంలో, ఆరు శాల్తీలకు వెనక నున్న తాజా యువకరత్నం ఒకడు-తన కోసమే కాబోలు ఆ చూపు అనుకొని, మృదువుగా కాలరు నిమురుతున్నాడు.

క్యూలోని జనాభాలో కొందరు అక్కడే కూలబడుతున్నారు. మరి కొందరు కాళ్ళు నొక్కుకుంటున్నారు. ఒకాయన ఆ క్యూలో నించునే, శరత్ బాబు పెద్ద నవల పూర్తిచేసి, పుస్తకం ముడిచి- మరో పుస్తకం వుంటే బాగుండును అని తలపోశాడు. ఒకడు, లెక్కవేసుకొన్న ప్రకారం ఇరవై నాలుగు సిగరెట్లు కాల్చాడుట. కొందరు స్టూడెంట్లు క్యూలో నడుస్తూనే పాఠాలు కంఠతా పడుతున్నారు. వసంత ఇవేమీ చెయ్యకుండా అటూ ఇటూ వున్న పరిసరాలను మాత్రం చూడసాగింది. "ఈ ప్రక్క మేడ ఎంతసేపని చూడను?" అని విసుక్కున్నది కూడా. ఆమెకు ఆరుగురి వెనకనున్న ఆ యౌవనుడు-ఆమె వెనక్కు వచ్చి చేరాలని-మహా ఉవ్విళ్ళూరిపోతున్నాడు.

బస్సుల రాకడా, అసువుల పోకడా తెలియవని పెద్దలంటారు. అందువల్ల పెద్దల వాక్కును జవదాటని ఇంకో బస్సు-ఎట్టకేలకు తెలియకుండా, ఛట్టునవచ్చి నించుంది. సాగుతున్న చీమలబారు దగ్గర కాస్త వూదితే, బారు చెదిరి అటూ ఇటూ పోయినట్టుగా-బస్సు ఆగగానే ఈ "బారు" కూడా చిందరవందరై తోపులాటలూ, హడావుడులతో బస్సు ద్వారం ముందు ముద్దగా మూగింది. ఆ ముద్దంతా మగ ముద్ద. ముగ్ధలంతా వెనక్కు వుండిపోయారు. ఒకడినో, అరనో సేకరించుకుని - మిగతా వాళ్ళను వాళ్ళ ఖర్మకు వదిలి-మంత్రిగారి బావమరదల్లే పోజిచ్చి-బస్సు సాగిపోయింది. మళ్ళీ క్యూ-క్యూలో వసంత,-ఇందాక ఆరుగురి వెనక కాలరు నిమురుతూ నించున్న కుర్రాడు ఈసారి ఆమె వెనకగా-తయారయినాడు.

"ఇట్లా ఐతే ఎట్లా?" అన్నది వసంత లోలో. తనూ మగవారిలాగానే ముందంజ వెయ్యాలి. దేశ నాయకులూ పెద్దలూ సమాన హక్కులంటున్నారు. ఆకండక్టరేదో కాటుకా బొట్టు పెట్టి తనను ఆహ్వానిస్తాడని తను కూచుంటే-అదే నించుంటే-అయ్యే పనికాదు. తను కూడా సాహసం ప్రదర్శించాలి. వసంతను వెంబడిస్తున్న యువకరత్నం ఆమె జడలోని పూవులను పట్టీగ్గా వాసన చూడబోయి, టక్కున తగ్గాడు. వసంత ఇవేమీ పట్టించుకోలేదు-ఆమె ధ్యానం అంతా అప్పుడు బస్సు మీదే వుంది.

కొంత కాలానికి మరో బస్సు వచ్చింది. వసంత తెగించింది. మగవారి సందర్నీ ఛేదించుకొంటూ, మగతనం ప్రదర్శిస్తూ జబర్దస్తీగా బస్సులో జొరబడింది. "లేక పోతేటా-" అనుకొంది నిట్టూరుస్తూ. ఆడది కూడా మగాడిలాగా తయారైతేనే కాని మగవాళ్ళు లొంగరు, అని సిద్ధాంతీకరించుకున్నది.

స్టాపులోంచి బస్సు కదిలిపోయింది. వసంత వెనకాలేవుండి, స్వప్న సీమలో విహరిస్తున్న ఆ హీరో ట్రాజిడీలోపడి, "నన్నొక్కణ్ణి...ననొక్క...ణ్ణి" అని బస్సుతో మొరపెట్టుకున్నాడు. ఆ మొరను కాస్తకూడా ఖాతరు చెయ్యకుండా ఆ శకటం ముందు బర్రుమని, వెంటనే తుర్రుమంది.

వసంతకు బస్సులో నించోటానికి కూడా స్థలం కరువైంది. ఏదో విధంగా సర్దుకుని-నించుంది. ఆమె నించున్న ప్రక్కనే వున్న సీటులో కూచుని వున్న రామ్మూర్తి-"స్త్రీలను గౌరవించవలెను" అనే పెద్దల వాక్యాన్ని స్ఫురణకు తెచ్చుకుని - లేచి, ఆమెను కూచో మన్నాడు.

"థాంక్స్" అన్న దామె - కూచోకుండానే.

"ప్లీజ్ సిడవున్" అన్నాడు రామ్మూర్తి ఆంగ్లంలో మరింత మర్యాదగా, ఆమెను చూసి.

ఈసారి ఆమె, రామ్మూర్తి ముఖాన్ని చూస్తూనే సీటులో కూలబడింది, ఆమె పెదవులేవో "థాంక్స్" అన్నట్టుగా కదిలాయి. వసంత వీక్షణాలు రామ్మూర్తి మీదపడ్డాయి. "ఎంత మంచి హృదయం! మగాళ్ళలా కాదు. అసలు మగాళ్ళ పోలికలే లేవు పాపం! ఎంత ఆదరణ, ఎంత గౌరవం" అనుకొన్నది వసంత రామ్మూర్తిని మెచ్చుకుంటూ. కాస్సేపటికి ఆమె - రామ్మూర్తి అందాన్ని కూడా మెచ్చుకుంటూ - "ఎంత బావున్నాడు" అనుకుంది. ఐతే వసంత గురించి రామ్మూర్తి ఏ అభిప్రాయమూ వెలిబుచ్చుకోలేదు. అతని దృష్టి ఇంకెక్కడో వుంది.

సీటు ప్రక్కగా నించున్న రామ్మూర్తికి తగిలేట్టుగా వసంత చెయ్యి విసిరింది. ఒళ్ళు ఝల్లు మన్నది. "ఎంత మంచి ఝల్లు" అనుకుంది పారవశ్యంలో. "తొలి చూపులోనే యితన్ని నేను వలచానా" అన్నది వసంత స్వగతాన.

కొంతసేపటికి రామ్మూర్తి బస్సు దిగే ప్రయత్నం చేశాడు. వసంత ఛట్టున కళ్ళు తెరిచి చూడగా - తాను దిగాల్సిన స్టాపుకు మూడు స్టాపులు ముందు కొచ్చింది. "అరెరె" అనుకొని, తొందరగా ఆమె కూడా అతని వెనకాలే బస్సు దిగింది. బస్సు వెళ్ళిపోగానే తల వంచుకుని వెళ్ళిపోతున్న రామ్మూర్తిని చూసి - "ఇదిగో చూడండి" అన్నది వసంత.

రామ్మూర్తి చూశాడు.

"మీ ఉపకారానికి చాలా కృతజ్ఞతలండీ" అన్నదామె.

"దేనికి? ... ఓహో... అదా... దానికేం..." అని రామ్మూర్తి పోబోయాడు.

"చూడండి" అంది వసంత.

"ఇందాక చూశాగా"



అసలు సిసలు సంగీత ప్రియుడు: అందమైన అమ్మాయి స్నానాల గదిలో నీళ్ళోసుకుంటూ జోరుగా పాటలు పాడేస్తుంటేతలుపు కన్నం వద్ద చెవిపెట్టి ఆనందించేవాడు.

"అది కాదు - మీ రెంత మంచివారు! మీకు నా కృతజ్ఞతలు."

"చెప్పా రా మాట" అని రామ్మూర్తి సాగిపోయాడు.

"చూడండి" అన్నది వసంత మళ్ళీ.

ఈ సారి రామ్మూర్తికి కోపం వచ్చింది. "ఏమిటది చెబుతూవుంటే - మీ వేషాలు నా దగ్గిర సాగవు" అన్నాడు గట్టిగా.

"నేనేం వేషం వేశానండీ -" అన్నది భయంగా.

"నాకు తెలుసు. ఇట్లా నా వెంటపడి, నన్ను వలలో వేసుకోవాలని మీ ప్రయత్నం. ఇక్కడవేం సాగవు. జాగ్రత్త. ఇంకా వెంటాడారంటే, మా నాన్నగారితో చెప్పి.."

"క్షమించండి. మీకు చాలా కష్టం కలిగించాను. మీకు అభ్యంతరం లేకపోతే - మీ పేరు చెబుతారూ?"

"రామ్మూర్తి!" అన్నాడు రామ్మూర్తి కోపంగా, కుండ బ్రద్దలుకొట్టినట్టు.

"రామ్మూర్తి! ఎంత చక్కని పేరు... మరి మీ యిల్లు..."

ఈ సారి రామ్మూర్తి మండిపోయాడు. "చెబుతూంటే వినిపించుకోకుండా నడివీధిలో ఈ అల్లరేమిటి? వెళ్ళండి... అదే మా యిల్లు..." అని చరచరా వెళ్ళి ఇంట్లో దూరి, రామ్మూర్తి తలుపు గడియ వేసేశాడు.

ఆ తలుపులకేసి చూస్తూ వసంత పదిసార్లు కనురెప్పను విదిలించి, తీయని బాధతో నిట్టూర్చింది.

"నువ్వు ఇంకా భోజనానికి రావా వసంతా" అని పలకరించింది ఆమె హాస్టల్ రూమ్ మేటు సరళ. వసంత సమాధానం చెప్పలేదు. పక్కమీద శయనించి దిండుకింద తలదూర్చుకుని బొమ్మల్లే పడి వున్నది.

"ఏం వసంతా - ఏమి టిది?" అన్నది సరళ మళ్ళీ.

వసంత వినిపించుకోలేదు - కదలలేదు. మెదలలేదు.

సరళకు ముచ్చెమటలూ పోశాయి. "ఆడపిల్లల హాస్టల్‌లో విద్యార్థిని దుర్మరణం - హత్యో, ఆత్మహత్యో తేలక పోలీసులు మథనపడ్డ వైనం" అని న్యూసు హెడ్డింగు వూహించుకొన్నది. సరళకు ఇంక కాళ్ళు స్వాధీనంలో లేవు. "ఓ విమలా, కమలా.. పద్మా... సీతా... లక్ష్మీ... జగదాంబా... మృణాళినీ... సత్యభామా..." అంటూ ఎలుగెత్తి అరవసాగింది - అరణ్య మధ్యంలోని ఆర్తనాదంలాగా.

ఈ దెబ్బకుగాని వసంత మేలుకోలేదు. ఆమె ఛట్టున లేచి కూచుని."ఏమి టా గావు కేకలు?" అని అరిచింది.

"అమ్మయ్య-నువ్వు బ్రతికే వున్నావా-గుండె అదిరిపోయింది. అందుకని..."

"అట్లా కాకిలా అరిచావు"

ఇంతలో ఇందాకటి నామధేయాలన్నీ వరసక్రమంలో అక్కడికి పరుగెత్తాయి- "ఏమిటి...ఏమిటి...ఏం జరిగింది?"... అంటూ.

"ఏమీ లేదు. మీరంతా వెళ్ళండి. ఈ సరళ వట్టి దొంగ రాస్కెల్" అన్నది వసంత కూచుంటూ.

"అసలు జరిగిం దేమిటి వసంతా?" అని అడిగింది సత్యభామ.

"నథింగ్. మీరంతా వెళ్ళండి..వెళ్ళండి.. వెళ్ళరేం!"

వసంతకు పిచ్చో పిశాచమో పట్టిందని ఆ భామలంతా బయటకు పరుగెత్తారు.

వసంత తలుపు గడియ వేసేసింది.

"అయ్యో - నే నుండిపోయాను. నన్ను కూడా పోనీ" అన్నది సరళ భయంగా.

"నువ్వుండు సరళా...సరళా! నాకు నువ్వు ఒక మహోపకారం చెయ్యాలి... ఇలా కూచో... సరసన కూచో... నా హృదయ స్పందనం నీకు వినిపిస్తోందా? వినిపించదు. అసలు, హృదయం అక్కడుంటేగా-అ దెప్పుడో తస్కరించబడ్డది. ఆ యువకు డెవరో...ఏమిటో...ఆ నల్లని కురులు ... తెల్లని పలువరస ... చల్లని చూపులు...మెల్లని నడకా..."

"ఐ సీ! ఇదన్నమాట నీ పిచ్చి! ఇంతకూ ఎవరా నాయక శిఖామణి? నాతో చెప్పు-చెయ్యగలిగిందేమన్నావుంటే చేస్తాను"

"హుం! నీవల్ల కాదు. ఐనా నువ్వు చెయ్యగలవనే ధైర్యం నాకుంది. ఎట్లాగైనా సరళా! నువ్వు నన్ను కాపాడాలి."

"ఇంతకూ ఆ హీరో ఎవరంటే?"

"ఆయన పేరు...పేరు...అబ్బ చెప్పలేను"

"సరే, నే వెళ్తాలే. పిచ్చాసుపత్రిలో బెడ్ రిజర్వు చెయ్యాలి"



నలభై ఐదేళ్ళ పైబడ్డ ఒహాయన రాత్రి పడుకో బోయేటప్పుడు "నవజీవన యవ్వన గుళికలు" ఆబగా ఓవర్ డోస్ వుచ్చేసుకున్నాడు. తెల్లారాక భార్య లేపగా లేపగా చివరికి మేలుకున్నాడు.

"అబ్బ, ఏంటే అప్పుడే నిద్దర్లేపుతావు, నే నివాళ స్కూలుకెళ్ళను" అని గారాలు పోయాడు.

"ఆఁ ఆఁ...వుండుండు. ఆయన పేరు రామ్మూర్తి!" అని ఛట్టున చెప్పింది వసంత-ఆకాశమంత సిగ్గుపడిపోతూ.

"ఐతే ఆయనా నువ్వు ప్రేమించుకొని ఎన్నాళ్ళయింది?"

"ఎన్నాళ్ళో ఐతే ఇంకా ఇట్లా జీవించి వుండేదాన్నా? ఈ రోజే"

"తాజా ప్రేమా! అందుకనే వేడి ఎక్కువగా వుంది" అని తన ధోరణిలో సరళ జోక్ వేసింది. -

ఆ తర్వాత వసంత సరళను ప్రక్కన కూచోబెట్టుకుని, చాలా తియ్యని కబుర్లు చెప్పింది. రామ్మూర్తి, తనూ ఎట్లా కలుసుకున్నారో - అతని మాటల ధోరణీ-అతని ఇల్లూ ఇవన్నీ చెప్పింది. "నీ ప్రాణం పోయినా సరే, నా ప్రాణం కాపాడాలి" అని కూడా చెప్పింది. చేతనైనంత సహాయం చేస్తాను. ముందు భోజనానికిలెమ్మంది సరళ.

సరళ రామ్మూర్తి ఇంటి ముందు నించుని "ఇది రామ్మూర్తిగారి ఇల్లేనా?" అని అడిగింది గట్టిగా. ఎవరూ

సమాధానం చెప్పలేదు. అదే ముక్క మళ్ళీ అంది-మరింత గట్టిగా. ఓ యువకుడు వచ్చాడు-అమ్మాయి తమ ఇంటి ముం దేమి టని ఆశ్చర్యపోతూ.

'నమస్కారం రామ్మూర్తిగారూ! నేను మీతో పనివుండి వచ్చాను" అన్నది సరళ.

"నేను రామ్మూర్తిని కాను. లక్ష్మణ రావును. మీ పనేమిటో నాతో చెప్పండి" అన్నా డా యువకుడు సరళ వేపు ఓరగా చూస్తూ.

"రామ్మూర్తిగారు లేరా?"

"వస్తారు. మీ రిట్లా వచ్చి కూచోండి" అని లక్ష్మణరావు సరళను లోపలకు ఆహ్వానించాడు. సరళ పెద్ద చిక్కులో పడింది. తనేమో, వసంత ప్రేమ వ్యవహారంలో రామ్మూర్తికోసం వస్తే-మధ్య ఈ లక్ష్మణ రా వెవడో తనమీద దృష్టి సారిస్తాడు. ఈ ప్రేమలు ఇట్లాగే ప్రారంభ మవుతాయి-వీటికి అర్థం లేదు, అని విసుక్కుంది. తన మీది ప్రేమతో ఈ లక్ష్మణరావు కూడా ఎవర్నయినా తన దగ్గరకు పంపుతాడా-తనను వసంత పంపినట్టు! "రామ్మూర్తితో మీకు ఏపాటి పరిచయం?... మీ విషయం ఎప్పుడూ వాడు నా దగ్గర ప్రస్తావించలేదే! ఐనా, పైకి నంగిలా నటిస్తాడు గాని-వెధవ అసాధ్యుడు లెండి. అంటే-ఈ విషయంవల్ల తేలుతోంది. మీ పేరు?... పోనీలెండి. పేరులో ఏ ముంది? నేను రామ్మూర్తి కజి న్ను. వాడి తండ్రి, మా నాన్నా పెద్ద తండ్రి పినతండ్రి పిల్లలు. నా కన్నీ మా నాన్న పోలిక లొచ్చాయి. ఆయన మహా గట్టి వాడు..." ఈ ధోరణిలో ఆ కుర్రాడు ఉప న్యాసం దంచుకుంటూ పోసాగాడు. సరళ దేనికీ సమాధానం ఇవ్వలేదు. ఆమె రామ్మూర్తికోసం నిరీక్షించసాగింది.

కాస్సేపటికి రామ్మూర్తి వచ్చాడు. అతన్ని చూడగానే లక్ష్మణరావు తగ్గాడు. ఐతే రామ్మూర్తి సరళను గాని-సరళ రామ్మూర్తినిగాని పలకరించుకోక పోవడం వల్ల - అతనే కలిగించుకుని "ఇతనే రామ్మూర్తి" అన్నాడు ఆశ్చర్యంగా చూస్తూ.

సరళ లేచి నమస్కరించింది.

"ఎవరికోసం?" అన్నాడు రామ్మూర్తి లక్ష్మణరావు కేసి చూసి.

"నీకోసమేరా వాజా! ఆడపిల్ల వెతుక్కుంటూ వచ్చి అడిగితే, నివ్వెరపోతా వేంరా నంగి-నీ కోసమే!"

"నా కోసమా! వీల్లేదు. నిన్న నో అమ్మాయి. ఇవా ళో అమ్మాయి. అంతా రౌడీ మూక-దయచేసి మీరు వెళ్ళండి" అని రామ్మూర్తి ఛ్రుప్ఛ్రున లోపలకు పోయాడు.

సరళ రెండు మూడు సార్లు పిలిచిందిగాని, రామ్మూర్తి పలకలేదు. చివరకు లక్ష్మణ రావును చూసి "మీరో పని చేస్తారూ?" అని అడిగింది నెమ్మదిగా.

"ఒక పనా! ఏం చెయ్యమన్నా చెయ్యడానికి సిద్ధంగా వున్నాను. సప్త సముద్రాలూ ఔపోసన పట్టమంటారా - భూమినీ, పర్వతాలనూ వేరుచెయ్య మంటారా?" అన్నాడు లక్ష్మణరావు ధాటీగా నించున్ని.

"భూమినీ పర్వతాలనూ వేరు చెయ్యండి" అన్నది సరళ సీరియస్‌గా. లక్ష్మణరావు మళ్ళీ మాట్లాడలేదు. నవ్వు దామనుకొంటే

అసీ పలకలేదు. ఎట్లా లేచాడో అట్లాగే చతికిలపడ్డాడు.

"ఏమీ అక్కర్లేదు-మీరు రామ్మూర్తిగారిని పిలిస్తే చాలు" అంది సరళ.

''ఇంతేనా?" అని లక్ష్మణరావు లోపలకు వెళ్ళి-ఇరవై నిమిషాల తర్వాత రామ్మూర్తిని లాక్కువచ్చాడు.


"ఇదిగో చూడండి. నా పేరు సరళ. నిన్న మీతో మాట్లాడిన అమ్మాయి పేరు వసంత. వసంత మిమ్మల్ని గాఢంగా ప్రేమిస్తోంది. మీరు లేకపోతే బ్రతకలేదు. ఇదిగో వుత్తరం. దీనికి సమాధానం పంపండి. లేదా, ఒక నిండు ప్రాణిని హత్యచేసిన వారవుతారు." అని తెచ్చిన ఉత్తరం అక్కడ పడేసి-సరళ చరచరా బయటకు నడిచింది. "సరళా'' అంటూ లక్ష్మణరావు ఆమె వెంటపడ్డాడు.

రామ్మూర్తి వసంత రాసిన ఉత్తరం చదివాడు. అందులో నానా కవిత్వమూ వుంది. మామూలు ప్రణయ భాష అంతా ఉపయోగించింది. ఆ ఉత్తరం చదివిన వెంటనే కొద్దిగా మెత్తబడ్డట్టు కనిపించినా, అంతలోనే మళ్ళీ కోపం తెచ్చుకున్నాడు. "ఈ ఉత్తరాన్ని మా నాన్నకు చూపిస్తాను" అనుకున్నాడు - గట్టిగానే. ఈ మాట రామ్మూర్తి తండ్రి విన్నాడు కూడా. ఆయన అప్పుడే లోపలకు వస్తూ

"ఏ వుత్తరం?" అని అడిగాడు.

"ఈ వుత్తరం. ఎవరో వసంతట. కాలేజీ పిల్ల. నన్ను ప్రేమిస్తోందట. పళ్ళు రాలగొట్టించు నాన్నా" అని రామ్మూర్తి ఉత్తరం ఇచ్చాడు. ఆయన వుత్తరం అంతా చదివి - "గట్టి ఉత్తరమే. మరి నువ్వేం రాశావు?" అని అడిగాడు.

"నేను రాయడ మేమిటి నాన్నా- నువ్వెం టనే వెళ్లి - ఆ పిల్లను కలుసుకుని - ఈ వ్యవహారాలు కట్టిపెట్టమని, జాగ్రత్తగా ఉండమని తిట్టిరా. అవసర మయితే ఆ పిల్ల



తండ్రికి ఉత్తరం రాయి" అన్నాడు రామ్మూర్తి.

"నాయనా రాముడూ! నువ్వు లోకం ఎరుగుదువుగాని - ఈ లోకం ఎరగవు. ఆడపిల్ల - నిన్ను ప్రేమిస్తోందిరా. ఈ ఛాన్సు అందరికీ వచ్చేదా? పైగా నిన్నెవత్తె ప్రేమిస్తుందిరా - నీ పేరూ, నువ్వూనూ. వలచి వచ్చిన వనిత చులకన అయిందట్రా నీ దృష్టిలో కూడా! ఏమైనా సరే, మీ యిద్దరికీ నే పెళ్లి చేయిస్తాను" అని రామ్మూర్తి తండ్రి బయటకు నడిచాడు. "నాన్నా... నాన్నా... నా కీ పెళ్ళొద్దు. నా కీ పెళ్ళొద్దు. నాన్నా! నాన్నా!" అని అరిచి కుర్చీలో కూలాడు రామ్మూర్తి.

కొద్ది దినాలు గడిచాయి. లక్ష్మణరావు సరళ కోసం రోజూ ఆడపిల్లల హాస్టల్ చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నాడు. రామ్మూర్తి తండ్రి వసంతను కలుసుకున్నాడు. ఆ అమ్మాయి తండ్రికి ఉత్తరం రాశాడు. ఆయనా, ఈయనా కలుసుకుని పెళ్లి విషయాలన్నీ మాట్లాడుకొన్నారు. కట్నాలూ, కానుకలూ కూడా ఏర్పాటు చేసుకున్నారు. ఈ విషయాలు వసంతకు తెలుసుగాని, రామ్మూర్తికి తెలియవు. పెళ్లి ఏర్పాట్లు ఘనంగా ఏర్పాటయినాయి.

ఒకనాడు వసంత, రామ్మూర్తిని హఠాత్తుగా పోస్ట్‌ఆఫీసు దగ్గర కలుసుకుంది.

"మీతో పనుంది. తప్పకుండా నాతో రావాలి" అంది వసంత.

"ఇదిగో వసంతా! నన్నెందు కిట్లా హింసిస్తున్నావు? నే నేం పాపం చేశాను? నా మానాన నన్ను బ్రతకనివ్వ వెందుకని? నన్ను వదిలిపెట్టు - ఈ రోడ్డు మీద ఇంతమంది తిరుగుతున్నారు. వాళ్ళ నెవర్నయినా పోయి ప్రేమించు!" అని భోరున ఏడవడం మొదలెట్టాడు.

"వూరుకోండి. ఇది పబ్లిక్ ప్లేసు. పార్కుకు పోదాం పదండి. అక్కడ ఏడుద్దురుగాని" అని వసంత, రామ్మూర్తిని పార్కులోకి లాక్కుపోయింది.

"ఇదిగో చూడండీ - ఆ కోయిలలు ఎంత బాగా పాడుతున్నాయో - అటు చూడండి ఆ పక్షుల జంట ఎంత బావుందో" అన్నది వసంత కూచుంటూ.

"నన్ను ఏడవనీ మరి" అన్నాడు రామ్మూర్తి ఏడుపు మొహంవేసి.

"చూడండి. నన్ను మీ రెందుకని సందేహిస్తున్నారు! నేను మిమ్మల్ని ఎంతగా ప్రేమిస్తున్నానో మీకు తెలీదు. మీరు లేని నా జీవితం వృథాగదా సదా! నిజం రామ్; మనిద్దరం వివాహం చేసుకుంటే, హాయిగా చిలకా గోరింకల్లా వుంటాము. మీరంటే నాకు ఎంత ఆపేక్ష - ఎంత అభిమానం! ఎంత ప్రేమ! మిమ్మల్ని గుమ్మం కదలనివ్వను. ఎండ తగల్నీయకుండా అపురూపంగా చూసుకుంటాను. నన్ను కనికరించండి - నా రామ్" అన్నది వసంత అతని హృదయంమీద వాలిపోతూ.

రామ్మూర్తి కరిగాడు. నెమ్మదిగా ఆమె బుగ్గమీద చెయ్యివేసి నిమిరాడు. "అహో" అన్నాడు. అంతకంటె హాయిగా "అహో అన్నది వసంత.

వసంతకూ, రామ్మూర్తికీ వివాహం జరిగిపోయింది. వసంత పొంగిపోయింది. రామ్మూర్తికూడా సంబరపడ్డాడు. "ప్రేమంటే ఇంత తియ్యగా వుంటుందని తెలీదు నాకు" అనుకున్నాడు.

శోభనం మందిరంలో ప్రవేశిస్తూనే వసంత రామ్మూర్తిని గాఢంగా కావలించుకొని, ఉక్కిరి బిక్కిరి చేసేసి ముద్దు పెట్టుకుంది. "నా రామ్" అంది. "నా కలలు పండాయి" అంది. "నా నోములు ఫలించాయి" అంది. అతన్ని తీసుకుపోయి మంచంమీద కూచోపెట్టుకుని - పలు రకముల స్వీట్లూ తినిపించింది; అంతకంటె తియ్యని కబుర్లూ చెప్పింది.

"చూశారా రామ్! మీ కోసం నేను ఎంత శ్రమ పడ్డాను - ఎన్ని బాధలు పడ్డాను; ఇంక మనం హాయిగా, తియ్యగా..." అంటూ అతన్ని దగ్గరగా లాక్కుంది.

వసంత కాపరాని కొచ్చిన కొన్నాళ్ళకు: రామ్మూర్తి పెరట్లో రుబ్బుతూ రోలు ముందుకూచొని ఆయాసపడిపోతూ, చెమటలు కక్కుకుంటూ, ఎవర్నో ఇంగ్లీషులో తిట్టుకుంటూ పచ్చడి రుబ్బుతున్నాడు. వసంత చక్కగా చిలకల్లే ముస్తాబై వచ్చి అపురూపంగా, ఆప్యాయంగా, తన భర్తను చూసుకుని - "ఇంకా కాలేదా? తొందరగా కానీండి. అదయితే ఇంకా అన్నం వండాలి. సరే, నేను వెళుతున్నాను. బయట ఫ్రెండ్స్ వెయిట్ చేస్తున్నారు. సినిమాకు వేళవుతోంది. ఇల్లు జాగ్రత్త! పదవుతుందేమో నేను వచ్చేసరికి!" అంటూ వడివడిగా సాగిపోయింది వసంత.

రామ్మూర్తి వినపడకుండా నిట్టూర్చాడు వీధిగుమ్మంకేసి చూస్తూ. ఆ చూపులో అతనికి మూడు నిమిషాల అనంతరం లక్ష్మణరావు దొరికాడు - ఉషారుగా ఇంట్లోకి ప్రవేశిస్తూ.

"రామ్మూర్తీ - ఫరవాలేదులే. ఇట్లా కూచుంటా. చిన్న విషయం - పొద్దున్న నేను బస్సులో కూచుని ప్రయాణం చేస్తున్నాను. బస్సు చాలా రద్దీగా వుంది. నించున్న వాళ్ళల్లో - నాకు దగ్గరగా సరళ కూడా కనిపించింది. కనిపిస్తే..."

"కొంపతీసి సీటు ఇచ్చావేమిటి?" అన్నాడు రామ్మూర్తి అమాంతంగా అంత ఎత్తుకు ఎగిరి, పచ్చడి చేతుల్ని నెత్తికి పులుముకుంటూ!

మద్య ప్రదేశ్

తలలో పేలు పడితే అవి పోవడానికి అద్భుతమైన మార్గం కనిపెట్టా డొకాయన.

ఆయన చెప్పినది:

"ఏం లేదు సార్. మంచి విస్కీగాని, బ్రాందీగాని ఓ పురిషెడు తీసుకుని నెత్తికి రాసుకోవాలి. ఆపైన ఓ గుప్పెడు గంధ్ర ఇసుక జుట్టునిండా జల్లుకోవాలి. ఓ గంటయే సరికి తలలో పేలు మద్యం తాగి కైపెక్కి అందుబాటులో ఉన్న రాళ్ళతో ఒకదాన్నొకటి కొట్టుకు ఛస్తాయి."

కూనలమ్మ పదాలు

ఆరుద్ర

"కూనలమ్మపాట ఒకటే నీతికి సంబంధించినపాట. పార్వతీదేవి కూతుళ్ళు కామేశ్వరీ దేవికి తోబుట్టువులూ అయిన అక్కలకు కాపుదలగా వుండే పోతురాజునకు భార్యే కూనలమ్మ. కూనలమ్మ సంకీర్తనములు. కూనలమ్మ చీర. కూనలమ్మ వేట. కావ్యాలలోనున్నూ, పాటలలోనున్నూ వినబడుతూనే వుంటవి. ఈ "పదము" తక్కిన పద కావ్యములవలె జంపె వరుసలో నడుస్తున్నది. చరణములన్నీ దొరికిన బాగుండును'' అని కృష్ణశ్రీగారు తాము సంకలనం చేసిన "పల్లెపదాలు" అనే పుస్తకంలో వ్రాశారు.

చిన్ని పాదము లందు
చివరి ప్రాసల చిందు
చేయు వీనుల విందు
ఓ కూనలమ్మ

జాతి ఛందము లోన
నీతి చెప్పెడు జాణ
మీటు హృదయపు వీణ
ఓ కూనలమ్మ

పెను సమాసము లున్న
పెద్ద వృత్తముకన్న
చిన్న పదమే మిన్న
ఓ కూనలమ్మ-

పరుల మేలును కోరి
పదము లల్లెడువారి
పథము చక్కని దారి
ఓ కూనలమ్మ

నీవు పలికిన రీతి
నేను పాడెద నీతి
నీకు చెందుత ఖ్యాతి
ఓ కూనలమ్మ

రాజసత్వము పోయి
రాచరికములు పోయి
ప్రజలదే పైచేయి
ఓ కూనలమ్మ

పొరుగు దేశము లిచ్చు
పుల్ల ఇజముల మెచ్చు
మూర్ఖ మెప్పుడు చచ్చు
ఓ కూనఅమ్మ

పన్ను వేయని ప్రభుత
పన్ను హ్యూమరు కవిత
ప్రజల కెంతో మమత
ఓ కూనలమ్మ

పొరుగు పొలముల హద్దు
పరుల రాజ్యపు హద్దు
దాటువాడే మొద్దు
ఓ కూనలమ్మ


పిల్ల నిచ్చినవారి
వీకమీద సవారి
చేయు అల్లుడె మారి
ఓ కూనలమ్మ

పెద్ద జంతువు దంతి
వెడద దంతుల దొంతి
సమము ఒక్కవదంతి
ఓ కూనలమ్మ

ఈను కన్నుల దోయి
చూచు చెడువుల వేయి
గుడ్డి ప్రేమే హాయి
ఓ కూనలమ్మ


ఆశ పెరిగిన నాడు
అహము పెరిగిన నాడు
తనకు తానే కీడు
ఓ కూనలమ్మ

గుడిని వీడెను శివుడు
గోడ రాలును చవుడు
కానడే మానవుడు
ఓ కూనలమ్మ




కావ్య దుగ్ధము పితుక
కఠిన హృదయము చితుక
ఖలుడు కాడా మెతుక
ఓ కూనలమ్మ

మంచిగంధపు చలువ
మంట వేండ్రపు నిలువ
కంట నున్నదె చెలువ
ఓ కూనలమ్మ




లంచ మనియెడి పట్టి
మంచ మేమిటి గట్టి
ఇనుప మేకుల తొట్టి
ఓ కూనలమ్మ

ఇంటి కప్పుల నెక్కి
ఇపుడు నిజమును నొక్కి
చెప్ప మేలు హుళక్కి
ఓ కూనలమ్మ



తాను మెచ్చిన కొమ్మ
తనకు బంగరు బొమ్మ
వలపు గుడ్డి కదమ్మ
ఓ కూనలమ్మ

సగము కమ్యూనిస్టు
సగము కేపిటలిస్టు
ఎందుకొచ్చిన రొష్టు
ఓ కూనలమ్మ



కులము నిచ్చెన నెక్క
గుణము క్రిందికి త్రొక్క
దివికి చేరున నక్క
ఓ కూనలమ్మ


తాగుమండే బుడ్డి
తరుగుమండే కొద్ది
మెదడు మేయును గడ్డి
ఓ కూనలమ్మ





మనసు తెలుపని భాష
మంచి పెంచని భాష
ఉత్త సంద్రపు ఘోష
ఓ కూనలమ్మ !


కొంతమందిది నవత
కొంతమందిది యువత
కృష్ణశాస్త్రిది కవిత
ఓ కూనలమ్మ




....మరోహాపాట-
'నీమమత మేడనేడబాటు
ఇయ్యినాకో బుల్లిబోటు'
తవరు కొంచెం
బోదు పేలుతే
మాత్రం-
చెప్పండేం-


గంజెక్కువ పెట్టేశాడు
చాకలాడు


ఉద్యోగాల కోసం రావడం
ఇదే మొదటిసారనుకుంటా
తమకు-


అద్భుత మంత్రశక్తిగల
తాయెత్తులు

మానసోల్లాసము

వి.ఎ.కె. రంగారావు

మానసోల్లాసానికి సౌందర్యాన్వేషణ, తద్భవమైన ఆనందోపాసన ముఖ్యమని తెలుసుకున్నాము. ఈ ఆనందోపాసన మూడు విధాలు. మొదటిది సులభసాధ్యమైనది. ఇతరుల ప్రసక్తి లేకనే తనంతట తాను అందుకోగలవాటిని ఆస్వాదించడం. కావ్య పఠన, సంగీత శ్రవణం, చిత్రలేఖ నాది వ్యాపకాలు ఈ కోవకు చెందినవి. వీటికి ఇతరుల ప్రమేయం లేనందువలన ఈ పద్ధతికి నియమాల, నిబంధనల ప్రసక్తి వుండదు. తోచిన సాధనాన్ని అవలంబించడమే ఒక నిబంధనం. అలవి యైనంతవఱకు రసాస్వాదన చేయడమే ఒక నియమం. ఈ విధానం - మంచి చెడుల విచక్షణజ్ఞానం తమకు కలిగినదనే ఆత్మవిశ్వాసం పూర్తిగా లేని వారికి ఆచరణీయం - ఇందువలన ఇతరులకు హాని కలిగే అవకాశం లేదు కనుక.

రెండవ విధానం మొదటిదానంత సుకరం కాదు-వేరొక వ్యక్తితో ప్రమేయం వున్నది కనుక. ఎన్నో విధాలైన పూర్ణ సృష్టులు ఈ పద్ధతిని ఆనందోపాసన చేయడంవలన ఆవిర్భవించినవి. ఇందులో ఇద్దరు వ్యక్తుల తేజస్సుకే ప్రాధాన్యం వుంటుంది. ఒకరిది సంగీతమైతే రెండవ వ్యక్తిది సాహిత్యం కావచ్చు. ఒకరు తాళం వేస్తే మరొకరు నర్తించవచ్చు. ఒకరిది వాంఛ అయితే మరొకరు వాంఛితమే కావచ్చు. కావలసింది సృజన శక్తిగల రెండు శక్తులు. ఈ రెండూ చేయగల సామర్థ్యం ఒకరికే వుండవచ్చు కాని, సంయుక్త కృషిలో వున్న ఆనందం ఏకాంత వ్యవసాయంలో లభించదు. ఇటువంటి సంయుక్త కృషి విశేషాలన్నీ ఒక విధంగా ప్రేమ కలాపాలే. రచయిత, సంగీతకారుడు పరస్పర ప్రేమానుభూతిని పొందలేకపోతే వారు కలసి సృజించిన పాట కూడా అంతంతమాత్రంగానే వుంటుంది. లయకూ, నృత్యానికీ లేశమైనా ప్రియము లేకపోతే అభినయం పేలవం కాకమానదు. వాంఛకూ, వాంఛితానికి అనుబంధ గంధం లేకపోతే ఆ బంధనంలో ఉద్భవించేవి నిర్గంధ సుమాలే కదా!

ఈ విధమైన వ్యాసంగాలకు తగిన వ్యక్తిని యెన్నుకునేటప్పుడు ప్రమత్తత ఏమాత్రం తగదు. ఆ వ్యక్తి అందచందాల ఇతర ఆకర్షణల, పేరు ప్రతిష్ఠల పరిగణన పనికిరాదు. కావలసిన యోగ్యతా లక్షణాలు యివి: ఆ వ్యక్తి మన మనసే కాక తన మనసూ యెరిగి వుండాలి. వివేకీ, విచక్షణాజ్ఞాని అయి వుండాలి. అప్పుడే పిదప పశ్చాత్తాపం చెందడానికి యేవిధమైన అవకాశం వుండదు. మన హంగుకు ఉపాంగ మమే ఓర్పు, మన ఉపాంగానికి హంగమే నేర్పు ఆ వ్యక్తిలో వుండాలి.


ఆ ఒక్క వ్యక్తితో తప్ప యితరుల జోక్యం వుండదు కాబట్టి, ఈ బాంధవ్య ప్రభావం పరులపై ప్రసరించ నవసరం లేనందువలన, ఈ రెండవ మార్గానికీ నియమాలు, నిబంధనలు సమాజానికి సంబంధించినవి లేవు. మనస్సాక్షి సాక్ష్యమే లక్ష్యం. మనస్సాక్షి అన్నాముకదా అని అలుసు తీసుకొని, కాని పనులు చేయడం ధూర్తలక్షణం. కొందరా విధంగా ప్రవర్తించినంతమాత్రాన ఆ సూక్తి తగనిది కాబోదు. నీరు వుండగా దానితో దాహం తీర్చుకోవచ్చు. వలసిన, అందులో స్నానమూ చేయవచ్చు. మతి మాలిన, అందులో మునిగి చావనూవచ్చు. అంత మాత్రాన నీరు వర్జనీయమవుతుందా, కాదు; కానేరదు. కాబట్టి ఈ రెండవ విధానం అవలంబించడానికి పరిపక్వత చెందిన మనసు, పరుల మాటను లక్ష్యపెట్టని దాంతి, యోగ్యతా చిహ్నాలు.

ఇక మూడవ పద్ధతి: ఇది అతి క్లిష్టమయినది. ఈ విధానం అవలంబించే తాహతుకూడా కొద్దిమందికే వుంటుంది. కొందరికి సంగీత సాధనవలనో, లేక రచనా వ్యాసంగం వల్లనో లేక మరొక విధమైన కళోపాసనవల్లనో, ప్రజలపై ఒక అధికారం చెలాయించే అవకాశం కలుగుతుంది. ఈ అధికారాన్ని వినియోగించుకోవడం కూడా తప్పుకాదు. కాని ఆ వినియోగం సద్వినియోగమే అయివుండాలి. ఆ శక్తిని లోక కళ్యాణార్థమే ఉపయోగించాలి. ముందు చెప్పుతున్నట్టు ఈ విధాన సంతోషోపాసన చేయడం కష్టసాధ్యమే. ఇక్కడ ఆలోచించవలసినది యిద్దరి క్షేమం, యిద్దరి శ్రేయస్సే కాదు; ఇటు అశేష ప్రజానీకానికి ఆనందం అందించే తమకు, అటు అందుకునేవారికీ శ్రేయస్సే కలగాలి; సంతోషమే సిద్ధించాలి.

పైన చెప్పుకున్న మూడు పద్ధతులలో మొదటిది అతి సరళం, సులభం. అందువల్లనే దీనివలన పొందగలిగే ఆనందానికి ఒక పరిమిత పరిధి అంటూ వుంటుంది. రెండవ మార్గం అంత సులభమూ కాదు; దానివలన అందే ఆనందం అంత పరిమితమూ కాదు. మూడవ మార్గానుసరణ ఎంత అసాధ్యమో, దానివల్లకలిగే సంతోషం అంత అమితమైనది. మొదటి రెండు విధాల ఆనందాలు యిందులో అంతర్లీనమై వుంటాయి. నర్తిస్తుండగా నర్తకులకు కలిగే ఆత్మానందం, ఈ నృత్యంవలన పక్కన పాటకులకు, లయ సూచకులకు కలిగే సృజనానందం, ప్రేక్షకులకు కలిగే వీక్షణానందం పైగా వీరందరి ఆనందానుభూతిని మనించిన నర్తకులకు కలిగే సంతృప్తి. ఇన్ని ఆనందాలు మిళితమైన ఆనందంకన్న గొప్పది ఏముంటుంది ఈ భువిలో!

ఈ మూడవ విధానం అందరికీ అందుబాటులో లేకపోయినా, కొందరికి యెప్పటికీ అనుభవానికి రాకపోయినా, ప్రతిఒక్కరికి జీవన పరమావధిగా, జీవిత ధ్యేయంగా, ఏకైక లక్ష్యంగా వుండతగ్గది.

ఈ సాధనతో పలువురకు ప్రమేయం వుంటుంది కనుక, సామాజిక నిబంధనలను పాటించి తీరాలి. ●



అలివేలు అందరిలాంటి ఆడపిల్లే. ఎనిమిదో యేట ఎలిమెంటరీ స్కూలు విడిచిపెట్టి హైస్కూల్లో చేరింది. పొడుగ్గా మోకాళ్ళ క్రిందవరకూ వ్రేళ్ళాడే పువ్వుల గౌను పరికిణీ, జాకెట్టుగా విడిపోయింది.... మరో నాలుగేళ్లని జీర్ణం చేసుకుంది శరీరం. పరికిణీ, జాకెట్టుల అందాన్ని మువ్పాతిక దాకా డామినేట్ చేస్తూ పువ్వుల కండువా వచ్చి చేరింది-కొత్తగా సింహాసనం యెక్కిన యువరాజు జులుంతో.

అసలు పరికిణీ, జాకెట్టూ అభ్యుదయాన్నీ, శాంతినీ ఆశించే ప్రజాస్వామ్య దేశాల్లాంటి వయితే-వాటిమీద గుత్తాధిపత్యం సంపాదించే సామ్రాజ్య దేశాల వెర్రికాంక్ష. యెగబడాలనేదీ- వోణీ గుణం. అందుకే వోణీ పడ్డ తరువాతే ఆడపిల్లల్ని "జాగ్రత్త జాగ్రత్త" అంటూ హెచ్చరిస్తారు-బడుగు దేశాల్లాంటి పెద్దవాళ్ళు.

ఆ రూపంతోనే మరో సంవత్సరానికి కాలేజీలో చేరింది అలివేలు. అలాగే మూడు సంవత్సరాలు జరిగిపోయి అలివేలు ఫోర్తు యియర్ స్టూడెంట్‌గా మారిపోయింది... సగం "లోకాన్ని" అప్పటికే అర్థం చేసుకుంది. "లోకం" యేమిటని పాఠకులు కళ్ళెర్రజేస్తే-పొరపాటు-లోకానికి బదులు "కాలేజీ" అని చదువుకున్నా అలివేలుకు నష్టం లేదు. ఇక్కడ అర్థానికి ప్రాముఖ్యం గాని మాటల గారడీకి కాదని ఆఖరికి మీరూ నాతో యేకీభవిస్తారు -చూస్తూ వుండండి.

"ఇంక కోకలు కట్టుకోవాలమ్మా నువ్వు" అంది లేడీస్ వెయిటింగ్‌రూమ్‌లో వో పది గంటల ప్రాంతంలో స్నేహితురాలయిన కాంతం ఆసాంతం అలివేలును స్టడీ చేస్తూ.

"కోక లేమిటి-మోటు మాట-చీరలనక" వరలక్ష్మి అంది.

"చీరలనడం కన్నా కోక లనడమే బావుంటుం"దని నొక్కి వక్కాణించింది థర్డ్ యియర్ శేషారత్నం.

"ఏమిటమ్మా ఆ బాగు?" అన్నారు కొందరు.

"కో-అంటే కోరికల్నీ, క - అనగా కలల్నీ, లు-అంటే లుంగలు చుట్టి పడేసేవి."

"చాలా చెత్తగా వుంది దండాన్వయం. ఇంకా నయం లుంగీ లనలేదు" అంది ఉమ-ఖంగున నవ్వి.

"నాకు కోరికలూ లేవు, కలలూ లేవు. నేను కట్టుకోను"

"ఇంకా చిన్నదాని ననుకుంటున్నావేమో.

నీకన్నా జూనియర్సుం. మేం కట్టుకోవడం లేదా ?"

"మీరు కట్టుకుంటే నేను కట్టుకోవాలని వుందా? అయినా యెందుకు?" అంది కోపం విరజిమ్ముతూ-

"ఎందుకా ?" అని కాంతం అలివేలు గుండెలమీదా, వీపుమీదా చేత్తో తడుముతూ "అమ్మాయిగారు లావెక్కుతున్నారుకాబట్టి" అంది నవ్వేస్తూ.

"పొండి" అలివేలు నవ్వును దాచుకుని విసుగుని సరఫరా చేసింది.

అందరూ నవ్వుతున్నారు.

అక్కడ అందర్నీ పొండని చెప్పి కసురుకున్నా, యింటికి వెళ్ళి నిలువుటద్దం బీరువాలో చూసుకుంటే-శరీరం యెవరిదోలా యెప్పుడూ చూడనిదానిలా కనిపించింది. పెద్ద మార్పే అనుకుంది. గోడమీద ఫస్ట్ యియర్ ఫొటో తీసి, తన్ను చూసుకుని "ఎదిగిపోయాను - నిజమే'' అనుకుంది. చూపుడు వేలుకు తీసుకున్న కర్పూరం కాటుక కను కొలకుల్లో దిద్దుకుంటూంటే కళ్ళు కిచకిచ లాడాయి శబ్దం లేకుండా. వేలి స్పర్శ కొత్తగా అనిపించింది.

భోజనం చేసి చదువుకోడం మొదలు పెట్టినా అలివేలు ధ్యాస పుస్తకం మీదకు పోలేదు. నాలుగేళ్ళ చదువు ముగియ పోతోంది. ఈ సంవత్సరం అయినతర్వాత యేమిటి? అన్నయ్యయితే యం. యస్సీ అని నాగపూర్ పారిపోయాడు. పెద్దన్నయ్య యెప్పుడో కరిణీకాన్ని చేపట్టి జీవితం కొన సాగిస్తున్నాడు. తనేం చెయ్యాలి? అసలు తనెందుకు చదువుతోందో తనకే తెలియదు. అయిష్టంగానే బి.యస్సీ వరకూ రాగలిగిందా? లేకపోతే యిది యాంత్రికంగా జరిగిన అభి వృద్ధా?

తల్లీ దండ్రీ అలివేలును యింతవరకూ చదివించడానికి కారణం-అలివేలు "అక్కయ్యలా నేను యింట్లో కూర్చోను. చదువు కుంటా''నని దెబ్బలాడ్డం కాదు. పెద్ద పిల్ల అన్నపూర్ణకి చదువు రాలేదు. చిన్నప్పటి నుంచీ పనిపాటలమీదే మక్కువ చూపించేది. పక్కింటి సుబ్బరాజుగారి కూతురు కాంతంతో అలివేలు బడిలోకి వెడుతూండేది. ఆ నడకే, ఆ పాదాలే అలా యెలిమెంటరీ స్కూలు నుంచి హైస్కూలుకు తీసుకు వెళ్ళాయి. ఓ మధ్యాహ్నం పేపర్లో అలివేలు స్కూల్ఫైనల్ ప్యాసయి కూర్చుంది. కుటుంబం ఆ అమ్మాయి గురించి ఆలోచించి "చదువు వస్తోందికదా. దానికి చెప్పిద్దాం'' అని కాలేజీకి పంపడానికి నిశ్చయించుకుని "కాలేజీలో జేరతావటే'' అని అడిగితే- శ్రావణ మంగళవారం పేరంటాని కన్నంత తేలిగ్గా "వూఁ" అనేసింది అలివేలు.

● "అదేవిటోయ్, ఈ మధ్య మరీ అలా గుర్రుపెడుతున్నావు?"

"నాకు ఇంకోలా రాదు గావును, ఏం చెయ్యను ?"

అలివేలుకు జీవితంపట్ల యేవేవో నిశ్చితాభిప్రాయాలు గానీ, ఆశలూ కలలూ అనిగానీ లేవు, ఏదో మెకానికల్గా నడిచే స్వభావం ఆమెది. తన చదువు గురించి యింట్లో, "వర్గ పోరాటాలూ," సత్యాగ్రహాలూ లేవని పెద్ద ఆనందమూ లేదు.

కొంతమంది ఆడపిల్లలు —. తల్లినో, తండ్రినో యేడిపించో, తాము యేడిచో పంతంకొద్దీ చదువుసాగిస్తారు. మరి కొందరు యింట్లోవాళ్ల వద్దన్నమూలంగా మాట నెగ్గించుకోవడంకోసం మొండిగా ప్రవేశిస్తారు కాలేజిల్లోకి. అంటే చదువు మీద అభిమానం కన్నా, కాలేజీలో చదువుకున్నామనే పేరుకోసం. (ఈ రకం అమ్మాయిలు-యీ కథ చదువుతూన్నట్టయితే పుస్తకం విసిరికొట్టద్దని విన్నపం. మరో కథ చదువుకోండి-ఆ కోపం తగ్గిన తరువాతే తిరిగి, యీ పేజీ తెరవండి. ఇంకొందరు చదువు వస్తుంది కదా అని చదివి వాళ్ళకి తెలియకుండానే మేధావు లయిపోతారు, ఆఖరి రకం అమ్మాయిలు పాపం- "యెక్కడ ఆనకట్ట పడితే (ఫెయిల్) అక్కడే మానచ్చు-యెలాగూ, పెళ్ళనీ-చాకిరి అనీ-సంసార సముద్రంలోకి ప్రవహించవలసిన వాళ్ళమే. పుట్టింటిలో నేయినా సుఖపడదాం'' అని మీమాంస చేసుకుని జేరతారు. (ఈ అమ్మాయిలు 'చదువుకున్నానని గర్వంలేదు. ఇంటిపన్లు కూడా చేస్తుంది' అన్న బిరుదులు గడించేస్తూంటారుట.)

ఈ పైన వ్రాసిన వూహలు (బ్రాకెట్లు మినహా) అలివేలు వని భావించాలి. అలా ఆలోచించుకుంటున్న అలివేలుకు ఆశ్చర్యంతోపాటు చదువుమీద విరక్తి కూడా పుట్టుకొచ్చింది. తన చదువు గురించి యెంత డబ్బు ఖర్చవుతున్నదీ తెలియంది కాదు. బి. యస్సీ అయిన తరువాత వుద్యోగంచేస్తే అమ్మా నాన్నా వప్పుకుంటారు. ఆ తరువాత-యే ముంది ?

గోడమీద యెవరో టెలివిజన్ సెట్ ద్వారా ప్రొజెక్ట్చేసిన కొన్ని చిత్రాలు ఆమెకు వుచితంగా కనిపిస్తున్నాయి...ఉద్యోగంమీద వుండుండి విరక్తి. ఇంతలో తెలియకుండానే కలలాంటి పెళ్ళి. ఉపన్యాసా లిచ్చే భర్త. పనిలో సతమత మవుతూ చీత్కారాలు చేసే అత్తగారు, వాలు కుర్చీలో పడుకుని చుట్ట కాలుస్తూ ధూమ ముద్రలో మునిగిన మామగారు. ఆఫీసులో ప్రేమ చూపులూ, ప్రేమ లేఖలూ బట్వాడా చేసే కుర్చీలు.

'అక్కడా జయించి యింకా దూరంగా జరిగితే'-ఇటు తిరిగి పడుతుంది...ఇటు వైపు కూడా గోడమీద ఆలోచనలు నవ్వుతున్నాయి. "కేర్" మంటూ యెవరో యేడు

● ఒకడు :- నా పెళ్ళిరోజున మా అత్తగారు, మామగారు తెగ మురిసిపోయారు. మా ఆవిడ కాపరాని కొచ్చిన తరవాతగాని వాళ్ళ సంతోషానికి కారణం గ్రహించలేకపోయాను.

స్తున్నారు...చుట్టూ చూసింది...ఎవరూ లేరు. మంచం క్రింద పిల్లిపిల్ల నిద్రపోతోంది తప్ప అరవడంలేదు...ఈ మాయ ఏమిటా అనుకుని తిరిగి చూసింది. గోడమీద సిగ చుట్టుకుని యెవరో తరుణి చంటాడిని యెత్తుకుని ముద్దాడుతోంది...ఉయ్యాల్లోంచి చటుక్కున నాలుగేళ్ళ వెధవాయి వొకడు లేచి 'అమ్మా పాలు' అంటున్నాడు...

అలివేలుకళ్లు మూసుకుని"ఆబొమ్మ నేను కాదు'' అనుకుంది. వెంటనే నవ్వు సమయం చిక్కిన దొంగలా బయటకు వచ్చేసింది అందమైన యెర్రని పెదాల్ని చూసి భయపడి.

"అయితే యిన్ని మార్పులూ, తను వూహించకుండానే జరిగితీరతాయన్న మాట" అనుకుంది ఆశ్చర్యంగా. "అయితే మాత్రం కళ్ళ ముందు యీ చిత్రణ మేమిటి - నేనేమన్నా వుబలాట పడ్డానా, యీ రకరకాల వూహా చిత్రాల్ని చూస్తానని" అనుకుని, ఆఖరిసారిగా "యెవరు చెప్మా-యీ రోజు నన్ను కదిపింది" అని ప్రశ్నించుకుంటే జవాబుగా కాంతం కన్పించింది.

"దొంగ రాస్కెల్-అదే. రేపు చెబుతాను దాని పని" అనుకుని బోర్లా పడుకుంది అలివేలు.

పూర్వంలో గోడమీద కన్పించిన బొమ్మ తనది కాదని-అలివేలు అనుకుంది కదూ. అయితే మీరూ అలాగే అనుకున్నారేమిటి? నాకు తెలుసు మీ రలా పొరపడరని. రచయిత యెక్కడ కళ్ళల్లో కారం జల్లుతాడో అని - అక్షరాక్షరాన్నీ లక్షల నేత్రాలతో తిలకించడం కోసం మీరు దేవేంద్రుడి శరీరంలో నేత్రాల్ని అనవసరంగా అప్పుతెచ్చుకుని వుంటారు.

అలివేలు బిన్నీ కంపెనీవారి రగ్గు నిండుగా కప్పుకుంటూ యీ గొడవకంతా కారణం కాంతం అని దూషించిందికదూ... నిజం. యిది:

అలివేలు క్లాసులో వో అబ్బాయి వున్నాడు...అతని పేరూ వూరూ నాకూ తెలియదు. అతని గురించి వొక్క మాటలో చెప్పాలంటే వుత్తమా మనిషి...అంత వుత్తమా పురుషుడూ అలివేలుని చూడగానే చేప పిల్లలా కొట్టుకు లాడాడు. ఆ అమ్మాయి గురించిన పూర్తి వివరాలు అతనికి తెలుసు...పెళ్ళి వద్దని బ్రహ్మచారిగా జీవించాలనేది అతని కోరిక కాదు... కాబట్టి కట్టే తాళేదో ఆ అమ్మాయి మెళ్ళో కడితే తను సుఖపడగలననే నిర్ణయాని కొచ్చాడు. అది అతని దృష్ట్యా ఉత్కృష్టమైన కోరిక. అందుకే ఆమె కోసం అతను రకరకాలుగా ప్రయత్నాలు చేసేవాడు. ఉత్తరం వ్రాయబోయి అపార్థం చేసుకుంటుందని మానేశాడు. ఏ పొన్నమామిడి చెట్టుకిందో మాట్లాడాలనే ఊహ ఊహగానే మిగిలిపోయింది. అన్నీ కలలో నిజమయ్యేవి... నిజం కలలో ఊహించుకోవడం. అది ఫలవంతం అయ్యేవరకే... ఆ తరువాత యీ నిజం అయిన కల గురించి వాస్తవంలో అంతగా తలపే వుండదు. మనసెప్పుడూ కొత్త పుష్పాల్నీ, కొత్త పరిమళాల్నీ అన్వేషిస్తుంది... అతను, అలివేలూయంత్ మిత్ర బృందానికి చాలాసార్లు కనిపించాడు.

ఆ అమ్మాయిలంతా కొద్దిరోజులు ఎవరో లెమ్మని పట్టించుకోలేదు. ఓ రోజు "ఇదేమిటి యెప్పుడూ కనిపిస్తాడు?'' అనుకున్నారు. మర్నాడు, "మనలో ఎవరి కోసమో యిలా తిరుగుతున్నా''డని నవ్వుకున్నారు. కొన్ని రోజుల అనంతరం "ఎవరికోసం'' అని ఒకళ్ళ నొకళ్ల పరీక్ష చేసుకున్నారు, ఎవరిలోనూ "రెస్పాన్స్" వుండేది కాదు.

"ఆ అబ్బాయిని యెరుగుదువా?" అంది రంజని.

"ఏ అబ్బాయి?"

- పఠాభి పన్ చాంగం : మనకీ, మహమ్మదీయులకీ తేడా ఒకటే : మనం ఇల్లా అంటే వాళ్ళు అల్లా అంటారు.

- ఒక మహా కవిని గురించి కృష్ణశాస్త్రి : "ఆయన ఇప్పటికి వంద కావ్యాలు రాశాడు గాని, వాటిలో ఒక్కముక్క కవిత్వం లేకుండా జాగ్రత్త పడ్డాడు."

సృష్టికి పూర్వం

[ఈ పై చిత్రానికి ఇంకా ఇలాంటి వివరణలు (రైటప్పులు) ఏవైనా దొరికితే మాకు పంపించ గోరుతాము. బాగున్న వాటిని వచ్చే సంచికలో ప్రచురిస్తాము.]

"దూరంగా - అదుగో - ఆ అబ్బాయి''

"మా క్లాస్‌మేట్" అంది ఫైనలియర్ శారద.

"మా పక్కిల్లే'' అంది పద్మ నెమ్మదిగా.

"పాపం'' అన్నారు ఆ స్వరంలో గర్వం కనుపించకపోయేసరికి.

"ఊరుకోండ్రా'' కాంతం సైడ్ చేసింది పద్మని.

వారం పది రోజులకు ఆ అమ్మాయిలంతా వంతుల ప్రకారం అతని చూపుల్ని ఎక్స్‌రేలో పరీక్ష చేసేశారు. అందరూ ఆ చూపులు అలివేలు మీద పడుతున్నాయి అని ఓ సుప్రభాతాన మీటింగ్‌లో తేల్చేశారు. ఫ్రీ కంటిలో అంత నేర్పు వుంది. అవి చూస్తున్నట్టే - వుండవు; లోకాన్ని చదువుతాయి. అనుమానించినట్టే కన్పించవు; శరీరాన్ని నఖ శిఖ పరీక్ష చేస్తాయి. రెండు నల్ల లోకాల మధ్య మెరిసే నక్షత్రాల్లాంటి ఆ రెండు చుక్కలే ప్రపంచానికి కాంతి నివ్వగలవు. సప్త సముద్రాల అలజడిలో జడిపించనూగలవు.

"నన్ను కాదు, నాకేసి చూడ్డం యేమిటి? అంతా గోల" అంది అలివేలు.

"రాణీగారిలో యేం చూశాడో మరి? మా కేం తెలుసు?"

"పోవే"

"మేం పోతే వంటరిగా చూడవచ్చనా?"

అలా స్నేహితురాళ్ళు ఆమె మనసును చిలికి వదలిపెట్టిన తరువాత పాల సముద్రం లాంటి ఆమె హృదయం చిన్న చిన్న ఆలోచనల కెరటాల్ని రేపుకుంటూ సవ్వడి చెయ్యడం ప్రారంభించింది... అతను చూస్తున్నాడనే తలపు వచ్చినప్పుడల్లా చెమటలు పట్టేవి... అతను చూడకుండా వుంటే బావుణ్ణు అనిపించేది. అందుకే గమనించడం ఆగిందో, సాగిందోనని ఆ అబ్బాయిని చూస్తే అతని రెండు నేత్రాలూ డివైడర్‌గా సమన్వయం చెంది, తనని కేంద్రంగా - ఆశల (ఇంద్ర) చాపాలు, కలల (ఇతి) వృత్తాలూ గీస్తూన్నట్టు, రకరకాలుగా చిత్రవిచిత్రాలయిన త్రివర్ణ చిత్రాలు చిత్రిస్తోన్నట్టు ఒక టెక్నికలర్ దృశ్యం.

"ఇదేం ఖర్మ బాబూ నాకు'' అనుకుంది రెండు మూడు సందర్భాలలో - తన్ని తను గుర్తించలేక పాపం అలివేలు.

ఆ తరువాత ఆ మాటలు కూడా అనుకో బుద్ధి వేసింది కాదు. "ఈ యేడాది అయిపోతే చాలు'' అనుకుంది నిద్ర పట్టకపోవడంతో విసుగుపుట్టి. (ఈమాట ఆమె అనుకుని చాలా సేపయింది.) "ఆ తరువాత యేం చేస్తావు అలివేలూ?" నాలుగు గోడలూ, కిటికీలూ, దేవుడిపటాలూ, కుర్చీ, డ్రాయరూ,

● మంగలి: (క్షౌరంచేస్తూ) మీరు ఎర్రచొక్కా వేసుకొచ్చారా సార్?
ఆసామి:— లేదే!
మంగలి:— అయ్యబాబోయ్!

నోట్సు, పెన్నూ, ఆఖరికి మంచం, పరుపూ రగ్గులోంచి కుదిపి అడిగాయి వొక్కుమ్మడిగా ఆమెను.

"ఇంకా పైకి చదువుకుంటాను.''

"మరి చదువయిపోతే చాలు బాబూ అని యెందు కన్నావు?"

''వొట్టినే" కోపంగా అని తిరిగి "మీకు చెప్పాలేమిటి యివన్నీ?" అంది.

"నీ మాటలు రాని స్నేహితులం కదా. అడిగితే తప్పా? అవున్లే. కాంతం, ఉమా, పద్మా గిల్లీ, వీపు వాయించీ దబాయిస్తే చెబుతావు.''

హాయిగా యింట్లో వుండచ్చు.''

"ఇప్పుడు కష్టంగా వుందా?''

"అవును, చదవలేక. చదివినా పాసయిందాకా భయం.''

ఈ లోపున అల్లర్లు, వాళ్లూ, వీళ్లూ పేర్లు పెట్టడం.

చదువయిపోతే ఎంత తేలిగ్గా వుంటుంది? సంతోషంతో సందడించిన సంగీతపు లహరిలా నిట్టూర్పు వీచింది స్వరంలో.

"వూ. తరువాత"

"అంతే"

"ఇంకా వుంది"

జవాబు దొరకలేదు... నిజానికి వెదకలేదు అలివేలు.

''సిగ్గుపడకు, నీ లోపలి నిజాన్ని నేను. నీ నీడని." అందొక గోడ.

సరియైన జవాబు చెబుదా మనుకుంటున్న నోటిని మెదడు అడ్డుకుని మరో గాడిలో మాట్లాడించింది...

"అవును, అతనూ, చాలామంది కూడా" నావైపే చూస్తున్నారు...ముఖ్యంగా అతని చూపు లేమిటి-బొత్తిగా బుగ్గలమీద గిలిగింతలు పెడతాయి..."

"అందుకని చదువు ఆపేసి యింట్లో వుండా లనుకుంటున్నావా?" అచేతన పదార్థాలైనా మనస్తత్వం తెలుకోవడంకోసం అన్నట్టుగా తప్పుదారి పట్టించే ప్రశ్న వేశాయి...

"అవును'' అనేసింది.

"ఇంట్లో వుంటే అతని చూపులు నీకు తగలవని నమ్మకం యేమిటి''

"ఇవేం స్పేస్ రాడార్లా-యేమిటి?"

"అంతకన్నా బలవత్తరమైనవి. నువ్వు నడిచే పాదం క్రింద మెత్తని ముల్లులా-పడుకునే పక్కమీద కుట్టడం చేతకాని నల్ల చీమ ప్రయాణంలా-ఇలా రకరకలుగా అలజడి తెస్తాయి జాగ్రత్త."

"మరేం చెయ్యాలి?" నాలిక కరుచుకుంది.

ఆ వస్తువులన్నీ వికవిక నవ్వసాగాయి...ఆ నవ్వులో అనుభవం వుంది. కనీ కనిపించని పూల దారు లున్నాయి.

వెన్నెల వాడకు తీసుకుపోయే మనోరథ రథాల ఆత్రుత వుంది.

● భార్య: ఏమండీ, ఈ నైలాన్ చీర నాకు బావుందా?
భర్త: కట్టుకు రా మరీ.

వివేకం, నిండుతనం కూడా వున్నాయి.

''అందుకే. వో చిన్నారి చిలుకా!...''

ఇక వాటిని మాట్లాడ నివ్వకుండా అలివేలు "ఫా-పొండి" అని బూరుగు దూది తలగడాలో తలదూర్చింది...

ఓ రోజు భోజనంచేసి నిలువుటద్దం బీరువా తెరిచింది మడత బట్టలకోసం అలివేలు. చేతికిచీరవచ్చింది...అది అన్నపూర్ణది. నైలాన్ పువ్వు లద్దిన చీర. అది వదిలేసి పరికిణీ కండువా తీసుకోబోతే చేతికి ఆ చీర అంటుకుపోయింది "నన్ను కట్టుకోవూ" అన్నట్టు.

పోనీ కట్టుకుందాం అని నిశ్చయించుకుని అదే తీసుకుంది. తీరా కట్టుకోవడం ప్రారంభిస్తే-కాళ్ళూ, నడుంచుట్టూ బిగించి నట్టుగా వుంది...తిరిగి కట్టుకుంటే కుచ్చెళ్ళు అమరలేదు. పమిట యెంత కొలిచివేసుకున్నా జడని సగం దాటలేదు. గుండెలకి, మెడకి-చీర ఆనక గాలి కెగిరిన పటంలా అయిపోతోంది...ఆఖరికి వోమాదిరిగా కట్టుకుంది అరగంట ప్రయత్నంచేసి... అద్దంలో చూసుకుంటే పెద్దరికం నమ్రతగా నిల్చింది...నవ్వు కూడా వచ్చింది...తలుపు తోసుకుని అన్నపూర్ణ వచ్చింది...

"ఇదేమిటే''

నిజంగా సిగ్గుపడిపోయింది అలివేలు.

"వోస్-అంత సిగ్గెందుకు-ఆ కట్టుకోవడమేమిటి-రా ఇలా...'' అన్నపూర్ణ ఫైనల్ టచెస్ యిచ్చింది ఆ కట్టడానికి.

"చాలా బావున్నావే-చీర కట్టుకుంటే"

''మొదటిసారి చీర కట్టుకుంటే సిగ్గేస్తుం దేం అక్కయ్యా?" సంశయం తీర్చుకోవాలని అడిగింది అలివేలు.

"నీకు తెలియని పెద్దరికం- నీలోదాగింది కన్పించడం మూలంగానే"

''సరిగ్గా అడుగులు కూడా పడ్డం లేదు-పడిపోతానని భయంగా వుంది"

"అప్పుడే అలా అనుకుంటే యెలా-యీ చీరలతోనే-నీ జీవితం అంతా కొత్త దారులు తొక్కడం ప్రారంభిస్తుంది. ఇవాళ అమ్మాయిగారు, నాల్గో మజిలీ ప్రారంభించారు. ఆడవాళ్లు అడ్డదిడ్డంగా యెగురుతూ నడవకుండా యిదో బంధం తెలుసా?..."

అలివేలు అదో మాదిరిగా అన్నపూర్ణని చూసి నవ్వేసి అంది:

"ఈ రోజు నుంచి నాలో వున్న చిలిపితనం, అల్లరీ అన్నీ పోగొట్టుకుని కొంచెం హుందాగా, యెదిగిన మనిషిగా నడుస్తున్నానని బోర్డు కట్టుకోవడం అన్నమాట...''

"ఆ" అంది.

" ఇన్ని నియమాలు వున్నాయా యీ చీరలో? అయితే అల్లరి చెయ్యకండా అమ్మలా, నీలా వుండాలా? నేను కట్టుకోను, విప్పేస్తానీ చీర" అంది గతం అంతా అమృతమయంగా- దాని యెడబాటుని సహించలేని దానిలా వూహించుకుంటూ.

రోగి: ఈ బాధ మరీ ఎక్కువై పోతోందండి. ఇంతకంటె చావడం మేలనిపిస్తోంది,

డాక్టర్: అదంతా నేను చూసుకుంటాగా సార్. నాకు వదిలెయ్యండి.

"రేపైనా కట్టుకోవాలిగా!" అంది అన్నపూర్ణ యింతలో భర్త పిలుపు వినిపించి వెళ్ళిపోతూ.

అలివేలు హాల్లోకి వచ్చింది. ఇదివరకు పరికిణీలోంచి విసవిసా పడే అడుగులు అడ్డుకుంటోన్నట్టు తూచి తూచి పడుతున్నాయి.

హాల్లో వున్న తల్లి కూతుర్ని చూసి "ఇదేమిటే!" అంది.

"చీర" అంది నవ్వుతూ.

"పెద్దదానిలా చీర లేమిటి-దిష్టికూడానూ, విప్పెయ్యి''

"పెద్దదాన్ని కానామరి" అంది నవ్వుతూ అలివేలు.

తండ్రి అరుగుమీద కుర్చీలోకూర్చుని పేపరు చదువుకుంటున్నాడు...ఇదే అదనుకొని వీథి గుమ్మాన్ని దాటేసింది-దాటబోయింది...!!

"ఎక్కడికే అన్నపూర్ణా?"

"నేను నాన్నా. కాలేజీకి" అంది సమాధానం వినకుండా వెళ్ళిపోతూ.

ఆయన వోసారి తేరిపార చూసి నవ్వడం ఆ అమ్మాయి చూసి వుంటే మరింత సిగ్గుపడిపోయేది.

ఇంటి దగ్గరకన్నా యెక్కువ కలకలం రేగింది కాలేజీ వెయిటింగ్ రూమ్‌లో. అలివేలు అప్పుడే రోదసీ యాత్ర ముగించుకు వచ్చినట్టు మిగతా అమ్మాయిలంతా ఆమెను వింతగా చూడ్డం మొదలుపెట్టారు.

ఆఖరిని అందరూ హోహో" అంటూ చుట్టు ముట్టేశారు.

"అబ్బ - ఎంత అందంగా వున్నావే" కాంతం కౌగలించుకుంది...

చీర కట్టుకోడంలో అనుభవం వున్న అమ్మాయిలు ఆ చీరనీ, అలివేల్నీ రకరకాలుగా తీర్చిదిద్దారు.

అలివేలు అంతసేపూ మౌనంగానే వుంది.

"మాట్లాడవే బొమ్మా!"

"మా అక్కయ్య చీర కట్టుకుంటే అల్లరి చెయ్యకూడదంది తెలుసా!"

"బావుంది - మీ అక్కయ్యకు పి. హెచ్. డి. యివ్వచ్చు."

క్లాసులో సగంమంది విద్యార్థుల చూపులకు ఆ రోజు అలివేలు అయస్కాంతం అయింది. సముద్రంలో దారి తెలియక తిరిగే 'అతనికి' ఆమె కేవలం దిక్సూచే అయింది.

ఆ రోజు రాత్రితో ఆంధ్రాభ్యుదయ వార్షికోత్సవాలు అయిపోతాయి... శాటిన్ ఎర్రపువ్వు బాడ్జి ధరించి అలివేలు తిరుగుతూంటే నూటికి నూరు పాళ్ళు సంధ్యా కాంతిలా, దీపశిఖలా అనిపించింది చాలా మందికి. వలంటీర్లలో అతనూ వున్నాడు... అతనిలో ఆపేక్ష వెర్రి పూవులు పూసింది.. కోరికలు ఆనందాన్ని చాచుకుంటున్నాయి శరీరం నిండుగా....

ఊళ్ళోంచి వచ్చిన ఆడవాళ్ళని కంట్రోల్ చేస్తూ అలివేలు కెమిస్ట్రీ హాల్ దగ్గర నుంచుంది.

అతన్ని చూసి అతనే అనుకుంది. ఆ రోజు మొదటిసారి చీర కట్టుకున్నానని

గుర్తుకు వచ్చి ఆమె కుదించుకుపోయింది...

"మీరు" అన్నాడు అతను దగ్గరగావచ్చి.

"నేను" అంది మామూలుగా.

"చీర కట్టుకుంటే చాలా బావున్నారండీ- మీరు"

"నిజమా" అంది కొంటెగా.

"ఆ"

వెంటనే అనేసింది "మీకేం పని లేదా? నే యెలా వుంటే మీకెందుకు" కోపంకూడా ఆ స్వరంలో వుంది...

"నేనూ" అతను వూహించలేదు ఆ అమ్మాయి మాటలు,

"ప్లీజ్-వెళ్ళండి-ఇలా యెప్పుడూమాట్లాడొద్దు." జనంలో కలిసిపోయింది...

"ఇలా బిహేవ్ కానేమిటి...నవ్వుతూచే జవాబు చెబితే పోయిందేముం దింతలో..." చీర కట్టుకున్న మూలంగా అని వుంటానని అనుకోవాలనిపించింది.

ఇంటికి వచ్చింది....ఆలోచనలుమాత్రం అతన్ని కొంగుకు ముడివేసి కూడాతీసుకు వచ్చాయి.

వెళ్ళి అద్దం ముందు నుంచుంది ... దూరంగా బెడ్‌లైట్ కాంతి గదిని నింపలేక పోతోంది....

రెండు వెచ్చని హస్తాలు- వో బలమైన ఉప్పాలాంటి ఛాతీ ఆమెను కౌగలించుకున్నాయి....

భయపడింది .... విదుల్చుకుంటూ 'యెవరూ' అంది.

అతను నోరు నొక్కినా కళ్ళు బావగారిని చూపించాయి అద్దంలో.

"ఛీ-వదులు బావా-యేమిటిది" కంగారుగా కైదులోంచి బయటపడింది....

'చీరకట్టుకుంటే నువ్వు చాలాబావున్నావు మరదలా" అన్నాడు కొంటెగా.

"అక్కయ్యతో చెప్తాను" అంది.

ఇంతలో ఆ గదిలోకి అన్నపూర్ణ వచ్చేసింది...

"వేళాకోళంగా మంచినీళ్ళు అడిగితే, నీతో చెప్తానని బెదిరిస్తోంది మీ చెల్లాయి చూడు ..." అన్నాడు వెళ్ళిపోతూ అతను....

అన్నపూర్ణ చిన్నదేం కాదు. అందుకే గ్రహించగలిగింది. వెంటనే వూహించగలిగింది.

"అక్కయ్యా" వెళ్ళి కౌగలించుకుంది....

"యేమిటే"

"నేను చీర కట్టుకోనే" అనేసింది- ఆ రోజు అనుభవాన్ని విప్పి చెప్పలేకా, మనసులో దాచుకోలేకా.

"ఏం? అనుభవం చెడుగా వుందనా?"

"అవునక్కయ్యా". అలివేలు కాలేజీలో జరిగిన సంగతి చెప్పింది. బావ సంగతి చెప్పకూడదనుకుంది. కాని జరిగింది అన్నపూర్ణే చెప్పేసింది. ఆఖరిగా అంది ఘరివిస్తూ!

"చూశావా-నేను చెప్పలేదూ- హుందాగా జీవిస్తానని-మర్యాదగా బ్రతుకుతానని నిరూపించుకున్నావు రెండు చోట్ల - దీనికేమంటావు?"

తేలికపడ్డ మనస్సుతో అంది అలివేలు:

"ఇదంతా చీర ప్రభావం అంటావా?"

"కాకపోవచ్చు. కాని, ఈ అనుభవంతో నువ్వు గుణపాఠం నేర్చుకోవచ్చు. నీ మామూలు అల్లరిని, చిలిపితనాన్ని మరిచిపోయావు.దానికితార్కాణంయేమిటో తెలుసా? మా ఆయన చేసిన పనికి అల్లరిచేసి అగౌరవపరచలేదు... నా దగ్గర కూడా నేను బాధపడతానని దాచావు... అదే నిన్నటి రోజయితే అల్లరి చేసి అరిచేదానివి....కాలేజీలో కూడా ఆ అబ్బాయికి కొంటె జవాబులు చెప్పేదానివి" అంది.

నిజమే....అతనిపట్ల ప్రవర్తన, బావ యెడల నిర్లిప్తత రెండూ కూడా తనకు తెలియకుండా వ్యతిరేకంగానే జరిగాయి .... అదే ఆమెకు అంతవరకూ అర్థం కాలేదు.

"నాల్గో మజిలీ ఎలా మొదలయిందో చూశావా చెల్లాయ్? అందరి అనుభవాలూ ఇలాగే వుండకపోవచ్చు. కాని స్త్రీకి దక్కేగౌరవానికి, ప్రతిష్ఠకి బంగారు వన్నె తెచ్చే ఘడియలు యీ మజిలీలోనే యెదురవుతాయి...."

కొన్ని నెలలు గడిచిపోయిన తరువాత- అమ్మా, నాన్నా, అన్నపూర్ణా, పెద్దన్నయ్యా వుమ్మడిగా నవ్వుకోడం వినిపించింది అలివేలుకు. వెళ్ళి వినగా, ఆఖరి మాటలుగా "పెళ్ళి చూపులు" అనేవి ఆమెను ఢీకొట్టాయి.... గుండె చేత్తో పట్టుకుని గప్‌చుప్‌గా వెళ్ళి మంచం మీద వాలిపోయింది అలివేలు. గోడమీద ఫొటోలో కాన్వొకేషన్ దుస్తుల్లో వున్న అలివేలు బి.యస్సీ; అడిగింది నవ్వుతూ! "ఎవరి కా పెళ్ళి చూపులు?" అని.

"షో, కొంటి పిల్లా" అంది ఈ అలివేలు.

"అలివేలు యెవర్ని పెళ్ళాడింది? అతన్నే పెళ్ళి చేసుకుందా? లేక యతన్నినా పెళ్ళి చేసుకుందా? నాల్గో మజిలీ ఎలా సాగుతోంది?" అని రకరకాలుగా ప్రశ్నించేవారికి నేనేమీ సమాధానం చెప్పదలచుకోలేదు....మరో మజిలీ కోసం మీరే యెదురు చూడండి. ఆ వోపికా లేకపోతే- మీకు కనిపించే జంటల్లోనే అలివేలూ, భర్తా వుంటారు....ఏ పార్కులోనో, బస్‌లోనో, సినిమా హాల్లోనో వుండి మీరు గుర్తు పడతారని మొహాలు పక్కకి తిప్పుకుని నవ్వుకుంటూంటారు. ఎగ్జిబిషన్సులోనో, రవీంద్ర భారతిలోనో, రసికరంజనీ సభలోనో చుట్టాల పెళ్ళిలోనో మీకు తారసపడచ్చు. వారిని యీసారి వెంటనే అడిగెయ్యండి, మర్చేపోయాను. ఇలస్ట్రేటెడ్ వీక్లీలో "వెడ్డింగ్స్" కాలమ్‌లోకూడా మీకు దర్శనమివ్వచ్చు. అదీకాకపోతే ఆఖరి క్లూ (హో!) మీరే అయి వుండచ్చు మీరు వెదికే జంట. అప్పుడు మీరు ఆశ్చర్యం, ఆనందం కూడా పొందుతారు- ఈ దాగిన నిజాన్ని ఇంతకాలం గుర్తించ లేకపోయినందుకు ●

మరికొన్ని అతిశయోక్తులు

ఎక్స్‌ప్రెస్ టెలిగ్రాము, జాతీయ సమైక్యం, నాగార్జునసాగర్ రెండవ దశ, లలిత సంగీతం, పిల్లల పత్రిక.



భామాకలాపం-

రామారావుగారింటి గుమ్మంలో సంభాషణ :—

మగవారు :—

"వెళ్ళొస్తాం రామారావుగారూ !''

"ఉంటానండి సుబ్బారావుగారూ !"

ఆడవారు :-

"వెళ్ళొస్తాం సుబ్బాయమ్మగారూ !''

''ఉంటానండి జానికమ్మగారూ !''

"అప్పుడప్పుడు మా యింటి కొస్తూ వుండండి.''

"తప్పకుండాను. మీరు వేరే చెప్పాలా?"

"ఇహ వస్తానండి. బాహో పొద్దోయింది. ఇంకా వంట చేసుకోవాలి ఇంటికిపోయి.''

"మీరుకూడా అప్పుడప్పుడు వస్తూ వుండండి జానికమ్మగారూ !''

"అలాగేనండి. ఇహ వెళ్ళొస్తాను."

"ఈసారి వచ్చేప్పుడు మీ సరళనికూడా తీసుకురండి. చూసి చాలా రోజులైంది.''

''అలాగే. ఇవాళే తీసుకొచ్చే దాన్నిగాని, తలనొప్పిగా వుందంటూ పడుకుంది.''

''ఈసారి తప్పకుండా తీసుకురావాలి సుమండీ.''

"అలాగే, ఇహ వెడతానండి. ఆలస్యమైతే ఆయన మళ్ళీ కేక వేస్తారు. అన్నట్టు మీ అబ్బాయి కెక్కడన్నా వుద్యోగమైందా ?"

"ఏదండీ ! ఇంకా చూస్తున్నాడు. ఎవర్నడిగినా ఖాళీలు లేవ నే మాటే."

"నెమ్మదిగా దొరుకుతుంది లెండి. కుర్రాడు బుద్ధిమంతుడు, తెలివైనవాడు. ఆ .. వస్తున్నా.. ఇహ వస్తానండి.''

"అప్పుడప్పుడు వస్తూవుండండి."

"అలాగే. అబ్బాయి కేమన్నా సంబంధాలొస్తున్నాయా సుబ్బాయమ్మగారూ !''

"ఏవో వస్తున్నాయి గానీండి....''

"మా సరళకీ చూస్తున్నాంగాని ఏదీ నచ్చటల్లేదు. ఒహటుంటే ఒహటుండదు. ఇహ వస్తానండి...."

"ఉంటానండి జానికమ్మగారూ ! ఈసారి మీ సరళని తప్పకుండా తీసుకురండి."

"ఇవాళే తీసుకొచ్చేదాన్నిగాని...ఆ... వచ్చె వచ్చే... వెడతానండి. ఈసారి మీరూ, అన్నగారూ మా యింటికి భోజనానికి రావాలి.''

"భోజనాని కేం భాగ్యంలెండి. అన్నట్టు సరళకి పద్దెనిమిదోయేడు వెళ్ళిందా ?''


"అబ్బే. పద్దెనిమి దెక్కడండీ. ఇంకా పదిహేడు వెళ్ళిందే.''

"ఈసారి తప్పకుండా తీసుకురండి. చూసి చాలా రోజులైంది.''

"అలాగేనండి. ఇహ వస్తాను. ఇంకా వంట చేసుకోవాలి పోయి. ఏమిటో సంబంధాలు కుదరటమంటే మాటలా ?..., ''

"మరేనండి. ఈ కాలంలో..."

[శిష్యా ! ఇది అనంతం !]



మశకాయనం

కొడవటిగంటి కుటుంబరావు

విక్రమ శకం ,శాలివాహన శకం, క్రీస్తు శకం-వీటన్నిటికన్న ప్రాచీన మైనది మశకం. ఐతరేయ బ్రాహ్మణంలో ఆంధ్రులు చెప్పబడి ఉన్నందునే మనం చంకలు గుద్దుకుని "అబ్బో మనం చాలా పాత కాలపు మనుషులం'' అని విర్రవీగుతున్నాం. కాని దోమలు ఋగ్వేదంలోనేచెప్పబడి ఉన్నాయి. (నేను ఋగ్వేదం చూశానని కాదు; చూడట మేమిటి? చదివినా అది నాకు అర్థం కాదు. విమానాల దగ్గిరనుంచిఉన్న వేదాలలోదోమల ప్రసక్తి లేక పోయిందా అని!) అనార్యమైన శాస్త్ర దృష్టితో చూచినా మనిషి అనే కీటకం కన్న ముందు పుట్టినది మశక మనే కీటకం.

అరణ్య వాసాలు చేసిన హరిశ్చంద్రుడూ నలుడూ, రామ లక్ష్మణులూ, పాండవులూ మొదలైన ప్రాచీనులు దుర్భరమైన దోమలబాధ అనుభవించి ఉండాలి. కాని ఈ విషయం ఎవరూ బయట పెట్టలేదు. ఎప్పుడూఅడవుల్లోనేఉండేమునీశ్వరులుదోమలబాధ పడలేకనేగడ్డాలూ మీసాలూ పెంచేసుకున్నారు. ఋష్యాశ్రమాలలో పశువులకు మాత్రమే దోమల బాధ ఉండేది. తపోధనంతోబాటు కేశసంపదకూడా ఆలవరుచుకున్న ఋషి పుంగవులు, దోమలు తమ కేసి వచ్చినప్పుడు "అహ్హాహ్హా!'' అనేవాళ్ళు.



అరణ్యాలలోనే గాక అయోధ్య, హస్తినాపురం, ఇంద్రప్రస్థం, మిథిలా, మొదలైన పురాణ నగరాలలో కూడా దోమలుండేవని నా నమ్మకం. ఈ విషయాన్ని కూడా పురాణాలు రాసినవారు దాచిపెట్టారు, మొత్తానికి, నన్నడిగితే, ప్రాచీన కాలపు కవులకన్న ఋషులే దోమల విషయంలో ఎక్కువ నిజాయితీ కనబరిచారు, "పిపీలికాది బ్రహ్మపర్యంతం'' అన్నారు ఋషులు, పిపీలిక అంటే నిఘంటువుల్లో ఏం అర్థం చెబుతున్నారో తెలీదుగాని, అసలైన అర్థం దోమే, మరి కవులేమన్నారూ, "హస్తిమశకాంతరం'' అన్నారు. వాళ్ళకి దోమలు కనిపించినపుడెల్లా ఏనుగులు జ్ఞాపకం వచ్చేవి కాబోలు! "మహా గజాః పలాయంతే మశకానాంతు కాగతిః?'' అన్నారు.



రామారావుగారింటి గుమ్మంలో సంభాషణ :—

మగవారు :—

"వెళ్ళొస్తాం రామారావుగారూ !''

"ఉంటానండి సుబ్బారావుగారూ !"

ఆడవారు :-

"వెళ్ళొస్తాం సుబ్బాయమ్మగారూ !''

''ఉంటానండి జానికమ్మగారూ !''

"అప్పుడప్పుడు మా యింటి కొస్తూ వుండండి.''

"తప్పకుండాను. మీరు వేరే చెప్పాలా?"

"ఇహ వస్తానండి. బాహో పొద్దోయింది. ఇంకా వంట చేసుకోవాలి ఇంటికిపోయి.''

"మీరుకూడా అప్పుడప్పుడు వస్తూ వుండండి జానికమ్మగారూ !''

"అలాగేనండి. ఇహ వెళ్ళొస్తాను."

"ఈసారి వచ్చేప్పుడు మీ సరళనికూడా తీసుకురండి. చూసి చాలా రోజులైంది.''

''అలాగే. ఇవాళే తీసుకొచ్చే దాన్నిగాని, తలనొప్పిగా వుందంటూ పడుకుంది.''

''ఈసారి తప్పకుండా తీసుకురావాలి సుమండీ.''

"అలాగే, ఇహ వెడతానండి. ఆలస్యమైతే ఆయన మళ్ళీ కేక వేస్తారు. అన్నట్టు మీ అబ్బాయి కెక్కడన్నా వుద్యోగమైందా ?"

"ఏదండీ ! ఇంకా చూస్తున్నాడు. ఎవర్నడిగినా ఖాళీలు లేవ నే మాటే."

"నెమ్మదిగా దొరుకుతుంది లెండి. కుర్రాడు బుద్ధిమంతుడు, తెలివైనవాడు. ఆ .. వస్తున్నా.. ఇహ వస్తానండి.''

"అప్పుడప్పుడు వస్తూవుండండి."

"అలాగే. అబ్బాయి కేమన్నా సంబంధాలొస్తున్నాయా సుబ్బాయమ్మగారూ !''

"ఏవో వస్తున్నాయి గానీండి....''

"మా సరళకీ చూస్తున్నాంగాని ఏదీ నచ్చటల్లేదు. ఒహటుంటే ఒహటుండదు. ఇహ వస్తానండి...."

"ఉంటానండి జానికమ్మగారూ ! ఈసారి మీ సరళని తప్పకుండా తీసుకురండి."

"ఇవాళే తీసుకొచ్చేదాన్నిగాని...ఆ... వచ్చె వచ్చే... వెడతానండి. ఈసారి మీరూ, అన్నగారూ మా యింటికి భోజనానికి రావాలి.''

"భోజనాని కేం భాగ్యంలెండి. అన్నట్టు సరళకి పద్దెనిమిదోయేడు వెళ్ళిందా ?''

"అబ్బే. పద్దెనిమి దెక్కడండీ. ఇంకా పదిహేడు వెళ్ళందే.''


"ఈసారి తప్పకుండా తీసుకురండి. చూసి చాలా రోజులైంది.''

"అలాగేనండి. ఇహ వస్తాను. ఇంకా వంట చేసుకోవాలి పోయి. ఏమిటో సంబంధాలు కుదరటమంటే మాటలా ?... ''

"మరేనండి. ఈ కాలంలో..."

[శిష్యా ! ఇది అనంతం !]

మశకాయనం



విక్రమ శకం, శాలివాహన శకం, క్రీస్తు శకం-వీటన్నిటికన్న ప్రాచీన మైనది మశకం. ఐతరేయ బ్రాహ్మణంలో ఆంధ్రులు చెప్పబడి ఉన్నందునే మనం చంకలు గుద్దుకుని "అబ్బో మనం చాలా పాత కాలపు మనుషులం'' అని విర్రవీగు తున్నాం. కాని దోమలు ఋగ్వేదంలోనేచెప్పబడి ఉన్నాయి. (నేను ఋగ్వేదం చూశానని కాదు; చూడట మేమిటి? చదివినా అది నాకు అర్థం కాదు. విమానాల దగ్గిరనుంచిఉన్న వేదాలలోదోమల ప్రసక్తి లేక పోయిందా అని!) అనార్యమైన శాస్త్ర దృష్టితో చూచినా మనిషి అనే కీటకం కన్న ముందు పుట్టినది మశక మనే కీటకం.

అరణ్య వాసాలు చేసిన హరిశ్చంద్రుడూ నలుడూ, రామ లక్ష్మణులూ, పాండవులూ



మొదలైన ప్రాచీనులు దుర్భరమైన దోమలబాధ అనుభవించి ఉండాలి, కాని ఈ విషయం ఎవరూ బయట పెట్టలేదు. ఎప్పుడూఅడవుల్లోనేఉండేమునీశ్వరులుదోమలబాధ పడలేకనేగడ్డాలూ మీసాలూ పెంచేసుకున్నారు. ఋష్యాశ్రమాలలో వటువులకు మాత్రమే దోమల బాధ ఉండేది, తపో ధనంతోబాటు కేశసంపదకూడా ఆలవరుచుకున్న ఋషి పుంగవులు, దోమలు తమ కేసి వచ్చినప్పుడు "అహ్హహ్హా!'' అనేవాళ్ళు.

అరణ్యాలలోనే గాక అయోధ్య, హస్తినాపురం, ఇంద్రప్రస్థం, మిథిలా, మొదలైన పురాణ నగరాలలో కూడా దోమలుండేవని నా నమ్మకం. ఈ విషయాన్ని కూడా పురాణాలు రాసినవారు దాచిపెట్టారు, మొత్తానికి, నన్నడిగితే, ప్రాచీన కాలపు కవులకన్న ఋషులే దోమల విషయంలో ఎక్కువ నిజాయితీ కనబరిచారు, "పిపీలికాది బ్రహ్మపర్యంతం'' అన్నారు ఋషులు, పిపీలిక అంటే నిఘంటువుల్లో ఏం అర్థం చెబుతున్నారో తెలీదుగాని, అసలైన అర్థం దోమే, మరి కవులేమన్నారూ, "హస్తిమశకాంతరం'' అన్నారు. వాళ్ళకి దోమలు కనిపించినపుడెల్లా ఏనుగులు జ్ఞాపకం వచ్చేవి కాబోలు! "మహా గజాః పలాయంతే మశకానాంతు కాగతిః'' అన్నారు.

ఇలా వాళ్ళకి దోమతోబాటు ఏనుగులు ఎందుకు జ్ఞాపకం వస్తాయా అని నేను సైకో ఎనలైజు చేసి చూస్తే అందుకు కారణం వారికి దోమలంటే గల భీతేనని తేలిపోయింది. నిజానికి ఆ కవులు దోమను చిన్నచూపు చూడవలసిన అవసరం ఎంత మాత్రమూలేదు. మానవులు ఏనుగులను మచ్చిక చేశారు. వాటిని అదుపులో ఉంచ డానికి అంకుశాలు కనిపెట్టారు. వాటిమీద ఎక్కి సవారీ అయారు. ఒక్క దోమను మచ్చిక చేశారా? దోమలు మనం చెప్పినట్టు వినేందుకు ఒక్క సాధనమైనా కని పెట్టారా? ఏనుగు మీద సవారీ చెయ్యవచ్చు




నన్నది మనుషులు గ్రహించింది దోమల నుంచి కాదా? అవి సృష్ట్యాది నుంచీ ఏను గుల మీద సవారీ చేస్తూనే ఉన్నాయి. పట్టు మని పది దోమలు తగులుకుని కుట్టడం మొదలు పెడితే ఐరావతం లాటిది వెర్రెత్తి లోకం మీద పడేది! వెర్రెత్తిన ఏనుగు లను శంకరా రాగంతో దారికి తేవచ్చు (చూడుము "తాన్ సేన్''). కాని దోమలను నిగ్రహించడానికి అటు హిందూ స్తానీలో గాని, ఇటు కర్నాటకంలోగాని ఒక్క రాగం కూడా లేదు.! ఎందుకుంటుంది? వుండటానికి వీల్లేదు. ఏనుగులంటే వాటికి పురాతన ఓటమి అంటూ ఉన్నది. మనం ఏనుగ ఎదట నిలబడి శంకరా రాగం పాడడం ప్రారంభించిన కాస్సేపటికి అది ఆరోహణా వరోహణలను అంచనా కట్టి "అది శంకరా రాగమా ఏమిటి చెప్మా!'' అనుకుంటుంది. అనుకోగానే శంకరుడు జ్ఞాపకం వచ్చే



స్తాడు. ఆ స్ట్రీమ్ ఆఫ్ కాన్షస్‌నెస్‌లో శంక రుడు తమ పూర్వీకుణ్ణి చంపేసిన చరిత్ర ఘట్టం కొట్టుకు వస్తుంది. దాంతో అంత పెద్ద ఏనుగూ చల్లబడి చలిమిడిముద్దలా అయి పోతుంది. ఇటువంటిది దోమలవిషయంలో ఎంత మాత్రమూ సాధ్యంకాదు. వేదాల్లో గాని, పురాణేతిహాసాల్లోగాని ఒకగొప్ప దోమాసురుణ్ణి చంపిన వాడెవడూలేడు. జంబూ ద్వీపంలోనే కాదు, సప్త ద్వీపా ల్లోనూ లేడు. అదీగాక దోమకి స్వరజ్ఞా నమూ అవీ ఉన్నట్టు రుజువు కాలేదు. హిస్టరీలో కూడా దోమ సున్నా మార్కు తెచ్చు కుంటుందనే మనం అనుకోవచ్చు. హిస్టరీ రాకపోవడం దోమకి మహా బలమిచ్చింది. పురాణాల్లో ఏముందో తెలీకపోవడం సనాతన వాదులకు బలమిచ్చినట్టు దోమలకు చరిత్ర నుంచి నేర్చుకునే దేమీలేదు, వాటికి సృష్టి రహస్యమే తెలుసు. మానవ జాతిలో సగం చచ్చిపోతుందన్నా మనం తారెత్తి పోతాం; యుద్ధాలు వద్దు మొర్రో అంటాం; అణువు బాంబులు మొదలుకుని పెనిసిలిన్ చెక్కు కునే చాకులు దాకా అన్నీ నిషేధించ మంటాం. వాటికి లక్ష్యం లేదు. భూమ్మీద ఉండే దోమలన్నీ చచ్చినా పరవాలేదు. ఒక్క ఆడదోమ ఒక్క మగదోమ మిగి లితే చాలు— కొల్లేటినీ, కోడంబాకాన్ని, విజయనగరాన్ని, విశాఖపట్టాన్ని — అవ లీలగా తమజాతితో నింపెయ్య గలవు. ఈ సంగతి ప్రతి పిల్లదోమకీ తెలుసు.


బతకటం చాతకాదు, మనం చావుకి భయ పడతాం, ఏ రష్యాలోనో చచ్చినవాళ్ళని కూడా కొందరిని బతికిస్తున్నారట, ఫలానా ప్రమాదకరమైన రోగాలకి మందు కని పెట్టారట అంటూ మనం చంకలు గుద్దు కుంటాం. ఈ విధంగా విజ్ఞానంతో చావు నుంచి తప్పించుకుంటున్న ప్రతి ఒక్క ప్రాణికీ కనీసం ఓ వెయ్యిమంది కార్లకింద పడి చస్తున్నారు. పారిశ్రామిక ప్రమాదాల్లో చస్తున్నారు, ఆకలికి మాడి చస్తున్నారు. వీటికి విరుగుడు కనిపెట్ట లేనందుకు మనకి సిగ్గ



యినా లేదు. దోమలు మటుకు చావును లక్ష్యపెట్టవు. ఒక్కచుక్క రక్తంకోసం అవి ప్రాణా లొడ్డుతాయి. వాటికి ఘనంగా బతకటమే ముఖ్యం.

నిజంగా అవి ఘనంగానే బతుకుతాయి. నేను వాటి జీవితం గురించీ, అద్భుత శక్తు లను గురించీ చాలా రకాల పరిశోధనలను చేసి ఉన్నాను, నా పరిశోధనల ఫలితాలను నాస్తికులూ, అనార్యులూ అయిన శాస్త్రజ్ఞులు ఒప్పకపోతే అది నా తప్పుకాదు.

ఇతర ప్రాణుల లాగా కాదు, దోమలకు ఆహారం ఉండి తీరాలనే నిర్బంధం ఏమీ లేదు. మనం ఓ వారంరోజులపాటు ఇల్లు తాళంపెట్టిపోతే దోమలు ఖాతరు చెయ్యవు. అవి మన రక్తం తాగటం అవసరం కొద్ది కాదు; సగం మనమీద వాటి అధికృత నిరూపించటానికీ, సగం నిషాకోసమూనూ.



మాదీ ద్రవ్యాలు మనకు ఆనందం చేకూ ర్చేది మెదడును మొద్దు బార్చి—ఈ సంగతి అందరికీ తెలుసు. దోమలు స్వతహాగా మన కన్న తెలివితేటలు గలవి, అందుచేత, మన రక్తం తాగటంచేత వాటికి తాత్కాలికంగా మెదడు మొద్దు బారుతుంది. అప్పుడు వాటికి నిషా వస్తుంది. రక్తం బాగా తాగి కైపెక్కి తూలుతూ నృత్యాలు చేస్తూ, ఎగిరేటప్పుడు పల్లటీలు కొట్టే దోమలను నేను కళ్ళారా చూశాను.

వాటి తెలివి తేటలను గురించి శంకించే వాళ్ళు పరమ నాస్తికులని నా దృఢ విశ్వాసం. మనం ఎప్పుడు బొత్తిగా అస

హాయ స్థితిలో ఉంటామో వాటికి తెలుసు. మనసీ మన అలవాట్లనూ, మన అశక్తతనూ అవి కాచి వడగట్టాయంటే అందులో అతిశయోక్తి ఏమీలేదు. మన రెండు చేతులూ పని మీద ఉన్న సమయంచూసి అవి యధేచ్ఛగా మనని కుడతాయి. రాసుకునేటప్పుడు కలం




పట్టుకున్న చేతిమీద దోమవాలి నన్ను వెక్కిరించటం అనేకసార్లు జరిగింది. నేను చల్లగా కలం జారివిడిచే సమయానికి దోమలేచి పోతుంది. నాబోటి చతుర్నేత్రుల సంగతి దోమకు తెలుసు; అది కళ్ళజోడు బద్దీకి కణతకూ మధ్య చేరి నిశ్చింతగా రక్తపానం చేస్తుంది. దాన్ని కొట్టాలంటే కళ్ళజోడుకు ప్రమాదం. మళ్ళీ మనం నలభై రూపాయలు పోసి కళ్ళజోడు కొనుక్కోలేమని దానికి తెలుసు!

దోమ మన చాయలకు వచ్చినప్పుడల్లా కుట్టటానికే వచ్చిందనుకో నవసరంలేదు. మనకు వాటిపై శత్రుత్వం ఉండి, అవి కనిపిస్తేనే తిక్కరేగే మనస్తత్వం ఉన్నప్పుడు మనపని పాడు చెయ్యటానికీ, మనని పీడించటానికీ అవి మన ముందు ఆడతాయి. మనం వాటిని కొట్టటానికి యత్నిస్తే ఏదో గట్టి వస్తువు చాటుకి పోతాయి—మన చేతికి వచ్చే



దెబ్బ తగులుతుంది. దోమలను కొట్టటానికి యత్నించేవాళ్ళ సిరాబుడ్లూ, సిగిరెట్టుపీకలు వేసే ట్రేలు పడగొట్టటం జగద్విదితం. దోమలు నిజమైన దివ్య దృష్టితో మనం చేసే పనులన్నీ గమనించి అర్థం చేసుకోవటమే గాక చేయబోయే పనులు కూడా సరిగా ఊహిస్తాయి.

ఏకారణం చేతనో ఇంకా నేను పరిశోధించ లేదు. ఈ రహస్యం కనుక్కున్నాక పద్మశ్రీ బిరుదుకు అర్జీపెట్టు కుందామనుకుంటున్నాను. దోమలకు మగవారి మీద ఎక్కువ పగ. అవి ఆడవాళ్ళ నెత్తి మీద సుమారు రెండుమూడు అంగుళాల ఎత్తున, ఎగురుతూ ఉంటాయి, కాని కుట్టవు. వాళ్ళ తలలోనుంచి వచ్చే సువాసన వాటికి నిషా




యిస్తుందా? లేక వాళ్ళ మొగుళ్ళను కవ్వించటానికి అవి అలా చేస్తాయా? ఇంకా తెలియ లేదు. తెలియగానే అంతర్జాతీయ శాస్త్ర సమ్మేళనానికి పంపించేస్తాను.

మనిషికి లేని మహత్తరశక్తులన్నీ దోమలకున్నట్టు నేను రుజువు చేసుకున్నాను. ప్రాచీన మహర్షులలాగా అవి వాయు భక్షణ చేస్తాయి. యోగాభ్యాసాలు చేసేవారు ఎన్నెన్ని ఆసనాలు వేస్తారో అంతకి రెట్టింపు అవీ చేస్తాయి. అందుచేత వాటికి గరిమ, లఘిమ వగైరా అష్టసిద్ధులూ ఉన్నాయని నా నమ్మకం. అవి తేలుకుట్టినంత బాధ కలిగించగలవు, ఎప్పుడు మన రక్తం తాగినదీ తెలియరాకుండా, దద్దురెక్కిన తరువాత మాత్రమే తెలిసేలాగు కూడా కుట్టగలవు. ఎగురుతూ ఎగురుతూ అకస్మాత్తుగా 90 డిగ్రీలూ 180 డిగ్రీలూ కూడా మళ్ళగలవు. మన విమానాలలో ఈ ఫీటు చెయ్యగలవి ఉన్నాయా అని నేను అడుగుతున్నాను. ఇంతకంటే గొప్పవిశేష మేమంటే అలవోగ్గా ఎగిరిపోయే దోమ, నేను తనను గమనిస్తున్నానని తెలిసి, అదృశ్యం కావటం నేను లక్షసార్లు చూశాను. [ఒకటి రెండు తక్కువసార్లే చూసి ఉంటానను కోండి నిక్కచ్చిగా చెప్పాలంటే!] అదే విధంగా చేతిలో చిక్కి అదృశ్యమైన దోమలుకూడా ఉన్నాయి.

దోమలు మనకు చిక్కనే చిక్కవని మనం వాటిని చంపలేమని నేననను. కాని అవి చావదలుచుకున్నప్పుడే మనకి చిక్కుతాయా అని నా అనుమానం. ఒక రోజు నేను రాసుకుంటుంటే ఒకదోమ వచ్చి కాగితాలమీద వాలింది. ఆలోచన పాడు చేసుకోవటం ఇష్టంలేక తోలేశాను. పోయి మళ్ళీ వచ్చింది, మళ్ళీ తోలాను. "నన్ను చంపరా బాబు!" అన్నట్టు అయిదారు సార్లు వచ్చి అక్కడే వాలింది. ఆఖరుకు చంపి దాని కోరిక తీర్చాను. ఉత్తమ లోకాలకే వెళ్ళి ఉంటుంది. భగవద్గీతలో శ్రీ కృష్ణ పరమాత్మ స్థితప్రజ్ఞుణ్ణి గురించి ఏమన్నాడు. మనం నిద్రపోయే టప్పుడు వాడు మేలుకుంటాట్ట. మనం మేలుకున్నప్పుడు వాడు నిద్రపోతాట్ట. దోమలకున్న స్థిత ప్రజ్ఞత్వం గురించి ఇంకా మనకి సందేహమెందుకూ?


దోమలని నిర్మూలించటానికి మందులు కనిపెడుతున్నారు. కనిపెట్టామని కూడా అంటున్నారు. అజ్ఞానం! కత్తిలేని అజ్ఞానం! డి, డి, టి, తీసుకోకండి. [నిజంగా తీసుకోకండి. చెడ్డవిషం. దాన్ని అరవ భాషలో టి. టి. టి. అనిరాసి టి. డి. డి. అని చదవాలి. నేషనల్ ఇంటెగ్రేషన్ దృష్టిలో పెట్టుకుని ఆమాట రాశాను గాని, అరవ భాషకీ దోమల ప్రసక్తికీ సంబంధం ఉందని కాదు] ఈ డి. డి. టి. [లేక టి. డి,డి.]



కొట్టితే కొన్నిదోమలు చచ్చేమాట నిజమే అయితే, వెనకటికో రాక్షసుడి రక్తబిందువు పడ్డ చోటనల్లా రాక్షసులు పుట్టుకొచ్చేవారట! అవిధంగా టి. టి. టి. [లేక టి. డి. డి.] కొట్టిన మర్నాడు ఇంతో రెట్టింపు దోమలుంటాయి. అంచేత ఈ టీ. డి. డి. [కాకపోతే డి. డి. డి.] యుద్ధవార్తల్లోలాగా. ఇంతమంది శత్రువులను

చంపామని చెప్పటానికి పనికొస్తుందే గాని, అంతిమ విజయం చేకూర్చే సాధనం మటుకు కాదు.


పోతే, దోమ తెరలున్నాయి. ఇవి కృత యుగం నుంచీ మనకున్నాయి. [చూడుము పౌరాణిక చిత్రాలు] దోమతెరలు కట్టుకున్నంత మాత్రంచేత దోమలు కుట్టకుండా పోతాయనుకోవటం భ్రమ. అరవంలో హిట్టయిన చిత్రాలు తెలుగులో డబ్ చేస్తే హిట్టవుతాయనుకోవడంలాటిది. కడుపుతో వున్నమ్మ కనక మానదన్నట్టు దోమతెరలో దూరినవాడు బయటకు రాకుండా ఉండడు, అప్పుడు దోమలు వాడిచేత భరతం పట్టిస్తాయి. దోమలు కుడితే నిద్ర బొత్తిగా పట్టని వాళ్ళకి దోమతెర నిద్రమాత్రల్లే ఉపయోగించవచ్చు. కాని అందులోనూ ఒక పేచీఉంది. చాలామందికి దోమతెరలో పడుకోవడం చాతకాదు. చెయ్యిగాని, కాలుగాని చెంపగాని, చివరకు అరికాలైనా సరే దోమతెరకు ఆనిందో, అలాటి అవకాశం కోసం



చూస్తున్న దోమలు రాజకీయ బేతాళకథలు చదివినట్టుగా విరగబడి నవ్వి తుగిడీలు తుగిడీలుగా వచ్చి రక్తపానం చేసేస్తాయి.

న్యాయం చెప్పాలంటే దోమతెర దోమలకు కూడా ఒకప్పుడు ప్రమాదమే. అది ఒక్కసారి దోమలకు బోనులాగా అయిపోతుంది. మనం దోమతెరని ఎంతజాగ్రత్తగా పక్కకిందకిదోపేసినా, ఏరాత్రివేళో నిద్రలో పొర్లి దోమతెర అంచు లేపేస్తాం. వెంటనే దోమలు లోపలికి రావటానికి సందుఏర్పడుతుంది. అందులో నుంచి దోమలమందలు శ్రీశ్రీ గేయం పాడుకుంటూ తోసుకుని లోపలి కొచ్చేస్తాయి. లోపల వాటికి మహా వెచ్చగా, సౌకర్యంగా ఉంటుంది. తాగటానికి అమృత భాండంలా మనిషి ఉంటాడు. ఒళ్ళు పై తెలియకుండా అన్నీ తాగేస్తాయి. వాటికి కైపెక్కి, తలతిరిగి పోతుంది. వచ్చిన దారి మరిచి పోతాయి, ఇంతలో ఒళ్ళంతా చురుక్కుంటూ అమృతభాండం లేచికూచుంటుంది. పాపం దోమలు పారిపోలేక, దోమతెరలో చిక్కుకుపోయి, వీరమరణం పాలవుతాయి... ఒక నాడు రాత్రి నేను నా దోమతెరలో రెండువేల చిల్లర దోమలను చంపాను. అంత భారీగా జీవహింసచేసే అవకాశం నాకు మళ్ళీ లభించదు. అది నాజన్మకు అన్నివిధాలా శివరాత్రి, ఆ లేచిన లేవటం తెల్లవారినదాకా జాగారం చేశాను.

నా కింకొక అనుమానం కూడా ఉంది. దోమలు విధి యొక్క ఏజెంట్లని. మానవ పాపులను హింసించడానికి, మతులు పోగొట్టటానికి, తప్పుడు రాతలు రాసేవాళ్ళకు అంతరాయాలు కలిగించడానికి, రోగాలు తెప్పించటానికి బ్రహ్మదేవుడు వీటిని సృష్టించి పంపిస్తాడేమో. మిగిలిన ఏ విషయంలోనైనా నేను నాస్తికత్వం ఒప్పుకుంటాను కాని దోమల విషయంలో నేను ఏ మూఢ విశ్వాసమైనా అవలంబించటానికి ప్రచారం చెయ్యటానికి సిద్ధంగా వున్నాను. ●



చతుర గణితం

రాజుగారి ఆస్థానం కవులతో, పండితులతో, వేడుక చూడవచ్చిన ప్రేక్షకులతో కిట కిటలాడి పోతోంది. సభా మధ్యలో ఒక పండితుడు వేదికపై కూర్చున్నాడు. అతడు గణిత శాస్త్రజ్ఞుడు. గణితంలో ఎవరెంత క్లిష్టప్రశ్న అడిగినా, తడుముకోకుండా జవాబులు చెప్పేస్తున్నాడు. అతడు సమాధానాలు ఎంత సులభంగా చెప్పేస్తున్నాడో, ప్రశ్నలు అడగడం అక్కడి పండితులకు అంతకష్టమై పోతోంది.

అతని ప్రతిభకు రాజుగారు అప్రతిభులై పోయారు. ఏం కోరుకున్నా ఇచ్చేస్తానన్నారు. పండితుడు తాను బీదవాడినని, కొద్దిగా వడ్లగింజ లిప్పిస్తే జీవనం గడుపుకుంటానని అన్నాడు. రాజుగారు ఆశ్చర్యపడ్డారు. "వడ్లగింజలా ? ఇంత చిన్నకోరిక కోరి నన్ను అవమానిస్తారా ?'' అన్నాడు.

"మిమ్మల్ని అవమానించాలని నా వుద్దేశం కాదు ప్రభూ ! నేను అల్ప సంతోషిని,'' అన్నాడు పండితుడు.

"సరే, మీ యిష్టం, ఎన్ని వడ్లు కొలిపించమంటారు ?'' అడిగాడు రాజుగారు.

"చదరంగం బల్లలో 64 గళ్ళు వుంటాయి, మొదటి గడిలో ఒక గింజ, రెండవ దానిలో రెండు, మూడవదానిలో నాలుగు, నాల్గవదానిలో ఎనిమిది, ఆలాగే ఒక్కొక్కగడిలో పూర్వపు దానికి రెట్టింపు చొప్పున వడ్లగింజలు లెక్కకట్టి యిప్పించండి. అంతే నేను కోరేది'' అని పండితుడన్నాడు.

"దానికేం భాగ్యం ? మహా అయితే బస్తాడయ్యేను, రెండు బస్తాలయ్యేను'' అన్నారు రాజుగారు.


రాజుగారు ఆజ్ఞాపించగా, ఆస్థాన గణిత పండితులు లెక్క కట్టి చూశారు. లెక్క వేయడానికి చాలానేపు పట్టింది. చివరికి లెక్క పూర్తిచేసి అన్ని గళ్ళలోని వడ్ల గింజలను కూడారు. వచ్చిన సంఖ్య యిది : 18446744073709551615.

ఇంత పొడుగు సంఖ్యను చూసి కూడా రాజుగారు ధీమాగానే అన్నారు : "అంత కష్టం కాదనుకుంటాను, ఎన్ని బస్తాలవుతాయో కూడా లెక్కవెయ్యండి.''

పండితులు మళ్ళీ లెక్కవేశారు, చివరికిలా చెప్పారు రాజుగారితో : "మహాప్రభూ ! ఈ పండితుడి కోర్కె అసాధ్యమైనది. ఒక బస్తాలో దాదాపు 50 లక్షల గింజలు పడతాయి. అంటే నాలుగులక్షల కోట్ల బస్తాలు కావాలి. ప్రపంచంలోని అన్ని దేశాలూ కలిసి రెండువేల ఏళ్ళపాటు వడ్లు పండిస్తేగాని ఈ పండితుడి కోర్కె తీర్చలేము.''

రాజుగారు చప్పున సింహాసనం దిగి గణిత పండితుడి చేతులు పట్టుకుని క్షమించాలి. పొరబడ్డాను. మీరు కూర్చోవలసింది యిక్కడకాదు'' అని అతన్ని తన సింహాసనం మీద తన సరసన కూర్చోబెట్టు కున్నాడు.

నీతి : పై లెక్కను చెయ్యడానికి ప్రయత్నించకండి. టైమ్ వేస్టు. ●



రామారావు చతుర్శ్లోకాలు

మధురాంతకం రాజారాం

సమయం రాత్రి తొమ్మిదిగంటలు. నాలుగంకణాల పూరింట్లో చీకటిలో తెల్లబోతున్న గుడ్డి దీపంఎదుట కూర్చుని అర మోడ్పు కళ్ళతో ఆలోచిస్తున్నాడు రామారావు. అప్పుడే యిల్లంతా మాటు మణిగింది. ఇక కుర్రాడు నిద్ర పోవడ మొకటే తరువాయి. రామారావు భార్య శకుంతల ఉవాచ ప్రకారం ఈ కుర్రకుంక పోయిన జన్మలో ఖజానాకు కావలి గాచిన వాడు! దీపకాంతి వాడిపైకి ప్రసరించ గూడదు. రెండు - ఇంట్లో చీమ చిటుక్కు మనగూడదు. మూడు- ఊయల్లోవేసినతరువాతనాలుగైదు గడియల సేపు నిర్విరామంగా వూపుతూ వుండాలి.

శకుంతల యిప్పుడు చేస్తున్న పనే అది: ఒక వైపున కను రెప్పలపైన బరువుగా కూర్చున్న నిద్ర, మరొక వైపున ఎప్పుడెప్పుడు మేను వాలుద్దాం అన్న బడలిక. నిలువునా నిల్చోలేక నూట ఇరవై డిగ్రీలకు వంగిపోయి వూయలతోసాముచేస్తోంది శకుంతల:

జరుగుతున్నది చలికాలం. ఎండా కాలమైతే ఎంతకూ చీకటి పడని సాయంకాలాల్లో ఏటి నడుమ నల్లటి బండపైన కూచొని ఆలోచించు కోడానికి వీలుండేది రామారావుకు! పాడు శిశిరంలో ప్రొద్దు యిట్టే పుట్టి అట్టే మాయమై పోతుంది. ఇక నిశా కాంతను కౌసరడంకన్నా గత్యంతర మేముంది?

రామారావుకు వ్రాయడమే ఉద్యోగం కాదు. భుక్తికోసం అతడు వేరే ఉద్యోగం చేస్తున్నాడు. నిష్కర్షగా చెప్పడానికి వీల్లేదు గానీ నెలరోజుల్లో ఏదోఒకరోజున అతడిచేతికి రూపాయలు తొంభైనాలుగు ముడుతున్నాయి. ఈ ఆర్జనతో ఆరుగురు పెద్దవారు, ఓ కుర్రవాడూ వున్న సంసారాన్ని అతడు ఎలా ఎలా ఈదుతున్నాడన్నది మరెప్పుడైనా వ్రాయవలసిన కథ, రామారావు యిప్పుడు వ్రాయదలచుకొంటున్నది ఆ కథ గాదు.

వెండి చంచాను నోటిలో వుంచుకొని పుట్టిన వాడు కాదు రామారావు. ఆ విధంగా పుట్టని అసంఖ్యాక దీన మానవానీకంలో రామారావు ఒక్కడు. ఎడమవైపునగాని కుడివైపునగాని అతడి పేరుకు అతికింపులు లేవు. అందమగు చోట సర్వమూ అందమే నంటాడు కవి కుల గురువు! ఆ అందంలేని చోట అదిలేని లోపాన్ని మరుగు పరచడానికి మరేదైనా అవసరం. నల్లటి కోయిలకు తీయటి గొంతుక భగవంతుడిచ్చిన వరం. వేరొక విధంగా ఆ మాట తనకు సైతం వర్తించక పోదని ఎవరైనా చెబితే అందుకు అభ్యంతరం చెప్పగలిగే అహంభావం రామారావులో లేదు.

ఏవో నాలుగు ముక్కలు వ్రాయాలేగాని. వ్రాసిన తరువాత "బాగా రాస్తున్నావోయ్" అంటూ వీపు చరచి ప్రోత్సాహ మిచ్చేపాటి సహృదయత లోకంలో లేక పోలేదు. ఆ మాట విన్నప్పుడెల్లా ఎదుటి వ్యక్తికేసి చూస్తూ తెల్ల బోతుంటాడు రామారావు. అంతకన్నా తాను చేయగలిగిందేముంది!... తాను చేస్తున్న పని మూలంగా లోకానికి ఉద్ధరింపు కలుగుతుందన్న అత్యాశ రామారావుకులేదు. అలాంటి తలపోత తన కోడి, తన కుంపటి లేకపోతే తెల్లవారదనుకున్న ముసలావిడ ఊహలా అపహాస్యం పాలుకాగలదని రామారావుకు తెలుసు. జీవనయాత్రా పథంలో మనకు తగిలిన బాధలను, హృదయాన్ని తాకిన ఆవేదనను వ్రాతలో బహిర్గతంచేసి ఆ రీతిగా ఆలోచనల బరువు నుంచి విముక్తి పొంద గలిగితే, కాస్త తేలిగ్గా వూపిరి పీల్చుకుంటూ బ్రతక డానికి వీలుంటుందని రామారావు నమ్మకం.

ఒక విధంగా రామారావు అదృష్టవంతుడు. అతడి వ్యాసంగానికి ఆవసరమైన ముడి సరుకును భగవంతుడు అతడి చుట్టు ప్రక్కల్నే ప్రోదిచేసి పెట్టాడు. కంటికి కనిపించిన వ్యక్తితోని వైచిత్రి, చెవిదాకా వచ్చిన వార్తలోని నిజం. నేపథ్యసంగీతంలా కొంత వాతావరణం, ఒక్కింత అనుభవం. ఇంచుక కల్పన- ఈ సరంజామాతో సంవత్సరాల పర్యంతంగా తన వ్యాసంగం కొనసాగించుక పోతున్న రామారావు హృదయం లోలోతుల్లో ఒక్క కోరిక మాత్రం దీపం క్రింద నీడలా-తీరకనే వుండి పోయింది.

ఇన్నాళ్ళకు ఆకోరిక కొకరూపం యివ్వగలిగే సావకాశం సమకూరినట్టు తోచింది రామారావుకు. పది పదిహేను నిమిషాల నుంచి అతడు కృత్యాద్యవస్థలో కొట్టుమిట్టాడు తున్నాడు.

• • •

చిమ్మ చీకటిలో మినుకు మినుకుమంటున్న గుడ్డి దీపానికిమల్లే, యింట్లో తావులేక పొరిగింట్లో పడుకున్న రామారావు పెదతల్లి నీరవ నిశ్శబ్దాన్ని చీల్చుకొని దగ్గుతోంది.

ఆ దగ్గువల్ల రామారావుకు హఠాత్తుగా ఓ విషయం స్ఫురించింది. తన కథను ప్రారంభించ డానికి ముందుగా తాను పెద్దమ్మను గురించి చెప్పుకోక తప్పదు.

పెద్దమ్మ వయసు ఆరో పది దాటింది. బహుశా ఆమె పంతొమ్మిదో శతాబ్దం ఆఖరి దశాబ్దంలో పుట్టి వుంటుంది. ప్రథమ ప్రపంచ మహా సంగ్రామం జరిగిన రోజుల్లో ఆ యింటికి వచ్చి వుంటుంది. ఆమె కాపురానికి రాగానే అన్నదమ్ములు వేరు వేరు కుండల్లో వంటలు ప్రారంభించడం, కాపురాలు విచ్ఛిన్నం కావడం, ఆ యింటిమీది కాకి ఈ యింటిపైన వ్రాలక పోవడం, మొదలైన సంఘటనలు జరిగాయి. ఈ సంఘటన లన్నింటిలోనూ పెద్దమ్మ పాత్ర చాలా వుంది. వాడగా వాడగా పదునెక్కే ఆయుధాన్ని గురించి వ్రాస్తూ వాషింగ్టన్ యిర్వింగ్ ఆడవారి నాలుకను గురించి ప్రస్తావించాడు. పెద్దమ్మ మాటలు విన్నప్పుడల్లా రామారావుకు ఆ ప్రస్తావన జ్ఞప్తికి వస్తుంది. ఇప్పుడు కాదుగానీ ఆ రోజుల్లో పెద్దమ్మ మాటకు యింట్లో తిరుగుతుండేది కాదేమో! ఆ పూర్వ కాలపు ఔన్నత్యాన్ని నెమరుకు తెచ్చుకుంటూ 'కట్టుకున్నాయనగూడా నా మాటకు లోబడే వర్తించారు గదమ్మా' అని అదో పెద్ద మెరిట్ సర్టిఫికెట్టులా యిప్పటికీ బాహాటంగా చెప్పుకుంటూ వుంటుంది పెద్దమ్మ.

స్వాభిమానం ఏమనిషిలోనైతే దురభిమానంగా మారుతుందో ఆమనిషికీ పరిసరాలకూ ఎడతెగని సంఘర్షణ జరుగుతూనే వుంటుంది. ఏదో అపచారం జరిగిపోతున్నట్టుగా బాధపడడం, ఎదుటి వాళ్ళని బాధించడం అలాంటి వాళ్ళ స్వభావమైపోతుంది. అందుకు ప్రత్యక్ష నిదర్శనం రామారావు పెద్దమ్మ.

ఒకానొక పాత్రకు ఏవో కొన్ని గుణాలను సంక్రమింప జేసి, అందని, అదకని పరిస్థితుల్లో ప్రవేశపెట్టి తమాషాను తిలకించడం జగన్నాటక సూత్రధారి, లీలా వినోదాల్లో ఒకడైతే కావచ్చు! ఆయన రామారావు పెద్దమ్మకు బిడ్డలు లేకుండా చేశారు.

సంఘంలో అందులోనూ ప్రతి వారికీ ఎదుటవారి గొడవలే కావల్సివచ్చే పల్లెటూళ్లో అనపత్యురాలి బ్రతుకు ఎన్నెన్ని విధాల హీనంగా పరిణమిస్తుందన్నది భావుకులు తీరిగ్గా ఆలోచించుకోదగిన విషయం! ఇంటి చుట్టు జ్ఞాతులున్నారు. వాళ్ళయిళ్ళల్లో పనసపళ్ళ లాంటి బిడ్డలున్నారు. గొడ్రాలికంట బడితే ఎక్కడ దిష్టిదోషం తగులు తుందోనని వాళ్ళు తమబిడ్డల్ని చీరచెరగుల్లో దాచుకుంటారు!

ఎక్కని కొండలులేవు. మొక్కని దేవుళ్ళు లేరు. చేయని నోములులేవు. కానీ ఆశవదలిపెట్టడం కొందరి స్వభావం కాదు. ఆమె

ఆలోచించింది. ఉపాయాంతరాలు లేనేలేవా? లేకేం, భర్తకు పునర్వివాహం చేస్తే!

ఆ శుభ కార్యంకూడా నెరవేర్చింది. భగవంతుడు యింకా ఆమెను పరిశోధించా లను కోలేదు. ద్వితీయ కళత్రానికి సంతానం కలిగింది. రామారావు, అతడి తర్వాత ముగ్గురు ఆడబిడ్డలు భూమిపైకి వచ్చారు.

బిడ్డల పెంపకంలో గూడా రామారావు పెద్దమ్మ ఓ విచిత్రమైన పద్ధతినే అవలంబిం చింది. ఆమె బిడ్డల పెంపకాన్ని సర్వహ క్కులతో తన స్వంతంచేసుకుంది. వాళ్ళ తెలివి వాళ్ళకు వచ్చేదాకా పిల్లలకు తల్లిని ఒక పరిచారిక హోదాలో మాత్రమే తెలుసు. ఆమె ప్రభావం పిల్లలపైన అంతగా ప్రసరిం చింది.

ఇదంతా అలనాటిగాథ! రామారావుకు, అతడిచెల్లెళ్ళలో యిద్దరికి పెళ్ళిళ్ళు జరిగాయి. ఐతేనేం, కుటుంబంలో యింకా పెద్దమ్మ అధి కారం లాంఛనప్రాయంగానైనా జరుగుతూనే వుంది. ఆమె ఆఖరుశ్వాస వదలిపెట్టేదాకా అదలా జరగనూ జరుగుతుంది.

పెద్దమ్మకు ఏక్షణాన ఎవరిపైన ఆగ్రహం కలుగుతుందో వూహించడం కష్టం. ఆమె యింట్లో కొందరిని చేరదీస్తుంది. మిగిలిన వాళ్ళను కాసుకు కొరగాకుండా మాటలనే స్తుంది. ఇంట్లో తన ప్రాధాన్యం గనుక తగ్గి పోతున్నట్టు తోస్తే చివరకు దగ్గుతూ నైనా కూచుంటుంది. మొదట మొదట ఒకటి రెండు పూటలు తిండిమానేసి స్వప్రయ త్నంతో తెచ్చుకున్న ఆదగ్గు కాలక్రమాన అదొక తీరని జబ్బైపోయింది, దానికి తోడు ఆమెలో మునపటి జవసత్వాలు గూడా తగ్గి పోయాయి. కొత్తగా ప్రాణభీతి ఒకటి ఆమెను ఆవహించింది.

"ఇదంతావట్టి కథాసంగ్రహం మాత్రమే. తీరిగ్గా ఎప్పుడైనా దీన్నిపెంచి పెద్ద కథగా వ్రాస్తే అప్పుడిది చిత్రాతి చిత్రమైన మానవ జీవిత గాథల్లో ఒకటౌతుంది''. అనుకుంటు న్నాడు రామారావు.

"అబ్బబ్బ. ఏం చీకటీగలమ్మా పాడూ!'' అంటూ రామారావు తల్లి దుప్పటిని ముఖం పైకి తీసుకుంటోంది.

రామారావు తల్లివైపు చూచాడు. ఇంట్లో దీపమున్నట్టయితే ఆమెకు నిద్రపట్టదు. దీపం లేకపోతే రామారావు వ్రాసుకోవడం సాధ్యంకాదన్న స్పృహగాని, అలవాటు ప్రకారం రోజూ ఏదోకొంత వ్రాసుకోక పోతే అతనికి మతి పోయినంత పనవుతుం దన్న పట్టింపుగాని ఆమెకులేవు. రామారావు ఏంచేసినా, ఏం చెయ్యకపోయినా తన సదు పాయాలు తనకు సమకూరితే ఆమెకదే చాలు! పెద్దమ్మకైతే ఎదుటివారి అదృష్ట, దురదృష్టాలను పట్టి ఒకరిపైన ద్వేషమూ ఒకరిపైన ప్రేమ కలుగుతాయి. ఈమె సంగ తలాకాదు. మానవులపట్ల ఆమెకున్న అభిమా నమే అంతంత మాత్రం! ఆ వున్న అభిమా నం కాస్తా కూతుళ్ళ పైనే వుంది. రామా రావు వల్ల వాళ్ళకేదో తీరనిఅన్యాయం జరిగి పోతోందన్నదే ఆమెలో ఆరనిచింత! సంవ త్సరాని కొకటి రెండు సార్లు వాళ్ళను సుతీ కొచ్చి, తీసుకొచ్చిన ప్రతిసారీ ఆరునెల లుంచుకుని పంపించడం లేదన్నదే ఆమె బెంగ! రామారావు తల్లికి మరొక తీరని కోరికగూడా వుంది. ఒకసారి కొడుకు కోడల్ని చేయిజేసుకుంటే నేత్రానందకరంగా చూడవచ్చును గదా అన్నదే ఆ కోరిక! తలభై అయిదేళ్ళ జీవితంలో ఏ మానవ ప్రాణిమీదా అధికారం చలాయించలేక పోయిన తపన, ఆమెకు కోడల్ని చూడగానే ఉద్రేకిస్తుంది. కాస్తా అతిశయోక్తిగా చెప్పా లంటే యిది పిల్లి ఎలుకమీదికి దూకే తంతు లాంటిది, కానీ యిందులో ఎలుక బొత్తిగా ఎలుకగాక పోవడమే వచ్చిన చిక్కు!

రామారావు అప్పుడప్పుడూ ఆలోచిస్తుం టాడు—తల్లి యింత విచిత్రంగా మారిపోవ డానికి కారణ మేమిటా అని! ఇందుకు సమాధానంగా అతడు పాతికేళ్ళ సాంసారిక జీవితంలో ఆమెకు కుటుంబంలో లభ్యమైన హీనస్థానాన్ని గురించి, సవతి మూలంగా ఆమె ఎదుర్కోవలసి వచ్చిన దుర్భర పరిస్థి తుల్నిగూర్చి మననం చేసుకోవలసి వుం టుంది. ఐతే ఆదొకపనిగా ఆ దుఃఖ గాథను మననం చేసుకునేంతవరకూ అతడి మనసు యింకా మొద్దుబారలేదు. జీవితంలో మరిన్ని ఆటుపోట్లు చవిచూచి తల బట్టకట్టిన తర్వాత రామారావు ఆ పనికి పూనుకుంటాడు,

బిడ్డ కీచుకీచుమని ఏడవడంతో రామా రావు తృళ్ళిపడ్డాడు. కానీ మరుక్షణాన్నే అతడి కర్థమైంది—చిరంజీవి నరేంద్రుడైతే అంతకంటే బిగ్గరగా ఏడవగలడనీ, యిప్పు డేడుస్తున్నది చెల్లెలి కూతురు చిరంజీవి శ్రీదేవనీ!

"అమ్మాయ్, బిడ్డ లేచింది. ప్రక్కకు తీసుకో'' అంటోంది తల్లి. కానీ హెచ్చరి కకు ఏమాత్రం ఫలితం కనబడక పోవడం చేతఆమె తనే దుప్పటిపైకి తీసి బిడ్డను తల్లి ప్రక్కలో చేరగిల వేసింది!

చెల్లెలు యింత నిశ్చింతగా ఎలా నిద్ర పోగలుగుతోందా అన్నది రామారావు జిజ్ఞా సల్లో ఒకటి. ఒకవేళ నిరాశా, నిద్రా అక్క చెల్లెళ్ళేమో! జీవితంలో నిరాశ, నిస్పృహ మోతాదు మీరిన కొద్దీ, నిద్రకూడా మరీ యింత ముమ్మరంగా మనిషిని ముంచు కొచ్చేస్తుందేమో!

రామారావు బావమరదికి పట్టణంలో లోయర్ డివిజన్ గుమాస్తా వుద్యోగం - అరువుగా దొరికిన అర్ధరూపాయ డిటెక్టివ్ నవలలు చదవడం అతడి హాబీ. అన్నిపనుల నుంచీ రిటయిరైన తల్లిదండ్రులు, పెళ్ళి కావలసిన చెల్లెలు, హైస్కూల్లో ప్రతి తర గతిలోనూ ఫెయిల్ కావడమే పనిగా పెట్టు కున్న తమ్ముడు, యిందరికిపైన పట్టణంలో పనులు చేసుకోడానికి వెళ్ళి, వెళ్ళినప్పుడల్లా యింటిని ముట్టడించే బంధువర్గం - యింత మందితో నిండి నిబిడీకృతమైన సంసారం తన స్వల్ప సంపాదనతో స్తిమితంగా సాగ దని అత దేనాడో నిర్ధరించుకున్నాడు. ఆ మాట కాస్తా భార్యతోనూ చెప్పేశాడు. ఇద్దరూ కలసి మాట్లాడుకున్నారు. మౌనమే భూషణమను కున్నారు. దూషణ భూషణలు శరీరానికేగానీ ఆత్మకు కాదను కున్నారు. సంయోగవియోగాలు దైవాధీనాలనుకున్నారు. ఇంక వాళ్ళను ఈ లోకానికి సంబంధించిన ఏవిషయం మాత్రం బాధించ గలుగుతుంది?

రామారావు ఆలోచన లీసారి గోడకు బల్లిలా కరచుకుని పడుకున్న శకుంతలపైకి ప్రవహించాయి.

నాలు గంకణాల పూరింట్లో మొదటి అంకణంలో పొయ్యి, పాత్రలు, నీళ్ళబానలు వీటి మధ్య తావుచేసుకుని రామారావు తల్లీ,



చెల్లెలు పడుకున్నారు. రెండో అంకణంలో ద్వారం వుంది. మూడో అంకణంలో సగం మేరకు బెంచీలు ఆక్రమిస్తాయి. నాలుగో అంకణంలో ఒక గాది, నాలుగు దొంతులూ ఉన్నాయి. దురదృష్టవశాత్తు రామారావు ఇంటికి యిరవై గజాల దూరంలో ఓ కొండ వాగు పరుగెడుతోంది. అందులోనుంచీ చెమ్మ నేలమట్టానికన్నా తగ్గులో వున్న రామారావు యింట్లో మూడు,నాలుగు అంకణాల్లోకి వ్యాపిస్తుంది. ఆ చెమ్మనుంచీ వై దొలగుతూ గోడను ఆశ్రయిస్తోంది శకుంతల !

అవనిలో నా వంటి ఆడు జన్మముకన్న రాయిగా రప్పగా పడివుండటంగూడా మేలే నన్నది ఓ రచయిత్రి. కాకపోతే, మరి మానవ జన్మమెత్తి శకుంతల ఏం సుఖ పడింది ? ఎనిమిదో యేడు జరుగుతుండగా తల్లి పోయింది. మారుతల్లి కాపురానికి వచ్చింది. అప్పటినుంచీ బ్రతుకంటే ఓ సంఘర్షణ అనే ఆ మెకు అర్థమయింది. తండ్రి ఆమెకో మేలు చేయగలిగాడు - శకుంతల చదువుకుంది. ఆ చదువుతో ఓ చిన్న వుద్యోగం చేయగల విశ్వాసం ఆమెకు కద్దు. కానీ ఆమె తీరా పబ్లిక్ పరీక్షలో ఫెయిలయింది. కాగా ఆ చదువువల్ల-పాసై వుండీ, ఉద్యోగం చేసి వుంటే ఈ బండెడి చాకిరీ తప్పివుండేదిగదా అన్న ఆవేదన మాత్రం మిగిలింది !

"ఏమండీ ! మీ రింకా పడుకోలేదా ?" తల పైకెత్తి ప్రశ్నించింది శకుంతల.

"పడుకుంటాను" అన్నాడు రామారావు.

"కథ యింకా పూర్తి కాలేదేమిటి ?"

"ప్రారంభించకనేపోతే పూర్తవే దెక్కడ ? ఓ మనిషిని గురించి కథ వ్రాయా లనుకున్నాను. కానీ ఆలోచించగా వాడికి కథంటూ ఒకటి లేదని తేలింది. పోగా వాడి పుణ్యమా అని నాలుగైదు కథలకు ప్లాట్లు స్ఫురించాయి. ఇప్పుడు కాదు. మ రెప్పుడో వ్రాస్తాను. కాస్త వేడినీళ్ళుంటే యివ్వు" ఆవలిస్తూ అడిగాడు రామారావు.

"వేడినీ శ్శెక్కడున్నాయి ? అత్తయ్య కుండను పైకితీసి పొయ్యిలో నుగ్గులువేసి పడుకున్నారు."

రామారావు తల్లికి చీకటీగలు అగర్భ శత్రువులు. ఈ నుగ్గుల ప్రక్రియద్వారా ఆమె ప్రతిరాత్రీ వాటికి మారణహోమం జరుపుతుంది.

రామారావు చల్లగా ఓ టంబ్లరునీళ్ళు త్రాగి తలుపు తెరచుకుని బయటికి వెళ్ళాడు.

కొట్టంలో కట్టుగూటం దగ్గరనిల్చున్న కపిలగోవు రామారావు కనిపించగానే పగ్గం లాక్కుంటూ గింజుకుంది.

ఆవుకు గడ్డి వేస్తుండగా రామారావుకు ఓ విషయం జ్ఞప్తికి వచ్చింది.

మూడు నెల లప్పుడు, ఓ నెలవురోజున రామారావు కున్న మూడు గొడ్లను మేతకు తోలు కెళ్ళాడు.

అప్పటికి వానల్లేవు. నిదాఘం. ఆఖరు గరిక పోచగూడా ఎండి మాడి మట్టిదిని పోయింది. ఆవులు కాసేపు కలబండుపట్టలు కొరికాయి. మరి కొంతసేపు గానుగాకు తిన్నాయి, ఆ తరువాత తలలు పైకెత్తుకుని దిక్కులకు టిక్కరించి చూచాయి.

అప్పట్లో నెల్లూరు ప్రాంతం నుంచి కొండల్లా వచ్చేవి కసువు లారీలు. కసువు వెల పాతిక రూపాయలైతే లారీ బాడుగ వంద రూపాయలు !

ఒక్కచిక్కిన పేదరైతు కడుపు నిండడానికీ ఒక్కరూపాయి చాలదు. డొక్క లెండిన గోవు తాలూకు "ఒళ్ళంతా కడుపు" నిండడానికీ ఒక్కరూపాయి చాలదు.

చేను దున్నిస్తూవుండి ఓ రోజున రామారావు పొలానికి వెళ్ళాడు. పడుకోబోతున్న ఎద్దు కళ్ళల్లో రైతు ఏదోపొడి చల్లుతున్నాడు.

"ఏమిటది ?" అన్నాడు రామారావు.

"మిరప్పొడి"అన్నాడు నెమ్మదిగా రైతు.

"మిరప్పొడే ! ఎద్దు కళ్ళల్లో మిరప్పొడే! ఎందుకూ ?" ఆక్రోశించాడు రామారావు.

"కళ్ళు మండినంతసేపూ ఎద్దు పడుకోదు బాబూ ! నీ దగ్గర ఎప్పుడో తీసుకున్నాను కూలి డబ్బులు. మొదట నీ బాకీ తీర్చాలి. ఆ పైన నేను దున్నుకోవాలి, ఎద్దు పడుకుంటే కాపురా లేంకావాలి ?" అన్నాడు రైతు.

——ఇందాకా ఆలోచిస్తూవచ్చి తనసుతానే మందలించుకున్నాడు రామారావు. ఇవన్నీ ఈ పురిటిగడ్డపైన మంటిలో పుట్టి మంటితో పోరాడి, కడకు మంటిలో కలసిపోనున్న దీన మానవుల జీవిత బృహత్కథలోని చిన్న చిన్న ఉపాఖ్యానాలు. ప్రస్తుతానికి

వీటిని స్మృతుల కోశాగారంలో పదిల పరచు కుంటేచాలు !

రామారావు ఆదరాబాదరా తొట్టిలోని నీళ్ళతో ముఖమూ, కాళ్ళూ, చేతులూ కడుక్కున్నాడు. పైగుడ్డతో ముఖం తుడుచుకున్నాడు. నాలుగోలోకం తనకోసం ఎదురు చూస్తోందన్న ఊహతో గబగబా యింట్లో ప్రవేశించాడు.

అన్నట్టు రామారావుకు నాలుగు లోకాలున్నాయి—


ఒకటి ఉద్యోగం, అక్కడ రామారావు అటెండన్సు వేస్తాడు. పాఠాలు చెబుతాడు. పిల్లలను బాదుతాడు. ఇన్‌స్పెక్టరులకు సెల్యూట్లుచేసి వాళ్ళ చీదరింపులకు వినయ పూర్వకంగా సంజాయిషీలు చెప్పుకుంటాడు.

రెండు గృహలోకం, ముఖ్యంగా రామారావు అసమర్థత బయటపడేది యిక్కడే ! వైరి వర్గాలమధ్య యుద్ధం చెలరేగితే శాంతిదూతగా వ్యవహరించి పంచశీలను నూరిపోసి విఫలుడై వెల్లకిలపడతాడు. పెద్దవారికి నచ్చచెబుతాడు, పెళ్ళాన్ని ఓదార్చుతాడు. అప్పులవాళ్ళను ఎక్కడివాళ్ళనక్కడే సర్ది పంపుతాడు. "ఋణానుబంధ రూపేణా పశుపత్నీసుతాలయా" అని అప్పుడప్పుడూ వైరాగ్యంకూడా అవలంబిస్తాడు.

మూడోది సాహిత్యలోకం. అడిగే నాథుడు లేడుగనుక యిచ్ఛా విహారం. ఇక్కడ స్వేచ్ఛా విహంగం రామారావు.

నాలుగోది నిద్రాలోకం. రామారావిప్పుడు ప్రవేశించబోతున్నలోకం.

రామారావు బెంచీపైన పడుకున్నాడు. దుప్పటి కప్పుకున్నాడు. రామారావు జీవితాదర్శాలకూ జీవితావసరాలకూ ఎలాంటి నిష్పత్తివుందో, ఆతడి భౌతిక శరీరానికీ ఆ దుప్పటికీ అదే నిష్పత్తి అమల్లోవుంది. రామారావుకు యిరవై యెనిమిదేళ్ళు. ఆ దుప్పటికి పన్నాలుగేళ్ళు. క్రిందా పైనా నూలు పోగులుజారిపోతున్నాయి. దాన్ని ముఖంపైకి లాక్కుంటే కాళ్ళ వెలుపల ఉండిపోతాయి. కాదని పాదాలకు కూడా కప్పుకుంటే ముఖం బయటుండిపోతుంది. అందుచేత కాళ్ళను కడుపులో దాచుకుని గట్టిగా దుప్పటి కప్పుకున్నాడు రామారావు !



సర్దుకుపోండి

—రత్నామహేంధర్—


ఏమిటి సర్దుకోడం ? పెట్టే బేడా ? అవేవీ కాదమ్మా. మరి ? వెనకటికి నేనోసారి అదేదో పల్లెటూరు వెళ్ళాల్సి వచ్చి ఒక రెండెద్దుల బండిలాంటి బస్సెక్కాను. ఎక్కిన దగ్గరనుంచీ. "ఆ. సద్దుకోండమ్మా, సద్దుకోండి ... ఏయ్ అమ్మీ సద్దుకో. ఏటలా కూకున్నావ్ ... ఆ యమ్మాయిగారికి చోటియ్యి." అంటూ ఆ బస్సు కండక్టరు + క్లీనరు + డ్రైవరు అయిన ఒక నల్లటి ఆసామీ అరుస్తున్నాడు—అలాటి సర్దుకుపోవడమా ? అబ్బబ్బ: అలాటి వేవీ కాదమ్మాయిలూ !



"ఓహో, తెలిసింది. మేము ఎక్కడికైనా పేరంటానికెడితే చీర నలక్కుండా ఉండాలని. చీరను దూరంగా పరిచి కూర్చుంటే మా బామ్మగారో (క్షమించాలి: బామ్మలు పేరంటానికి రారు కానీ, అక్కడ ఉంటారు). అమ్మమ్మగారో. లేక పక్కయింటి (లావు పాటి లెంకి) పిన్నిగారో "అదేమిటే పిల్లా ! కాస్త సద్దుక్కూచో. అలా పరిచేశావేమిటా చీర ?" అంటారు. అదే అయుంటుంది...పోయింది, పూర్తిగా తప్పిపోయింది మీ వూహ. మీ రనుకున్నవేవీ కావు ఇప్పుడు చెబుతా వినండి.


మొట్టమొదట మన మనస్సుతో మనం సర్దుకుపోవాలి. లేకపోతే అది ఊరుకోక "అది కావాలి యిది కావాలి" అంటుంది. అప్పుడేమో మనం మన నాన్నలనీ, పెళ్ళయితే భర్తలనీ వేధిస్తాము. అది మనకీ మంచిది కాదు వారికీ మంచిది కాదు.

అలాగే-లీలకి నలుగురు పిల్లలు అయినా ఆమె యిల్లంతా శుభ్రంగా సర్ది భర్త ఆఫీసునుంచి వచ్చేసరికి "నీట్"గా తయారై వంటింట్లోకి వెడుతుంది. ఇంతలో ఆ నలుగురు పిల్లలు రైలాట ఆడటానికి కుర్చీలనీ "క్యూ" లో పేరుస్తారు చంటాడు కాయితాలు విరజిమ్ముతాడు ఇంతలో ఆఫీసునుంచి ఆయన వచ్చి యిల్లంతా దగ



వందరగా ఉంటం చూచి "ఏమిటిది కొంపా లేక ఏమైనా సంతా" అని విసుక్కొని భార్యగారిమీద విరుచుకు పడతాడు. దాంతో ఫినిష్. ఆమెగారు రానూ, పిల్లలకు నాలుగు వీపుమీద వెయ్యనూ, ఆ యిల్లు వాతావరణం మారనూ—అన్నీ ఆలా సినిమా రీళ్ళలా జరిగిపోతాయి. ఇంత రభసా జరక్కుండా ఉండాలంటే ఒక్కటే మార్గం. భర్త యింటికి వచ్చీ రాగానే— "పిల్లలు మరి; వాళ్ళుకాకపోతే మనమా ఆడుకునేది?" అని సర్దుకుంటే—అంతా ఆనందమే

ఇంత చెప్పడ మెందుకు కానీ మనిషి జీవితం అసలు సర్దుకు-పోవడంతోనే మొదలవుతుందని నా అభిప్రాయం. నిద్ర లేవ



గానే కాఫీ బాగా లేకపోతే, భార్యకు ఈలా సాగ లేదుకాబోలు పాపం అనుకోవాలి. వంట బాగులేకపోతే—అవునుమరి వెధవ ఆఫీసు పదిగంటలకేనాయె ఆమె ఏమున్నా మిషనా, అలా సరిగ్గా చెయ్యటానికి—అనుకోవాలి భర్త చికాకు పడితే "ప్చ్ ఆఫీసరేదో తిడిచి ఉంటాడు మరేం చేస్తారు చికాకు కాకపోతే?' అనుకోవాలి.

అలాగే మనమేదేనా కొత్త చోటికి వెడతా మనుకోండి. అక్కడి వంటకాలు బాగా వుండ వనుకోండి. అప్పుడు మీరేం చేస్తారు? "అబ్బే నాకు బీరకాయ సయించదు" అనో లేక "నేను స్వీట్ ఎక్కువ తినలేను" అనో సర్దుకు పోవాలి.

సరే; కోడలు అత్తగారితోనూ, కొడుకూ కోడలు దగ్గర అత్తమామలు, పిల్లలతో తల్లులు, తల్లులతో పిల్లలు, యిలా అందరితోనూ, అన్నివేళలా సర్దుకుపోతూ ఉండాల్సిందే. అసలు జాతీయ, అంతర్జాతీయ విషయాలలో కూడా ప్రభుత్వం ప్రజలకోసం, ప్రజలు ప్రభుత్వంకోసం సరిపుచ్చేసు కుంటున్నారు. సర్వజన సామరస్యం కూడా సర్దిపుచ్చుకోడం మీదే ఆధారపడిందని నా దృఢ నమ్మకం. ఇంతెందుకూ? ఈ వ్యాసం చదివిన పాఠకులు కూడా బాగానే ఉంది అని సర్దిపుచ్చుకోవాలని నా కోరిక. ●

ఆ లం మ గ లం

"నేను మీ యింటికి భోజనాని కొస్తున్నట్టు మీ ఆవిడకి తెలుసా?"
"భలేవాడివోయ్. నిన్ను భోజనానికి పిలిచినందుకు మా ఆవిడకి నాకూ పొద్దున పెద్ద దెబ్బలాటైతేను!

ఏరా అబ్బాయ్. మళ్ళీ నిన్న రాత్రి మీ ఆవిడా నువ్వూ మాటా మాటా అనుకున్నారుట."
"లేదు బాబాయ్. నేను అనుకున్నాను. మా ఆవిడ అంది."

కనక-వీణ

—రెడ్డి రాజ్మహేంద్రవరము
గోదావరి తల్లి,—చల్లగా కమ్ముకుని,—
పచ్చని చూపు చూడగా,— ఆ కేదారంలో
వేసి వేగమని పడుచుదనం, పరువూ
మర్యాదా ముక్కారు పైరుగా,—పండుతూన్నది:
అది,—ఏనాడో పల్లె,—ఎన్నడో పట్టణమైనది:
ఉన్నంతలో నగరమైనది: మృకండు పుత్రుణ్ణి,—

మల్లాది రామకృష్ణశాస్త్రి

బుజ్జగించి తనంత వాణ్ణిగా దీవించిన అగణా మనోహరుడికి అది మారట కైలాసమైనది: నర నారాయణులవలె నన్నయ, నారాయణుడు. అక్కడ నిత్యాను ష్ఠానము చేసినాడు : మార్కండేశ్వరుడు. — నన్నయగారు పఠింటంగా,-నారాయణభట్టు,- ఆ స్వామికరుణను తనకు స్ఫురించిన స్వార స్యము. - అప్పటి కప్పుడు తోచినతీరున ఆయిదు భాషలలో వివరంగా విన్నవించగా- తా మాలించి.- తెలుగు కవితకు మే లెంచి నారు : నన్నయగారి పైడి గంటము చలువ,- దేవర దీవెన,- కలసి మెలసి.- ఆ పురమున కాపురమున్న వారికి, తరగని కవితా సంపదగా, పరిఢవిల్లినది :

ఇది.- అల్లాడరెడ్డి హయాము : మరింత లుగా. పన్నెదేరి,- నగరము,- సీమకు నాయకమణిగా తేజరిల్లుతూన్నది : నగరాన గల, - పిన్నలు కవులు,- పెద్దలు పర సులు,-విరిబోణులు పరువిచ్చే నెరజాణలు,- వీరభద్రారెడ్డి,- పెద్ద లందరికీ,- అనుంగు మేనల్లుడు - పిన్నలకో,- నెచ్చెలి : నగ రంలో. వారికి భక్తి ఉద్యోగము,- భయము శూన్యము :

ఏలినవారంటే భయమూ భక్తీ లేకుండా,- తమ పిల్లవాణ్ణి చూసుకున్నట్లు వేయికన్నుల కనిపెట్టి చూసుకుంటాడు చిట్టి పంతులు : –

ఆయన,- పర్వతమంత మనిషి— ఉరు వుకు తగినంత ఉన్నతి కలవాడు : పండిన మాటలవాడు. పరిపక్వమైన నవ్వులవాడు : ఆయనకు అంతఃకరణే ఆస్తి. శివుని దర్శ నమే ఐశ్వర్యము : ఆలయమే స్వగృహము, నగరంలో వారే,- బింగము; రెడ్డిగారికి ఆయన చిరునవ్వే. - ఆయన పలుకరింపే నిత్య దీవన : ఆ సామ్రాజ్యానికి ఆయనే ప్రాభవము :

కొండవీడులో, - అంతకాలమూ నీడ పట్టున కాలక్షేపము చేసిన శ్రీనాధుడు,-యీ నగరానికి వెదుక్కుంటూ వచ్చాడు :

తాను వీనము గణించేందుకా - గోదా వరికి యి ద్దరిని దాతలే కరవైనారా ?-

మరల రా జాశ్రయమా ?- కొండవీటిలో తాను అనుభవించిన వైభవము ఎన్ని జన్మ ములకు చాలదు ?

యిక్కడ ఏమున్నది ?-

గోదావరి :

అక్కడ కృష్ణ లేదా ?-

ఉన్నది- యింకా ప్రవహిస్తూనే ఉన్నది.

కొండవీటి రెడ్లు చేసిన పుణ్యాన్నంతా,- ఒక్క విసురున తనలో కలుపుకుని,- చెక్కు చెదరకుండా,- దరు లొరసికొని, - పరవ డిస్తూనే ఉన్నది : ఆ తల్లి తనకు, - తన వారికీ తల్లి గాకుండా పోయింది—

యిక్కడ - గోదావరి :

రా - నాయనా.- అన్నట్లనిపించింది ;

వెనుజూడక,- మరో యోచనలేక, కదలి వచ్చినాడు : తన నెరిగిన వా రుండవచ్చు నేమో కాని.- తా నెరిగిన వారు లేరు ; లేర నగా ప్రత్యేకముగా పరిచయమున్న వారు లేరు : మంత్రి అన్నయ్యగారు - సాటి పాత నాటివారు ; తాను, వారి కంటికి అంతగా, ఆనక పోవచ్చును : ఏమంటే,- వారు-,




పరమ మాహేశ్వరులే, - సద్ధర్ములే,- మం చికి పోయేవారే.- కాని,, వస్తుతః వంట పుట్టిన లౌక్యము ఉండనే ఉంటుంది కద !- కొండవీటిలో,- దైవం చల్లగా చూసినంత కాలం రాజ్యంచేసి,- యీ నాడు రమారమి నామరూపాలు లేకుండా పోయిన వారి ఉప్పు తిని బ్రతికిన మనిషిని,- నిలువనీడ కరవై- దేశం విడిచిన కవనాల వానివి. వారు చూసీ చూడగానే, - కౌగలించుకుని చుట్టరికం కరుగవేసి పెద్ద పీట వేస్తారా ?- అందుకు తాను ఆశపడి వచ్చాడా !- కాగ పోగా,- తన తాతగారూ, - అంతో యింతో వీరికి దీటైనవారే కనుకనూ, ఆయన తనకు ఒక వేలువిడిచిన—కావలసినవారై ఉండకపోవడ మంటూ ఉండదని, వారు భావించడము చేతనూ,- అది ఒక లౌక్యమే అనుకుం దాము - తనను - ఒక ఆశ్రితుణ్ణిగా పరిగ ణించేందుకు వారు సంకోచించకపోవచ్చును : కాదంటే ఘనంగానే సంభావించనూ వచ్చును: దానికేం ! - తాను చెట్టుపేరు చెప్పి పండ్ల మ్ముకునేందుకు వచ్చాడా ?- అది కాదే అను కుందాం !- తనకు తానుగా,- వారి ఎదుట పడి,- గోత్రప్రవరలు చెప్పుకోవలసిన అవ సర మేమున్నది :

కవితను కృష్ణాతీరాన వదలపరచి వచ్చినాడు :

కొండవీటిరాజులు- కను మూసిన చోట. - ఆ రాజ్యరమ శాశ్వతముగా కునికిన చోట - తన కవిత కాపున్నది :

తా విప్పుడు కవికాదు : సంపన్న గృహస్థు కాదు : కవితతెచ్చిన పేరు తనదికాదు : అనుభవించిన వైభవము వెనుకటి జన్మలోది ; తాను కేవలము - మారన్న కొడుకు - ఆ పోలికనే దేశద్రిమ్మరి : తనకు లేమి లేదు - కావలసినది.- కావలసినంత ఉన్నది : చిత్తశుద్ధి ; లేని - దేది



మనశ్శాంతి ! అది,- యీ గోదావరీ తీరాన లభించేదని,— యింత దూరము రానైనది :

స్నానఘట్టంలో,- సమ్మర్ద మెక్కువగా ఉన్నది: మనిషిని మనిషి ఒరసికొంటూ మునకలు వేస్తున్నాడు : అక్కడ తా దూర నందులేదు : ఒడ్డునే నడచుకుంటూ పోతు న్నాడు : పడిబారల కొక డుగా గజ యీతగా డుండి-నేరనివారికి ఈదులాటనేర్పుతున్నాడు: ధ్వజమెత్తిన చిరు నౌకలు,- నీటిమీద దూర దూరాన తేలి ఆడుతూ, - యీదులాడే వారికి, - పొరబాటున ఆదమరపు వచ్చి నట్లయితే అదుకునేందుకు సన్నద్ధములుగా ఉన్నవి: తలచినచోట నదిలో దుమికి,- లోతు చూసుకుంటూ యీదుకుపోయి,-



అర క్రోసుదూరం పోయి.- అక్కడున్న లంకను ముమ్మారు చుట్టి.- యీతలోనే గాయత్రి ముగించుకుని మెట్టవట్టి.- సూర్య భగవానుడికి నమస్కార ప్రదక్షిణముచేసి.- నిలుచున్నచోటనే కనులు మూసుకుని.- ఒక్క గడియ ధ్యానిం - అప్పటికి.- చిట్టి పంతుల్ని చూశాడు :

ఆయన జపమూ అప్పుడే ముగిసినట్లుంది: లేచేందుకు విశ్వప్రయత్నము చేస్తున్నాడు :

శ్రీనాధుడికి చూడగా,- చూడగా - నవ్వు రాబోయింది : మొగ మటు తిప్పుకున్నాడు :

చిట్టి పంతులు ఉరుముల పెట్టున నవ్వుతూ అడుగులు త్రొక్కుకుంటూ దగ్గిరసా వచ్చి,- 'అబ్బాయ్ - నవ్వాలనిపిస్తే - వెంటనే నవ్వేయాలిరా,- నవ్వంటే ఏమి టనుకున్నావ్ !- కైలాసనగం ! నవ్వులో శివుడున్నాడురా.- నవ్వేవారిలో వాడుంటా డురా,- అందుకే ఆ నవ్వురాదురా-అలాగే.- అలాగే నవ్వరా !- అదే వాడికి మెప్పురా !-' ఆయన చేతులతోబాటు ఒళ్ళంతా తిప్పు కుంటూ హెచ్చరిస్తూ ఉంటే ఆయన మహా

కాయం ఆ ఆనందంలో పడే శ్రమ చూసి.- యిక నవ్వు ఆపుకోలేకపోయినాడు :- 'అ-అ-ఆలా నవ్వగలిగినవాడే నావాడు:' అంటూ అమాంతం కౌగలించుకొని.-ఉక్కిరి బిక్కిరిచేసి వదిలేశాడు : 'రా యిక కదులుదాం !' అన్నాడు : శ్రీనాథు డనుకున్నాడు కదా,- వడివ ఒడ్డుకు వచ్చి,- యీయన నెక్కించుకుంటుందేమోనని : ఉహుం - చిట్టి వంతులు ఓంకారము పట్టి,- ఏనుగంత వత్తువతో నీటిలోకి దుముకి,- నాదము కలిలింప జేస్తూ,- హంసలాగా తేలుకుంటూ ముందు పోతున్నాడు. యీతడు,-అతని చాలులోనే.- యిద్దరూ నర సంచారము లేని చోట ఒడ్డు ఎక్కారు : ఒరే నాన్నా ! నరకంటే మన ఒంటికి సరిపడదేమోనని సాంబశివునికి శంక : మనకు వీలుగా,-తనకు చేరువుగా,- చాలినంత మేర,- తనకు, కాదు - మనకు - జలమయంచేశారు : వారు తలచుకుంటే ఎంత,- సిగలో పనాయెను : ఒక్క పుడిసెడు.- గంగాజలాన్ని యిలా వదలారేమో,- ఆదే మనకు ఉద్ధోలం !- మనం;- వెనకటి జన్మలో,- చెంగల్వ !- యిప్పుడు గురుతుంచుకో లేదుకాని,- ఏదో కొలనులో పుట్టాను : వికసించాను : ఎవరో భక్తుడు పుణ్యానికి పోయి, స్వామివారికి సమర్పించాలని.- పెనుగులాడాడు : మనది,- జ్ఞానము కాదు అజ్ఞానమూ కాదు : పుష్పాది వస్తులో ఉంది.- బిరబిరాసాను : పెనగులాడి మెట్టుకు సాధించాననుకో,- వదలంగా పట్టుకుని ఒడ్డుకు వచ్చి.- అక్కడ ఒక నంది వర్ధనం గుబురు మీద,- నన్నుంచి,- ధోవతి పిండుకుంటున్నాడు : నా కప్పు డనిపించింది కదా,- 'మెట్టను పుట్టి, చెట్టున పూసిన పూవైతే.- ఎంత మేలు ?- రాలిన దాని నేరుకు పోయేను కాని.- కొమ్మనుండగా త్రుంచరు కద ?- నాకు, ఆ జన్మ ఎందుకు రాలేదు-?' యీ ఆలోచన చండమారుత మల్లే వచ్చింది-నాకు.- గాలికి కొమ్మ కదిలింది : నేను నేల మన్నాను : ఆ భక్తుడు,- ఉసూరుమని,- రాలిన పూవుల నేరుకుని - నావంక జూడలేదు :

నేను,- నేలసోకితే పవిత్రము కానా,- నాలో,- నల్లవపాలు లేవే - నేనీ పూవుల పాటి చేయనా,- ధిక్ అనుకున్నాను : పూజకుకొరమాలితేనేమి-నామనత,-నాగరిమ ఎక్కడికి పోతుంది ? అనుకున్నాను : ఎక్కడికీ పోతుంది నాన్నా ! నాతోనే ఉంది ; యీపుటకెత్తింది : నరుడికి నాలుగింతలునా ను : నేలనే అంటిపెట్టుకున్నాను : కొమ్మ కెగురలేను కాని,- నీరంటే ప్రాణం: నే నిప్పటికీ నీటిలో దిగితే చెంగల్వనే,- ఉపమకే మెచ్చెగాని,- చూశావు కాదూ !- అయితే,- అంత బ్రతుకు బ్రతికినవాడికి - ప్రస్తుత స్థితి భారకంగా లేదా అంటావేమో!- లేదు : నే నెక్కడికన్నా కదులుతానా పెడతానా,- అలా వాడి సన్నిధిలో పడుండటమేగా !- వాడి సిగలో ఏముంది - వెన్నెల!- అది నామీదనే సోకుతూందిరా ! ఆ జన్మలో నోచని పూజ యీ జన్మలో చేసుకుంటున్నానురా !-పూజ లెందుకనవేం ! వచ్చే జన్మకు అక్కరకు వచ్చేందుకు !- యింకో జన్మ ఎత్తేందుకు ఓపిక ఉందా అంటే - చేసుకోవాలి !- ఆ ఒక్కజన్మా ఎత్తకపోతే వెనకటి జన్మల తపసంతా,- వ్యర్థంరా నాన్నా!- మరి.- యిప్పుడు చేస్తుందేమ టావా - ముందుకు అక్కరకువచ్చే, సాధన !- వాడికి.- విసుగెత్తేంతవరకూ,- సన్నిధిలో కూలబడి ఉండి, పేరు పేరునా పిలవడం.

నాకు విసుగెత్తకముందే,- వారికి వేడుకలకు వేళకావడం- ఆ వేడుకేమని అడగవేం- సంజ ముదిరితే వారిక్కడ ఉండరు : మరెక్కడ !- అందరికీ తెలిసిందేగా,- ఆ దక్ష రామంలో,- ఒక్క సానిపాపకూ,- కునుకు రానీకుండా కులికి,- మళ్ళీ తెలతెలవారేసరికి నాపాల బడతారు : నీకు యింతవరకూ ఆ వైనం దెలిసినట్టులేదు ! పోయి చూచిరా:- వాడు,- అలా ఉల్లాసంగా ఉన్న తరుణంలో మనకంట పడతాడా అంటావా ?- ఎవరి కోసం ! చిట్టి వంతులు మనిషంటే శివుడెదురు రాడూ ?-యిది మాకూ మాకూ ఉన్న ఖరారులే—

ఆ-యింతకుముందు చెప్పుకుపోతూంటిని చూడు,- మనకు వచ్చే జన్మ ఖాయం అని?' అదేమిటని ?- మానస సరస్సులో రాజహంస !- అది రూఢి !- ఎలాగంటావా ?- నాకు పదేళ్ళు వచ్చినప్పుడు,- పాతికేళ్ళ వాణ్ణంత ఉండేవాణ్ణి-ఊళ్ళోవాళ్ళు అది. పెంపకం తీరనుకునేవారు ! వెనుకటికి ఎవరో అన్నట్టు.- 'వెన్న దిన్న గొల్లవాడు బలిశాడా,- పప్పు అన్నం తిన్న బ్రాహ్మడు బలిశాడా ! అ పిల్లనగ్రోవివాడు - తనకన్న ఘనుడు లేడనుకున్నాడు - ఎదగలేదు : యింకా కావాలి.కా కావాలి అన్న ఆబమీద ఉన్న బ్రాహ్మణుడు.- అంతకంత అవుతూనే ఉన్నాడు : మనమూ అంతే !—

ఆ ప్పుడే అంత పొంకంగా, నేవళంగా ఉన్న బాలుణ్ణి, పెళ్ళి చూపులకని,-ఓ పెద్ద మనిషి వచ్చాడు-వాడి వంశము పెళ్ళీడు కొచ్చిన ఆడపిల్లలతో వర్ధిల్లా-వారిల్లు బాల పాపలతో కిటకిటలాడా !—మావాళ్ళ ఆస్తి పాస్తు లింతా అని,-వాకబుచేసి,-లాంఛనానికి నన్ను చూడాలంటూ వచ్చాడు : మా నాన్న నోరాచనివాడులే !-ఆ వచ్చిన గృహస్థు యింకా ఆసన శుద్ధిగా కూర్చోకముందే- ఏమండీ,-మీ చిరంజీవి జబ్బపుష్టిఉన్న మనిషేనా-యీ యింటికొచ్చే పిల్లకు అది, అతి ముఖ్యం ! మా చిట్టి తండ్రి, కూచుంటే.- స్వశక్తిమీద లేచే స్థితిలో యిప్పుడే లేడు ! యిల్లా లొకత్రై వస్తున్న వంబరం వచ్చి మీద పడ్డవా,-యిక మనతరం కాదు : ఆ వచ్చే పిల్లే ఊతం కావాలి : మాకు కను ముక్కు తీరుతో నిమిత్తం లేదు ; యిందుకు తూగితే చాలను ; ముందుగా మనింపు వేసుకుంటే మంచిది...యిలా అంటూండగా, నేను మందగమనంతో అక్కడికి రావడం.- అదుగో, మా రాజహంస ! అని మా నాయన అనడం : ఆ వచ్చిన పెద్ద మనిషి మన ఆకార వైభవం జూసి,-గుటక్క తిప్పుకోలేక పోవడం : ఆపై ఒకరిని చూసి ఒకరు నవ్వుకోడం !-మా నాన్న మరీ ఒంటిరెక్క మనిషిలే-ఉఫ్‌మంటే నూరామడ ఎగిరేట్టు ఉండేవాడు : ఆయన దగ్గరకొస్తే - ఏం ముణుగుతుందో అని, పత్తువకొద్దీ గాలిపీల్చే వాడిని కాను :

నాకు ఆవాళ ఎందుకో-అలవాటు లేనిది- కోపం వచ్చింది : ఆ పదార్థం ఆటూ ఒకటి ఉన్నదని అసలు మనం అప్పటికి ఎరుగం : పైగా,-రాజహంసంటే ఎక్కడ ఉంటుందో, ఎలా ఉంటుందో తెలియదు; "ఏం నాన్నా ఎక్కడుంటాయి" అన్నాం ! అవి ఎక్కడుంటే నీకేంగాని, వాటి మానాన వాటిని అలా బతుకనీయరా నాన్నా!- మన గాలి సోకి పుంజుకుంటే,-వాటికి ఆ మడుగు చాలదు :" అన్నారు వారు : నేనంటే ఆయనకు నవ్వులాట కాదు ! మాటకు ముందు నవ్వడం ఆయన నైజం ! మనలోనూ

ఆ పాలు ఓ పిసరు ఉందనుకో!-సరే చూశా అనుకున్నాం.-వెళ్ళాం, చూశాం!-ఎల్లా వెళ్ళగలిగావని అడగకు,-ఆ రభస తలచుకునేందుకు ఓపికలేదు; అరే అబ్బాయ్ బ్రతుకంటే అదిరా!-మన వచ్చే జన్మ అదిరా!-

అక్కడ మనకు ఓ తలకు మాసిన వాడితో తగులాటమైంది: వాడు మనవాడే,-మన తెలుగువాడే?-మా రన్ననీ! నాకు తగిన వాడొక్కడే! అది కృష్ణ - యిది గోదావరి దారిలో తగిలినాడు: ఎక్కడి కంటే ఎక్కడికి కనుకున్నాం!-అక్కడ జేరుకున్నాం: ముప్పొద్దులున్నాం! నా మాటకు వాడు తథాస్తని నాడురా! అసీ వాడనీనట్లు లేదురా-హిమవన్నగమే నినదించినదిరా!- ఆ స్వామే పలికినట్లుందిరా!- "ఒరే అన్నా నీ కోరిక ఏమిరా?" అన్నాను. "కోరికలన్నీ కొడుక్కప్పగించి వచ్చానురా!"-అన్నాడు: వాడి పేరేమిటన్నాను-అది మన సీమలోనే ఉంటుందిలే యీ యెగువకు ప్రాకదన్నాడు: మనిషంటే-వాడే మనిషి!-తిరిగి తిరిగి కాశీ జేరుకున్నాం-అంతే, -మళ్ళీ కనబడలేదు-కాని,-వాడి జన్మంతా కళ్ళలో మెదులుతూనే ఉంటాడు-ఈనా డెందుకో,- మరీ కళ్ళముందు మసలుతూన్నాడు: అదేమిటో,-విన్ను జూస్తే వాడిని జూసినట్టుంది-ఏమిటిది?

అదే!- నేను ఆ మారన్న కొడుకునే!-

"ఏ మారన్న!"

"కోరికలన్నీ కొడుక్కి విడిచిపెట్టి-కృష్ణా తీరానికి,-దూరమైన మారన్న-"

శ్రీనాధుడు చిట్టి పంతులకు తన కథ, తన తండ్రి వృత్తాంతము కథలాగా చెప్పినాడు: పంతులు ఊకొట్టినాడు: అంతా విని,-ఊహూ అని,-

అయితే నీ విక్కడికి ఎందుకు వచ్చినట్టు,-

మరెక్కడికీ పోలేక!-

రాజదర్శనం కావాలా!

అక్కర లేదనను కాని,-ప్రస్తుతం అవసరంలేదు:

"వీరభద్రయ్య కవిత్వమంటే చెవికోసుకుంటాడురా!- అందులో కొండవీటినుంచి వచ్చావంటే ఏను గెక్కించడూ - నీవు పోనక్కరలేదు: వర్తమానమంపితే వచ్చి సందిట వేసికుని పోతాడు-"

"వద్దంటినిగా-"

"పోనిలేకాని, — రాజులంటే మొగం మొత్తి పోయిందేమో పాపం-మన వాడే,-అంటే మన మతంవాడే,-అన్నయ మంత్రి - బెండకాయవంటి బ్రాహ్మడు: ముదురెక్కిన కొద్దీ,-నునుపు తేలుతున్నాడు: బోసినోటితో తాంబూల చర్వణం చేస్తాడు: మనక చూపుతో, అలా చేయి అడ్డం పెట్టుకుని,-సభలో చామరంపట్టే పిల్ల దాన్ని ఒక్క పర్యాయం పరకాయిస్తాడు; మనసులో భోగి, వర్తనలో విరాగి,-దర్పమంత దయాదాక్షిణ్యములున్నవాడు: మంచి మాటకారి-ఆయనతోమాట కలిపావో మరి వదలవు; నగరంలో ఉంటే,-మన కెదురమే వాడే; ఆ భీమన్నను సేవించుకో బోయినాడు: పోతే ఒకరి నొకరు వదలరు: మనలో మాట,- నీవూ పోయిరా రాదూ!-

అదే అనుకుంటున్నాను:

తిరాపోయి,-యకాయకిని ఆ అన్నయ్య కంటపడ్డావో, సంజపడ్డదో విన్ను గడప కదల నియ్యడు: ఏదో అదనీ యిదనీ కథాకమామీషూ చెపుతూ కట్టి పడేస్తాడు: సంజెపడిన తరువాతనే అక్కడ సంబరం అంతా! లోకానుభవం విషయంలో నేను నీకు చెప్పేదేమిటిగాని,-సుఖంగా వెళ్ళి!-పాలకీ తెప్పించనా?-

అక్కరలేదు;-

అక్కర లేదంటావనే అంత ఆప్యాయనంగా అడిగినాను: చిట్టి పంతులకు పాలక్కి కావాలంటే, - విన్న బోయీలు ప్రాణభీతితో, - మహారాజు వస్నధిలో వ్రాలి మనవి చేసుకోవడం,-

వారు, వాళ్ళకు అభయమిచ్చి, మన వినియోగానికి రథ గజాదులను పంపించడమూ జరుగుతుంది: అవి మనకెందుకులే-నీ ఓపికనే పోయిరా!- తిరిగి వచ్చినాక,-నా కోసం ఎక్కడా వెదక నక్కరలేదు: ఉంటే గోదావరిలో లేదా,- యీ గుడిలో!.' నెలవిచ్చి పంపినాడు చిట్టి పంతులు-

—సంజె పడకముందే గ్రామ పరిసరాలకు జేరుకున్నాడు శ్రీనాధుడు: అక్కడ కొలను:కొలను ప్రక్కన వకుళ వృక్షములు, ఆ నీడలో విశ్రమించాడు: దారిని పొయ్యేవారు పలుకరించారు. ఊరువారు అరుగింపుకు పిలిచారు. అన్నయ్య గారి సన్నిధానవర్తి ఒక శ్రోత్రియుడు,- ఎవరో పరదేశి బ్రాహ్మణుడు వచ్చి నాడని విని,-వచ్చి — గోష్ఠికి రమ్మని ఆహ్వానించాడు: అప్పటికి తప్పించుకున్నాడు:

ఊరికి కొండ గుర్తులు రెండే:
భీమ నాధుని ఆలయ గోపురమొకటి
స్వామివారి క్రీడావన మొకటి—
ఆవనానికి సరసను భీమేశ్వరుని
సానివాడ:
అటు, దారి ఎటో-ఎవరినీ అడుగ
నక్కరలేదు

మనసుకు సూటిగా పోయి,- మమతతో మలుపు తిరిగితే,- తలవాకిట కాపున్న తరుణి కంటికి తగిలితే,- అది,- అదేకదా,-

అక్కడ నర సంచారము లేదు:

గ్రామంలో వారు ఆ చాయలకు పోవరా,-

వారు-వీరిని ఆదరించరా?-

తెలుసు కోవలె-

ఊరు మాటు మణిగే ప్రొద్దు కాదది-

ఏ యింటి కాయిల్లు కలకలలాడు తూనే

ఉన్నవి; ఏ యింటి కా యిల్లు గానమాడుతూనే ఉన్నవి-

ఎదుట కొచ్చినవారు లేరు—

పలుకరించినవారు-లేనేలేరు, లేక - పరుసమున ఉన్న బాలలే లేరా?- వున్నవారు,-పలుకరించే స్థితిలో లేరా?-

రాజ భవనమేమో అన్నంత ముచ్చట వేసే భవనం కనిపించింది: అక్కడ పవళింప మనసైంది - ఎదుర తనకు తెలియకుండానే వచ్చింది-

వచ్చి నంతలో,- తనంత తానే మెలకువ వచ్చింది: బడలిక తీరింది-వున్నట్టుండి - తాంబూలము మనసైంది-

అలవాటు మేరకు కలయ జూసినాడు.

ఎవరో ఒక ప్రౌఢ, ఎదుటికి వచ్చినది—

ఎవరు వారన్నాడు:

ఎవరు-వీరు,-

'కదలి నడచి వచ్చి-, బడలి పరుండి
పిలవ లేక పోయినారా?-'
'పిలిచేతీరు తెలియక-'
ఏ వరసనైనా పలికేముగా-తాము మాంచి నిదురలో ఉండగా,- మేము ఆలయము నుంచి తిరిగి వస్తూ కనులు పావనము చేసి కొన్నాము: బడలిక గురుతించి నాము; పలుకరించ లేదు: జామాయె వన్నీరు పలుకరించి నాము— యిప్పటికి నేద దీరి నారు: అనుమతించిన దేవర సేవ సేవించుకునేము-'





అన్నంతలో,- యిరువురు బాలలు మెరపులవలె వచ్చి- కైదండ లిచ్చి,- లోనికిపోయి,- పాదశోధక స్నానాన తడివి దీర్చి,- కట్టవస్త్రము లిచ్చి కలపము లలంది,- పొగడ దండలు వేసి,- పుష్పొడి జల్లి,- తీయ తేనియ, కదళీ ఖర్జూరములు ఆరగింపజేసి,- కప్పుర విడె మిచ్చి, కైమోడ్పులిచ్చి,- మరు నికి పరవమ్మొసగిన వాడా,- మా కల మేలినస్వామీ: యీ రూపానవచ్చి మా కన్నెను మెచ్చేవా?- అని పలికి- అయ్యా,- మా మంజరి మక్కువ నీకే దక్కినదయ్యా:- అంటూ,- ఒక సింగారి చేయందుకొని,- వరసను నిలిపింది:

'అయ్యా: కల పడుగము: గుణ మనుగము: అల్లినాడు,- ఆలయంలో అయ్యవారు- నడి రేయికి నడిరేయి -మా కన్నెల చేకొందునని వర మిచ్చినారు: స్వామివారు విహరించే సీమకదా, అని.-సంజె పడంగనే గ్రామంలో వారు యీ చాయలకురారు:

వారు దయచేసేరనే అను దినమూ నిరీక్షించేము: వారూ,- ఏదో రూపానవమ్మల్ని యింత వరకూ కటాక్షించుతూ నే వున్నారు:

అంటే - యిలాగే అనుకోండి:-

నడిరేయి మించకుండా.- యీ నాడు వారు మీరై దర్శనమిచ్చినారు; మేము ధన్యుల మైనాము: యిక తాము సెల వీయండి-' అన్నదాయెను :

అప్పుడు. - అతడనినాడు కదా. -

"మీరు చేసిన సపర్య స్వామి కర్పితము:

నేను కృష్ణా తీరమువాడను : మీ గానా భినయ చాతురి.-మీ తత్పరత, మాసీమలో.- పరమ నైష్ఠికులే ప్రశంసించేరు :

పరమ శివుడు.- గిరి కన్యను చేబట్టిన కళ్యాణ గాథ,- మీ రభినయించగా,- సంద ర్శించవలె ననేది - యింతవరకు తీరని కోరికగానే నిలిచిపోయినది-"

"అదొక్కటే తమకు తీరని కోరికా?-"

"మరొక్కటి ఉన్నది : అది వారు తీర్చ వలసినదే-"

"మా స్వామివారు భక్త సులభులు కదయ్యా !- మన సెరిగి వర్తించేరు : మన సుల నర్తించేరు : మీకు మేలౌనులే.- గిరిజా కళ్యాణము తిలకించేరా ?-"

"యీ జామునా ?-"

"ఆ వైభవము నిత్య కళ్యాణము కదయ్యా !-"

స్వామివారి కేళీవనంలో,- కనక వేదిక మీద,- భీమనాధుడూ మాణిక్యాంబా,-పూవు లల్లిన రూపముల కొలువుదీరంగా,- వీణెలు మీటే చేడియ లారుగురు.- వేణువు నూదే వారు ముగ్గురు.- కనక తప్పెటలవారు నలు గురు.- తాళ మందుకున్నవా రిద్దరు, - శంఖము పూరించే దొక్కతె.- పాటల బాలలు పదుగురు,- నాట్య సానులు పది జతలు.- సాయముగా,- గుములు గుములు-

వీణలు కీర్తించి శంఖము మ్రోగినది-

వేణువులు క్రీడించి,- లయమూన మందియగా,- తాళము తమకించగా,- మర్ద ళములు గంగాఝురవిస్ఫాణముగా - గజ్జెల కలరవము క్రమ్ముకొనంగా,- కనక వేదిక మీద,- మల్లెలు విరజాజులు రాసులై.- అది కైలాస మైనది :

దేవీ దేవరను - ప్రసన్నుల జేసికొని ప్రస్తుతించి.- "మీ పరిణయ గాథను మే మభినయించే మిదె.- మాకు నిత్య-దీవెన మేర్పడగా !" అని పలికి - కోలాహలము సేయంగా.-

ఆ రవళిలో,- చెలిమికత్తెలచేత బొనని పించుకుని.- కదలిపోయే నగరాజకుమారిని మదను డడ్డగించి,- హిమవంతుని కూతు రివే,- నీవై వరుని వేడ బోవలెనా,- ముగు దల అయ్యెనో వానిని నీ చరణ దాసునిగా సేయవా అని బింకాలు పలుకంగా.- ఆ తల్లి హిత బోధ చేయంగా.- వాడు లెక్క సేయక.- సదా శివుణ్ణి చెనకి,- రూపుమాసి పోవడం :

విరులన్ నిను పూజ సేయగా

విరిగా నిన్నొక గేస్తు సేయగా.

దొరకొన్న రసాధి నాథు, చి

చ్చర కంటన్ పరిమార్తువా ప్రభూ !

అని రతిదేవి వాపోయి.- మీ కళ్యాణము లోక కళ్యాణమున కౌను : "మరుదేవుని రూపున వర్తిలగా,- రతి సౌభాగ్యము రక్ష సేయవా !" అని వేడుకొనంగా.- నగరాజ తనయ,- తనదో మనవిగా.- మదనుడు

భంగపడి అంబా అని ఆక్రోశించినాడు : నా మేనల్లునికి మరల రూపీయమని,- యిది నాకు వర మౌనని,- పలుకంగా,- స్వామి కనుల ఎదుట నిలచిన కన్నెమాట కాదనక - మదనుణ్ని బ్రతికించడం,- వాడే ఆనాటి నుండే స్వామివారి ఆజ్ఞమేరకు, దక్షపురి సాని కూతుళ్ళకు చేదోడై,- మెలగుతూం డడం - నా రాడగా పాడగా,- తిలకించిన వాడై,- "ఆహా! నీదయ్యా వైభవము !- విన్న నేనూ నాకు చేతనైన తీరున కొని యాడే ననుమతించవయ్యా !- అని.- దీక్షగా,- ఆ వనములోనే నిలిచి,- కావ్యము నిర్మించినాడు :

కావ్యము రచన సేయడమైనదో లేదో అన్నయ్య మంత్రి వెదకికొనుచూ వచ్చి నాడు : బంధుత్వము వరుస ద్రిప్పినాడు : యీ సుకృతములో లవలేశము నాకు దయ సేయవా !" అనినాడు ; "సాటి బ్రాహ్మ ణుడు చేజాచినపుడు కాదనను : మా తాత నన్ను అడుగ లేదు. ఆ ఋణ మిలా తీర్చు కుంటాను !" అని మనవి చేసినాడు శ్రీనా థుడు :

నగరం జేరుకున్నారు : చిట్టి పంతులకు మును ముందు వినిపించి.- సన్నిధిలో ఉంచాడు : చిట్టి పంతులు,- అన్నయ కొక తులసి దళ మిచ్చి,- గ్రంథ మిచ్చి,- "అన్నయ మంత్రులవారు,-యింతకాలమూ పరువుగా కాలక్షేపము చేసి, యీనాటికి మీరూ,- మీ దైవమూ వీని పాల బడినారు : అంతవానినే అర్ధరాత్రివేళ దొంగత్రోవలు త్రొక్కించినాడు- మిమ్మల్ని వదిలేనా,- నవమన్మథుణ్ని జేసేనేమో అనినాము రుంపు:- కానీయరా, నాన్నా యీ ముసలి రసికుని

రచయితలకు మనవి

"జ్యోతి"కి రచనలు పంపేవారు మేనే జింగ్ ఎడిటర్, జ్యోతి, ఇల స్ట్రేటెడ్ మంత్లీ, బకింగ్‌హామ్‌పేట పోస్టు, విజయ వాడ - 2 అనే చిరునామాకు పంపాలి.

తమ రచనలు నిరాకరింపబడిన పక్షంలో త్రిప్పి పంపగోరే వారు రచనలతోపాటే తగి నన్ని తపాలా బిళ్ళలు జతచేసి పంపగోరు తున్నాము. రచన పంపిన కొన్నాళ్ళకి తపాలా బిళ్ళలు పంపి త్రిప్పి పంపవలసిం దని అడిగితే ఇబ్బంది అని రచయితలు గుర్తించ ప్రార్థన.

కథ లయితే "జ్యోతి" సైజులో పది పేజీలకు మించకుండా, వ్యాసాలయితే నాలు గయిదు పేజీలకు మించకుండా, గేయాలు, పద్యాలయితే ఒకటి రెండు పేజీలకు మించ కుండా పంపగోరుతాము.

ఈ నిబంధనలను, ముఖ్యంగా చివరి దాన్ని పాటించి రచయితలు మాతో సహక రిస్తారని ఆశిస్తున్నాము.

మేనేజింగ్ ఎడిటర్,
జ్యోతి

మీద నసిగా నీ కసి దీర్చుకో,- నే నలా యీదులాడ బోమేను ! తిరిగి రాగనే.- అవతారిక,- వినిపించేవుగాని-అంటూ చిట్టి పంతులు రెక్కలు కట్టుకున్నట్టు కదలిపోయి నాడు : చూడగా చూడగా.- మనిషి కదలి నట్లు లేదు-మబ్బు కదలినట్లున్నది గాని అడుగుతీసి అడుగువేసినట్లు లేదు మెరుపు దూసుకున్న వైఖరి కాని,-కనుల ముందున్న వాడు,- మాటలోనే మాయమైనట్లని పించింది-

అదేమో,- అప్పుడు తెలియలేదు-

అసుర సంజె వేళకు తెలియవచ్చినది-

పవలెల్ల,- నదిలో యీదులాడి,- సంజ వాలే తరుణాన చిట్టి వంతులు,- రాజహంస అయినాడట !- అహో !-

-ఆలయములో,- అర్చనవేళ, ఆరతి వెలుగులో,- ఆ ధూపములో,- కప్పురము వంటి హంస,- శ్రీనాధుని కనులలో కలయ దిరిగినది- తానప్పుడనుకొనినాడు : "చిట్టి వంతులూ, నీ దారి నీవు చూసుకున్నావు; నన్నరికట్టినావు; నీవు తిరిగి రానిదే నేను కదలరాదని కట్టడి - నీవు రావు !- నేను కదలను - యీ జన్మ కింతే,- నీవున్నచోట నిలిచి,- నీ సేవలు,- నే సందించేనులే-

స్వామి వారాలకించంగా,- అవతారిక — భాగము అన్నయ్య మంత్రి. తానొక్కడే విన్నాడు; విని యిలా అన్నాడు.

'చిట్టి వంతులు దీవించి నట్టే జరిగినది. యీ ముదుసలికి వాక్చందనచర్చ జేసి,- రసికుని జేసినావు; దానికేమిగాని,- 'పంచారామములందు పల్వెల పురిన్ ప్రౌఢేందు బింబాననల్,-' అని ఉగ్గడించడం,- అంత లోవంకాదు కాని,-'

'— యిందులో కాని పనేమీ మీరు చేయలేదు-మీ ప్రౌఢాంగనలూ చేయ లేదు. అన్నయ్యగారూ మీరు పరమ రసికులని,- నేను త్రైవారము చేయలేదు-చేసినా చెల్లదు- చెల్లించుకునే వయసు కాదు; పద్యములువిన్న ఏ మగవాడూ తన యిల్లాలి మీద కన్నె మనడు; తాతగారు యీ వయసున కుప్పి గంతులు వేయ నారంభించారని రగడ సేయరు—


దక్షారామము చేరుకున్నాను—ఆ వైభవములో,- మరల నాకవితకు, చైతన్యము వచ్చినది- నా పలుకులు మీకు గిలిగింతలు కావు సదాశివుని దీవెనలమ్మేను!

చనవు చేసినాను; మీ మనసుకు ముదిమి తప్పించినాను- యిది చిట్టి వంతులు చలువ; కేవలమిది నా కవిత కాదు ఆ రాజహంస మీటిన కనక వీణ! ●

● పెద్దవాళ్లని చూసి అనుకరించే గుణం పిల్లలకి పుట్టుకతోనే వస్తుంది. అందుకే మంచి అలవాట్లు నేర్పుదామని మనమెంత ప్రయత్నించినా, వాళ్ల కన్నీ చెడ్డ అలవాట్లే వస్తాయి.

● భార్యల చెప్పుచేతల్లో వుంటూ ఆ సంగతి చెప్పుకోడానికి సిగ్గుపడే భర్తల్ని సులభంగా కనిపెట్టవచ్చు. సాధారణంగా వాళ్లు కంచాలు కడుగుతూ ఈలపాట పాడుతూవుంటారు.

మాయ్యకి మరోపేరు



శివరాజు సుబ్బులక్ష్మి

రంగారావుకి తండ్రి దగ్గరనుంచి వచ్చిన తంతి చూడగానే కాళ్ళు గొంచి దడ వచ్చినంత పని అయింది. నెమ్మదిగా వంట గదిలోకి చేరాడు.

"చూడు రాజ్యం! నాన్న దగ్గరనుంచి టెలిగ్రాము వచ్చింది. మా అమ్మ, చెల్లెలు వస్తున్నారట. ఈ పూట స్టేషనుకు వెళ్ళాలి" అని నీళ్ళు నములుతూ భార్యకి చెప్పాడు.

ఆ మాట వినగానే తరుగుతున్న వంకాయను కింద పడేసి తెల్లబోయి మాట లేకుండా రంగారావు మొహంలోకి చూస్తూ వుండిపోయింది రాజ్యం.


"నా మాటేమిటి? తొందరగా ఏదయినా ఆలోచించు. నాకేం తట్టడంలేదు." అంటూ చిరాగ్గా అటూ ఇటూ తిరుగుతున్నాడు.

"పోనీ, నేనీ పూట మావాళ్ళ వూరికి బయలుదేరనా?"

"పూటా? అంత గడువే వుంటే నిన్ను సలహా అడగాలా? ఇంకో గంటలో వాళ్లు రానే వస్తారు. ఏం చెయ్యడానికీ పాలుపోవడం లేదు." అంటూ కిటికీ వూచల్లో మొహం పెట్టుకుని ఆలోచనల్ని రోడ్డులో వెతుకుతున్నాడు రంగారావు.

"వస్తే రానివ్వండి. నేనేం తప్పు చేశాను? మీ దగ్గరేగా వుంటా? మీరు మాత్రం వాళ్ళు రాగానే వాళ్ళతో సమేకం అవకపోతే చాలు ఏం చేస్తారో చూస్తాను." అని పైకి అన్నా భయంతో కాళ్లు, చేతులు చెమ్మగిల్లాయి రాజ్యానికి.

ఇంతలో మెట్లకింద ఒక కంఠం "అబ్బాయి రంగారావు." అని గావుకేక పెట్టడం వినపడి, చైతన్యం తప్పి కింద చతికిల పడ్డాడు రంగారావు. "వో పని చేస్తే? మీకు వంట్లో బాగా లేదు అని చెపుతాను మీరు పడుకోండి." రాజ్యం సలహా పూర్తి కాకుండానే తలుపులు దడదడలాడుతున్నాయి. రంగారావు మంచం ఎక్కి ముసుగుపెట్టాడు. రాజ్యం తల్లో పువ్వులదండ తీసి సొరుగులో పడేసి, కొత్తచీర గబగబా కట్టుకునే లోపల తలుపులు దడ తగ్గి పెద్ద శబ్దంతో, పిట్టగోడమీదకి వరిగాయి అత్తగారు ఎకాయెకి రాజ్యం వున్నచోటుకివచ్చి, "హయ్యో, నువ్వు ఇక్కడే వున్నావా" అంటూ వక్కపురము వురిమి, "వాడేడీ" అంటూ పక్కగదిలోకి వెళ్ళింది. అదబడుచు నాగరత్నం వాదినగార్ని పరీక్షగా చూస్తూ. "నువ్వు ఎప్పుడొచ్చావు? నిన్న తీసుకురానని వ్రాశాడుగా?" అంటూ మూతి తిప్పుతూ తల్లి వున్నచోటికి వెళ్ళింది.



పక్కగదిలో కాంతమ్మగారు అంటోంది: "మాకు జరిగిన అవమానం ఎలా మరవగలిగావు? ఏ మొహమెట్టుకుని దాన్ని గడప తొక్కనిచ్చావంట; హు. నిన్ననాల్సిన పని లేదులే? మీ నాన్నకి ఇంగితం వుంటే ఇంతంత మాతు కాలు జరిగేవేకావు," అంటూ రంగారావు కప్పుకున్న ముసుగు, పక్క విసురున తీసి "ఏమిటి జబ్బు?" అంటూ వళ్లు అంతా తడిమింది.

అప్పటికే భయంతో వళ్ళు అంతా నీరు కమ్మినట్టు వుంది, రంగారావుకు. వీళ్ళు ఇప్పుడు ఎందుకు వచ్చినట్టు? తండ్రికి ఎవరయినా తనకి తెలియకుండా వుత్తరం వ్రాశారా? ఒకవేళ అల్లా జరిగితే ఆయనే వస్తాడు కాని, వీళ్ళ ఇద్దరికీ రైలు ఖర్చులు పెట్టి పంపేరకం కాదని కొంత ధైర్యం తెచ్చుకున్నాడు.

"హయ్యో, వళ్ళు ఇంత చల్లగా వుందేంరా? ఎన్ని లంఖణాలు ఇవాళ్టికి? అయినా పక్కకార్డు ముక్క వ్రాయాలని దానికైనా తోచలా? మేము బతికే వున్నాంగా. ఇప్పుడైనా అర్థమయిందా? ఎర్రగా, బుర్రగా, వుందని మాకు చెప్పకుండా మళ్ళీ దాన్ని తెచ్చుకున్నావు. దీని పిన్నమ్మ సంగతి రాత్రి రైల్లో వకాయన చెపితే, మాకు తలకొట్టేసినట్టు అయిందనుకో" కాంతమ్మ ముక్కు తుడుచుకుంటూ విశాలంగా పైకి జరిగి కూర్చుంది.

కూరవాసనకు తట్టుకోలేక నాగరత్నానికి నోరు వూరుతోంది. నిన్ననగా తిన్న తిండి, పైగా తండ్రి ఎప్పుడూ వుడకపెట్టిన కూరలు తప్ప వండనివ్వడు. తల్లి అందులో ఇంకా పొదుపుచేసి పోపులేకుండా పొడికారంతో సరిపెట్టి తబ్బు చేస్తుందాయె. వాళ్ళ ఇంటికి బంధువులు వచ్చినా పక్కవూళ్ళో భోంచేసి మరీ వస్తారు. తండ్రి ఎవరింటికీ వెళ్ళడూ, ఎవర్నీ వెళ్ళేందుకు వప్పుకునేరకం కాదు. ఇప్పుడైనా తన పెళ్ళి తిరపతిలో చేస్తున్నారు కనక, ఇంతకీ అమ్మ గోలపెట్టిందని పట్నం రానిచ్చాడు "కూర మాడువాసన వస్తూన్నట్టుంది, చూడమను. ఆ గుడ్డలతో వుడకేస్తుంది, నేను తిననని చెప్పు," అంటూ గోళ్ళతో తల దువ్వుకుంటూ కాంతమ్మ, నాగరత్నానికి చెప్పింది.

వంటింట్లో సామాన్లన్నీ మూతలుతీసి నూనె వంకాయని చూడగానే చేతిలోకి తీసుకోబోయి, వేడికి కిందవదలి, మళ్ళీ దాన్ని గిన్నెలో వేసింది నాగరత్నం వడ్డన చేసే రాజ్యం "అదేమిటి కింద పడిందాన్ని మళ్ళీ అందులో వేస్తున్నావు" అంది.

పళ్ళెంలోకి తీసుకుని తల్లిదగ్గరకు వెడుతూ, "మహ చెప్పావులే. ఎవరెరగరూ మీవాళ్ళిళ్ళల్లో సుబ్బరం. అయినా సిగ్గులేదు. వాడిని వెర్రివాడినిచేసి వచ్చి కూర్చుంది. నాన్నకి తెలిస్తే వదిలిపోతుంది ఈ బడాయి." అంటూ వదినగారి మీద దండకం చదువుతూ వోమూల వున్న ట్రంకు పెట్టిమీద కూలబడింది నాగరత్నం

"ఏమిటే తింటున్నావు ఇల్లారా చూస్తాను." అంటూ కూతురు చేతిలో పళ్ళెం అందుకుంది కాంతమ్మ. రంగారావుకి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. తనెంతో మనసుపడి తెచ్చి వంకాయలు తెచ్చుకుంటే, తనకి దక్కనిచ్చేటట్టులేరు, పైగా తన తెలివితక్కువ కొద్ది వంట్లో బాగా లేదని పడుకున్నాడు. తన్ను తల్లి మళ్ళీ వారందాకా చారునీళ్ళు తప్ప మరొకటి ముట్టుకోనివ్వదని గుర్తుకి రాగానే, ఆకలి మరీ ఎక్కువయింది. పళ్ళెంలో వంకాయల్లోంచి నూనె కారుతుంటే ఆ వాసనకి తట్టుకోలేక, "ఈ పూటకి మడి అఖర్లేదని చెప్పు. రేపు ఎలాగా నేనే మడిగా చేసుకుంటా"నంటూ సమాధానపడింది, కాంతమ్మ.

తల్లీ, చెల్లెలూ నీళ్ళగదివేపు వెళ్ళడం చూసి రంగారావు నెమ్మదిగావంటింట్లోకివచ్చి "రాజ్యం నాకు వడ్డించు తొందరగా" అని పీటమీద కూలబడ్డాడు. ఆత్రంగా వంకాయ కలుపుకుంటూంతగానే నాగరత్నం తల్లిని గావుకేక పెట్టింది. వళ్ళయినా తుడుచుకో కుండా చీర సగం చుట్టుకువచ్చి పడింది కాంతమ్మ. "నీక్షేం పోయేకాలమే లంఖణాల వాడికి అడ్డమయినవీ పెడతారా?" అంటూ కంచంలో కలుపుకున్నవి తీసేసి చారు గిన్నె ముందుకు లాక్కు వడ్డించింది. రంగారావు జాలిగా రాజ్యంకేసి చూశాడు. వచ్చే నవ్వుని ఆపుకుంటూ రాజ్యం పక్కకి తిరిగింది.

"అయినా సంసారి లక్షణాలు ఎక్కడైనా వున్నాయా అంట? ఈ కూరకి ఇంతనూనె పోసుకుంటారా? వాడి సంపాదనం అంతా ఇల్లా తగలేసేందుకు వచ్చింది, మళ్ళీ మహాతల్లి" అంటూ వో పక్కగా చతికిలపడి పమిట కొంగు ముందుకు లాక్కుని వేరే తీసిన అన్నం కంచం, ముందుకు జరుపుకుని మూలుగుతూ, "వడ్డించు," అని పురమాయించింది కోడలికి, కాంతమ్మ. "నాక్కూడా వడ్డించు, బట్టకట్టుకొస్తా" నంటూ ఇల్లంతా నీళ్లు వోడుస్తూ తడి బట్టతో ముందు గదిలోకి వెళ్ళింది నాగరత్నం. "ఆ కూరపళ్ళెం ఇటు తొయ్యి" అంటూ అడ్డంపడి అందుకుంది కాంతమ్మ. తల్లివి స్తరికేసి చూసి వుసూరుమంటూ నాగరత్నం తనూ మొదలు పెట్టింది. కూరపళ్ళెం ఖాళీగా వుండడంతో కొబ్బరి పచ్చడి రాచ్చిప్ప దగ్గరకి తీసుకుంది. ఇద్దరూ తిని బ్రేవుమంటూ లేవలేకండా ఆయాసపడుతూ లేచి వెళ్ళారు.

"మంచంకింద వున్న ట్రంకు బయటకి లాగింది నాగరత్నం. "అది ఎందుకే తీస్తావు! మీ వదినపెట్టి" అని నసుగుతూ రంగారావు అన్నాడు.



పడుకున్న కాంతమ్మ లేచి కూర్చుని. "కొత్తగా కొన్నావేమిట్రా" అని కొడుకుని అడిగింది కాంతమ్మ.

"వాళ్ళ పూరునించి తెచ్చుకుంది," అని ముక్తసరిగా జవాబిచ్చాడు.

తాళాలు పెట్టిమీదే వుండటంతో నాగరత్నానికి మరీ సంతోషంవచ్చి. ఆ తాళం ఈ తాళంపెట్టి, ఎలాగో పెట్టితెరచింది. "ఇవన్నీ అవిడవే? ఎన్నిచీరెలు వున్నాయో చూడవే" అంటూ ఏడుపు మొహంపెట్టి తల్లికేసి చూసింది.

"మీ అన్న సంపాయిస్తున్నాడుగా? ఎన్నేనా కొంటాడు. కన్నతల్లికీ; చెల్లెలికి కొనాలంటే కష్టంగాని, అవిడకి కొనక పోతే వురెట్టదూ?" అంటూ కొడుకునీ, కోడల్నీ కలిపి సాధించటం మొదలు పెట్టింది.

"నువ్వు అలా తినుకుంటే నేను ఏమి చెప్పనూ? నా కొచ్చేది చాలకపోతే, వాళ్ళ నాన్నకి వ్రాసి తెప్పిస్తోంది. అందుకు వచ్చేటప్పుడే, అమ్మాయిని తీసుకొచ్చి ఇవన్నీ కొనిపెట్టి వెళ్ళాడు వాళ్ళనాన్న." అంటూ బయటపెట్టాడు రాజ్యాన్ని తీసుకువచ్చిన సంగతి.

"అవును నాయనా! వాళ్ళకి నువ్వే పెద్ద వయ్యావు. మా లెఖేమిటి? మీ నాన్న కోపంలో అన్నారే అనుకో, పిల్ల నిచ్చిన వాడు, పదిసార్లు తిరిగి బతిమాలాలా వద్దా? అయినా వాళ్ళ తప్పులేదు. నువ్వు వెళ్ళి వాళ్ళలో కలిస్తే, వాళ్ళకి మా లెఖ ఏమి వుంటుంది? అరప్రాణం కనక మనసులో మధ్య మధ్య పీకితే, మీ నాన్నతో కోడల్ని తీసుకు రండని చెప్పి, ఆయనచేత, నాలుగు పడి, నోరు నొక్కుకు వూరుకునేదాన్ని. అయితే ఈ రెండేళ్ళనించీ నీ దగ్గరే వుందన్న మాట?" అని ఆరా తీసింది కాంతమ్మ.

"ఇంకా పూర్తిగా నెల కూడా కాలేదమ్మా రాజ్యం వచ్చి," అన్నాడు. వాళ్ళ మాటలు వింటూనే కొన్ని చీరలు విడిగా తీసి పెట్టింది నాగరత్నం.

"మీ నాన్న వరస చూద్దామా, లోభత్వం ఆరోజు కారోజు పెరుగుతోందే కాని తగ్గదు. ఒక్కపిల్ల. దాని ముద్దు ముచ్చట్లు చూద్దామన్న ఇంగితం ఏకోశానా లేదు. అసలు విషయం చెప్పనేలేదు, మన పూళ్ళో దత్తుడుకి పెళ్ళయింది ఈ మధ్య. ఆ పెళ్ళికి వచ్చిన వాళ్ళలో అతని స్నేహితుడు లండనూ, అవీ వెళ్ళి వచ్చాట్ట. అతనికి చదువుకున్న పిల్లలంటే భయంట పల్లెటూరి వాతావరణంలో, పెరిగిన పిల్లని, చేసుకుంటానని ఎప్పుడో అన్నాడుట. పాపం దత్తుడి అప్పలేదూ? దీన్ని కబురంపి, తన చీరకట్టి, చూపించింది. తరవాత మీ నాన్నని వప్పించేసరికి వాళ్ళ తాతలు దిగివచ్చారనుకో. చిల్లిగవ్వ కట్నం లేకుండా వప్పుకున్నాడు. లాంఛనాల కింద వాళ్ళవేపు వచ్చిన పెద్దమనిషి, నాలుగువేలకి తక్కువ వప్పుకోలేదు పెళ్ళి తిరపతిలో చెయ్యమన్నారు. ఎల్లుండి తెల్లవారు జామునే ముహూర్తం. మేము ఇక్కడకి మొన్ననే రావల్సింది. బెజవాడలో ఆగిపోవల్సి వచ్చింది. అవధాన్ని కూడా మాతో పంపారు నువ్వున్న చోటు తనకి తెలుసు కనక తీసుకొచ్చి మమ్మల్ని వదిలి తను వాళ్ళవాళ్ళ ఇంటికి వెళ్ళాడు. అతను

ద్రవ్యోల్బణం

బాల్య మిత్రుడైన కోటీశ్వరుడిని చూడబోయి, చిన్నబుచ్చుకుని తిరిగివచ్చిన భర్తని చూసి భార్య "ఏం జరిగిం దేవిటి?" అన్నది.

"ఏముందీ. బాగా మారిపోయాడు. లావెక్కాడు. తల నెరిసింది. పెద్ద మీసాలూ వాడూ జెమాజెట్టీలా ఎదిగిపోయాడేమో, అసలు నన్ను గుర్తే పట్టలేకపోయాడు."

లాగానే మనం బయలుదేరాలి. దీనికేవయినా మంచివి రెండు చీరలుకొని పెట్టగా?" అని కొడుకును తోలింది కాంతమ్మ. "నాన్న వంద ఇచ్చాడు, దానితో రెండు చీరలు కొనుక్కుంటా. మిగిలినవి నువ్వుకొను." అంటూ నాగరత్నం గారం చేసింది అన్నగారి దగ్గర.

"సరే మీ నాన్న ఇచ్చిన వందా పెట్టి గుడ్డలు కొంటే మనం వెళ్ళడం ఎల్లా?" అంటూ అమాట చెప్పిందని కూతుర్ని కళ్ళతో బెదిరించింది కాంతమ్మ.

పనిమనిషిని పంపివచ్చి, రాజ్యం ముందు గదిలోకి తొంగిచూసింది. తన పెట్టెలో బట్టలు చుట్టూ పరుచుకు కూర్చున్న నాగరత్నం మీద కోపం వచ్చి "అదేమిటే? నా పెట్టె తెలుకుతున్నావా" అంటూ మళ్ళీ సర్దుకునేందుకు కూర్చుంది రాజ్యం. "నువ్వు కొన్నవేగా ఈ చీరలు? నాకు బాగున్నాయిరా అన్నా" అంటూ కొన్ని తన వాళ్ళో పెట్టుకుంది నాగరత్నం. "మరేపాపం మీ అన్నేమీ కొనలేదు. అవి అన్నీ నావే" అంటూ తీసుకోబోయింది రాజ్యం. అవి ఎలాగా నాగరత్నం ఇవ్వదు. ఎలాగో గొడవ లేకుండా సర్దుకుని "నీవైనా, అది మనను పడుతున్నప్పుడు ఇస్తే తప్పా?" బతిమాలినట్లుగా రాజ్యంతో అన్నాడు రంగారావు

రంగారావు చెల్లెల్ని వద్దనకుండా, తన్నే ఇవ్వకూడదా? అన్నందుకు రాజ్యానికి వళ్ళు మండింది. నేను ఇవ్వనంటూ నాగరత్నం రాజ్యం చెయ్యి విసరికొట్టి "నీదేం పోయింది మా అన్న తీసుకోమంటే" అంటూ తల్లి దగ్గరకు వెనక్కి జరిగింది.



ఆ విసురుకు రాజ్యం చెయ్యి పెట్టెకు తగిలి గాజు చిట్లింది. దుఃఖం ముంచుకొచ్చి, చిట్లిన గాజు చేతిలోకి తీసుకొని వంటింట్లోకి వెళ్ళింది రాజ్యం.

"నీకూ గుడ్డలపిచ్చి. కనపడ్డవన్నీ కావా లంటావు. అవక్కడ పారేసి మీ అన్నని కొనమను" అంటూ కూతుర్ని కసిరినట్టుగా సలహా యిచ్చింది కాంతమ్మ. అన్న మౌనంగా వుండటంతో "ఆవిడకే కొనుక్కుంటాడులే" అంటూ తన పెట్టెలో పెట్టుకుంది నాగరత్నం.

ఇంతలో అవధాని పేరు పేరు వరసనీ అరుస్తూ పైకి రావడంతో చీరల పేచీ వదలి మాటల్లో పడ్డారు రంగారావు లేచి. అవధాన్ని కూర్చోమని మడత కుర్చీ ముందుకి జరిపాడు. "సాయంత్రం బస్సువుంది కాని మనకి కొత్త కనక. చీకట్లో వెతుక్కోలేము,

మరి వాళ్ళ బస. అందుకని పొద్దున బయలుదేరి పోదాం?" అని చెప్పాడు. కాంతమ్మతో అవధాన్లు

"ఏమంటావురా? అబ్బాయి?" అని అడిగింది కొడుకుని. "మీ యిష్టం" అంటూ, వంటింట్లోకి వెళ్ళాడు రంగారావు. మోకాళ్ళ మీద తలెట్టుకు కూర్చుంది రాజ్యం ఎలాగో రాజ్యానికి తన బాధ అర్థమయ్యేటట్టు చెప్పాలి మొదలెట్టడం ఎలా?

బస్సు దగ్గరకి వచ్చెయ్యమని చెప్పి అవధాన్లు వెళ్ళిపోగానే, నాగరత్నం అన్నగార్ని బజారుకి తీసుకెళ్ళమని నిలవనివ్వడం లేదు

తల్లినీ, చెల్లెల్ని తీసుకు బజారువెళ్ళమని రాజ్యాన్ని అడిగాడు. "ఆవిడ వద్దులే బాబూ నువ్వేరా," అని నాగరత్నం పట్టుబట్టింది. "నాదికి వంట్లో బాగా లేదన్నాదాయె తెల్లారి బోలెడు దూరం వెళతామూ, మొదీపట్టు పట్టక. మళ్ళీ ఇటు వచ్చే వో వారం వుండి వెళదాములే" అని కూతురికి చెప్పింది కాంతమ్మ రంగారావు కాస్త స్తిమితపడ్డాడు రాత్రి భోజనాలవరకూ అంతా తలోమూల నడుము వాల్చారు రాజ్యాన్ని తీసుకు వెళ్ళకంమాట తల్లి ఎత్తుతుందేమోనని చూశాడు. ఆ మాట తప్ప మిగిలినవన్నీ మాట్లాడడం రంగారావుకి కొంచెం కష్టం తోచినా పైకి ఏమీ తేంలేదు

"అన్నయ్య మనతో వస్తే, ఈవిడ ఇక్కడే వుంటుందా? అని తల్లినడిగింది నాగరత్నం

"ఏమో. పోనీ తీసుకెళదామన్నా, మీ నాన్న పెళ్ళమాని, రాద్ధాంతం మొదలెడతారు" అంది కొడుక్కేసిచూస్తూ కాంతమ్మ.



"నేను కూడా మానేస్తే ఏం?" అని రంగారావు తల్లినడిగాడు "సరే నీతమ్ముడు డబ్బు కావల్సినప్పుడు నెత్తిమీద కూర్చుని తీసుకెళ్ళడం తప్ప మళ్ళీ గుమ్మం తొక్కడం లేదు నువ్వూరాకపోతే ఒక్కదాన్ను ఆడపిల్ల ఏం బాగుంటుంది." అంటూ గట్టిగా కళ్ళు వత్తుకుంది కాంతమ్మ.

"నా కోసం ఎవరూ బాధ పడక్కర్లేదు పొద్దున్న మా వాళ్ళవూరు వెళ్ళి పోతా"నంది, కీచుకంఠంతో విసుగ్గా రాజ్యం.

తన ప్రక్క మెట్లగదిలో వేసుకుంది. గదిలో పడుకున్న కాంతమ్మ లేచి, "ఇక్కడే గాలేస్తోందే" అంటూ కోడలికి కొంత దూరంగా పక్క వరుచుకుంది. రాజ్యాన్ని పలకరించాలని చూస్తున్న రంగారావుకి ఇంకేమి చెయ్యడానికి తోచక నిద్రపట్టేదాకా ఇటూ ఆటూ దొర్లుతూ గడిపాడు. రాజ్యాన్ని మళ్ళీ రమ్మని చెప్పాలి. ఎలా? వీళ్ళు వెళ్ళాక తనే వెళ్ళి తీసుకొచ్చేందుకు నిర్ణ

యించుకుని నిద్రపోయాడు. తెల్లవారి లేచిన దగ్గిరనించీ ఎవరి హడావిడి వాళ్ళదిగా వుంది.

రాజ్యం తనపెట్టెలో వున్న రంగారావు బట్టలు తీసి మంచంమీద పెట్టేసింది. తనవి పెట్టెలో దిగులుగా సర్దుకుంటోంది. "చూడు పెట్టె తీసుకెళతావా!" అని రంగారావు అడుగుతున్నాడు. "వోసారి అలా వెళ్ళరా అన్నా! బట్ట కట్టుకోవాలి" అంటూ నాగరత్నం తడిబట్టతో గుమ్మంలో నిల్చుంది

అంతా బస్సుస్టాండుకి చేరారు ముందు చిత్తూరు వెళ్ళేది. సిద్ధంగా వుంది, హారన్ వేస్తున్నాడు డ్రయివర్. రాజ్యాన్ని అందులో ఎక్కించాడు రంగారావు. మాట్లాడేందుకు వ్యవధిలేదు. బస్సు కదిలింది. రాజ్యం కనబడేటంతవరకూ చూస్తున్నాడు. తనకేసి చూడనయినా లేదు రాజ్యం. వంటరిగా పంపుతున్నందుకు కోపమయి వుంటుంది బాధపడుతూ తను ఎక్కే బస్సు దగ్గరికి వచ్చాడు రంగారావు. అవధాన్లు ఆయాసపడుతూ పక్కచుట్ట పుచ్చుకొని పరుగెత్తుకుంటూ వచ్చాడు బస్సు దగ్గరికి. "హమ్మయ్య వెళ్ళిపోయిందేమోనని హడిలిపోయాను" అన్నాడు లోపల కూర్చుంటూ కాంతమ్మతో.

బస్సు కదిలింది. అవధాన్లు చూడకుండా రాజ్యం బస్సు వెళ్ళిపోయినందుకు కాంతమ్మ మనస్సులోనే. మొక్కుకుంది దేముడికి తన కొడుకుని ఒకసారి ఆప్యాయంగా చూసుకుంది. "వెర్రి నాగన్న. వద్దంటే మాట్లాడకుండా పంపేశాడు. ఎంత మంచివాడు. వీడికి తగ్గ పిల్లకాదు. గడగ్గాయిని కట్టబెట్టాడు." అని మధ్యవర్తిని తిట్టుకుంటూ, సుఖంగా కునికిపాట్లు పడుతోంది కాంతమ్మ తన వెనక సీట్లో కూర్చున్న ఆవిడ చీరలాంటిది కొనుక్కోవాలి. ఆవిడ దుద్దులు, కడిలి నప్పుతల్లా, మెరిసిపోతున్నాయి తనెప్పుడు కొనుక్కుంటుందో? తను అదృష్టవంతురాలు. కనకనే అంత పెద్దచదువు చదివినవాడు తన్ను చేసుకునేందుకు వప్పుకున్నాడు. తను జాగ్రత్తగా వుండి అన్నీ కొనిపించుకోవాలి. భవిష్యత్తుగురించి, రంగురంగుల కలలు కంటూ మురుస్తోంది నాగరత్నం.

మైలు రాళ్ళు తిరపతిని దగ్గరికి తెస్తున్న కొద్దీ, రంగారావుకి మనస్సు పీకుతోంది. రాజ్యం వచ్చిన రోజు అన్నమాటలు, చెవులలో హోరు పెడుతున్నాయి "మీరు ఇంత మంచిగా వుంటారనుకోలేదు నేవచ్చేటప్పుడు అమ్మకి నే రావటం ఇష్టంలేదు అయినా మా నాన్నని వప్పించి తీసుకు వచ్చేశా. నేను తిరపతి వస్తానని మొక్కుకున్నా. అందుకునే మీలో ఇంత మంచి మార్పు వచ్చింది." అని అమాయకంగా తనకేసి చూస్తూ చెప్పడం కళ్ళల్లో కదులుతోంది రంగారావుకి

రాజ్యం వంటరిగా ప్రయాణం చెయ్యడం మొదటి సారేమో, కొంచెం బెరుకుగా కూర్చుంది. మనస్సులో బాధగా వుంది. మళ్ళా పుట్టింటికి వంటరిగా వెడుతున్నది కారణం తల్లికి, చెల్లెలికి చెబితే హేళన చెయ్యొచ్చు. చెప్పకూడదని నిర్ధారణ చేసుకుంది. తను వెళ్ళిన కొత్తలో ఎంత ఆదరం చూపారో గుర్తుకి వచ్చింది. ఈ మార్పు ఒక్కరోజులో వస్తుందన్న వూహకి కూడా మనస్సులో తావు ఇవ్వలేకుండా వుంది. పెళ్ళికి తీసుకు వెళ్ళకపోతే మానె. మళ్ళా రమ్మని మాటకైనా అనలేదు అవును; తన్ను రమ్మని ఎవరు ఆహ్వానించారు ఇ వరకు మట్టుకు తనే వచ్చింది. ఆలాగే మళ్ళా వస్తే పద్దనక పోవచ్చు అనుకుంది మళ్ళా ఈసారి ఏమయినా రమ్మనందే రాకూడదు అనుకుని తనమీద తనే సానుభూతి చూపుకుంది. ఆలోచనలు "చిత్తూరు వచ్చింది" అన్న కండక్టరు కేకతో ఆగిపోయాయి. తను దిగి పెట్టె దింపమంది.

రాజ్యం వంటరిగా రావడం చూసి తండ్రి ఎదురు వచ్చి, "అతనేడే" అని అడిగాడు. కొద్దిగా నవ్వి వూరుకుని రిక్షా డబ్బులు ఇచ్చి పంపి లోపలికి కెళ్ళింది. తల్లి హాల్లో ఎదురయి "అనుకుంటూనే వున్నా?" రఘు పెళ్ళంటే ఎగబడి వస్తావని "మీ ఆయన వచ్చాడా?" అని అడిగింది రాజ్యాన్ని. "అప్పే రాలేదు" అని ముక్తసరిగా చెప్పింది 'వూ ఎందుకొస్తాడు? వేలకి వేలు గుమ్మరించి, బంగరంలాంటి పిల్లని ఇచ్చినందుకు మేము శత్రువుల్లో జతే నువ్వు తెంపు తెచ్చుకు వెళ్ళనందుకు నిన్నైనా బాగా చూస్తున్నందుకు సంతోషపడాలి" అంటూ కళ్ళు తుడుచుకునే తల్లిని చూసి చలించింది రాజ్యం. తనూ కళ్ళు తుడుచుకుంది.

"అమ్మడూ" అన్న తండ్రి కంఠం విని సంతోషాన్ని మొహంలోకి తెచ్చుకునేందుకు ప్రయత్నించింది రాజ్యం. "నీ పెళ్ళికే మీ పిన్ని పల్లెటూరు ఇస్తున్నామని నానా హంగామా చేస్తూ వుత్తరాలు వ్రాసింది ఇప్పుడు తన కొడుకు, దమ్మిడీ కట్నం లేకుండా చదువు, సంగీతం, ఏమీ రాని అమ్మాయిని చేసుకుంటున్నాడు. పెళ్ళి రేపు తిరపతిలో చేసుకుంటున్నాడు. పెళ్ళికి రావని మీ పిన్ని భీష్మించుకు కూర్చుంది. అని మీ బాబాయి వ్రాశాడు" అని చెప్పి తండ్రి నవ్వుతూ కళ్ళల్లో వచ్చే నీళ్ళని పంచెకొంగుతో తుడుచుకోవడం రాజ్యం తేరిపార చూస్తోంది.

"పల్లెంకి పోలిక తెచ్చారు కోడల్ని ఎక్కడనించి తెచ్చుకున్నా, మన యింటికి

(పరి) యాచకుడు

"ముష్టికి వేళా పాళా లేదా అబ్బీ'' అంది ఒక ఇల్లాలు. "ముష్టిక్కూడా వేళేమిటమ్మా. ఇంతకీ బిచ్చం వేస్తారా, వెయ్యరా? వెయ్యకపోతే పక్కింటి దగ్గిర ఏం చేశానో యిక్కడా అదే చేస్తాను,'' అన్నాడు ముష్టివాడు.

"ఏం చేశా వేమి టక్కడ?'' అంది ఇల్లాలు వాడి జోలెలో ముష్టి వేస్తూ.

"పక్కింటావిడ పో పో అని కసిరింది. సరే నమ్మా అని గుమ్మం దిగి వచ్చేశాను" అని గుమ్మం దిగి వెళ్ళి పోయాడు ముష్టివాడు.

గారూ పెళ్ళి మధ్యవర్తి కని వాళ్ళని వకరు చూసుకున్నారు. రాజ్యం తండ్రి వచ్చి వాళ్ళని లోపలికి తీసుకు రావడంతో రాజ్యం అక్కడనుంచి వెళ్ళి పోయింది.

"నాకు చిన్నప్పుడు రెండో పెళ్ళి చేశారని రాజ్యం పెళ్ళయ్యాక తెలుసు కున్నాట్ట ఈ పెద్ద మనిషి. తెలుసుకు చేసిన ఘన కార్యం ఏమిటో తెలుసా? దాన్ని ఇప్పటి దాకా గడప తొక్కనివ్వలేదు. మరి ఏ మొహమెట్టుకుని నాకొడుక్కాళ్ళు కడుగుతున్నాడో" అని కసిగా రఘుతో చెప్పుతుంది తల్లి.

రాజ్యం మామగారు ఏదో సమాధానం చెప్పుదామని కండువా దులుపు తున్నాడు. మధ్యవర్తి కళ్ళతో వారించాడు.

రఘు తల్లికి విడిదిలోకే తెప్పించారు భోజనం. రాజ్యం కూడా పిన తల్లి దగ్గరే కూర్చుంది. పెళ్ళివారిబంతిలో రాజ్యం కోసం వెతుకు తున్నాయి రంగారావు కళ్ళు. హైరాన పడుతూ, కాంతమ్మ వడ్డన చేస్తూ కొడుకుని చూచింది. "ఆ సామాజికంలోకే పిల్లని పంపుతూ నా కోడల్ని తెచ్చుకోక పోవడం నా ఖర్మ కాలిందేమిటి? చిన్నపనీ పెద్దపనీ చెయ్యలేక చస్తున్నాను" అంటూ కొడుకుమీద విసుక్కుంది. "నీ కోడలేట పెళ్ళి కొడుక్కి పెళ్ళికొడుకు తల్లికి 'నీ కూతురు మంచిది. పెళ్ళిమాని వెళ్ళొ'ద్దని నచ్చచెప్పి ఒప్పించింది" అంటూ మధ్యవర్తి రాజ్యం తల్లి వినేటట్టు గొప్పగా చెప్పాడు కాంతమ్మతో. "మా కోడలు వచ్చిందా? ఏదీ'' అంటూ బంతి అంతా కలయచూసింది కాంతమ్మ.

రాజ్యంతల్లి మొదట నాలుగూ అడగా లన్న కచ్చితో కంఠం ఎత్తినా, వియ్యపురాలు సౌమ్యంగా మాట్లాడే ధోరణిబట్టి, కంఠం సవరించుకుని, "విడిదిలో మా చెల్లెలు దగ్గర వుంది" అని చెప్పింది.

రాజ్యం వో మూల పక్కపరచుకుని పడుకుంది. ''ముహూర్తం వేళ అవుతోం" దంటూ అంతా హడావిడిగా వెడుతూంటే, రాజ్యం లేచింది, అప్పటికే అందరూ ముస్తాబు చేసుకు బయలుదేరారు. రాజ్యం, పెళ్ళికొడుకు తల్లీ తలైనా దువ్వుకోకుండా పెళ్ళికి తరలి వెళ్ళారు. రంగారావు హడావిడిగా వచ్చినవాళ్ళకి మర్యాదలు చేస్తున్నాడు. దూరంగా స్తంభం వెనుక నక్కి కూర్చున్న రాజ్యాన్ని చూసి నవ్వుకున్నా, పెళ్ళి హడావిడిలో ఆ మాట మరచాడు. రాజ్యం ఎప్పుడో విడిదిలోకి వెళ్ళి స్నానంచేసి తండ్రి కోసం ఎదురుచూస్తూ కూర్చుంది "పెళ్లి అయింది కనక మనం కొండమీదికి వెళ్ళొద్దా" మంది తండ్రితో. ఆ మాట విన్న ఇంకో కొందరు వీళ్ళవెంట బయలుదేరారు. రాజ్యం తల్లి రాజ్యంకోసం వెతికితే కొండపైకి వెళ్ళారని ఎవరో చెప్పడంతో తనతో చెప్పకుండా వెళ్ళినందుకు కూతురుమీద విసుక్కుంది. రఘు స్నేహితుడు మధ్యాహ్నం వెళ్ళిపోవాలి అనడంతో కొండపైకి స్వామి దర్శనానికి ఇప్పుడే వెడతామని రఘు తల్లికి చెప్పాడు. రఘు స్నేహితుడి కారులో బయలుదేరాడు

"అదేమిటి? అన్నిటికి మీ ఇష్టమే. పెళ్లి చేసుకుని వక్కడివి వెళ్ళడ మేమి టంట?" అని పెత్తల్లి మందలించి పెళ్లికూతుర్ని కూడా

తీసుకు వెళ్ళమంది. "అదేమిటి పిల్లని వక్కత్తిన్నీ ఎలా పంపడం? రంగా నువ్వెళ్ళరా" అని కొడుకుని పిల్చింది కాంతమ్మ.

రంగారావుకి అందులో అంతా కొత్తే రఘుని గురించి వినడమే తప్ప ఇంతకు మునుపు చూడలేదు. వాళ్ళలో ఇరుక్కుని కూర్చున్నాడు తల్లి చెప్పిందని.

నాగరత్నం, సగం రఘు వళ్ళో కూర్చున్నట్టే లెఖ. కారు వంపులు తిరుగుతూ పైకి వెడుతూంటే వింతగా వంగి చూస్తోంది. స్నేహితులు మాటల్లో పడ్డారు. రంగారావు ఎటో చూస్తున్నాడు. నాగరత్నం చీరకొంగు ఎగురుతుంటే పట్టుకునే ప్రయత్నంలో సతమత మవుతోంది. రఘు తలకి తగిలి జుట్టును కదుపుతోంది. నుదురు మీద పడే వుంగరాల్ని వేళ్ళతో జుట్టులోకి సర్దుకుంటూ నాగరత్నం కొంగుని చేతికి చుట్టు కున్నాడు రఘు స్నేహితులు చేతులు తడుతూ గోల చేశారు. రంగారావు కూడా కొద్దిగా నవ్వాడు. రఘూ వాళ్ళ ధోరణి మార్చాలని "మా రాజ్యం వచ్చివుంటే నాకిబాధ తప్పేది" అన్నాడు రంగారావుతో. నాగరత్నానికి ఆ మాటలు అంత ఇష్టంగా లేవు మూతిముడుచుకు కొంగుని అతని చేతి నించి విడతీసేందుకు చూస్తోంది. "మీ చెల్లెల్ని కొంచెం కదలకుండా కూర్చోమని చెప్పాలి" అంటూ రంగారావుకి చెప్పి చీర కొంగుతో నాగరత్నం చెయ్యి నొక్కి పట్టుకున్నాడు రఘు. కారు కొండపైకి రావడంతో బస్సులో దిగే జనం గుంపుల్లా కనపడ్డారు.

కారు ఆపి అంతా దిగి బిగుసుకున్న కాళ్ళని స్వాధీనం చేసుకుంటూ లోపలికి వెడుతున్నారు. లోపలికెళ్ళే జనంలో రాజ్యం కనపడింది. రంగారావుకి మనస్సు తేలికయ్యింది. మళ్ళా ఏ మని మొక్కుకుంటుందో అనుకుని నవ్వుకున్నాడు. ఎవరో వచ్చి వీళ్ళని, జనాన్ని తప్పిస్తూ కొంచెం ముందుకి తీసుకు వెళ్ళారు. రాజ్యం బాగా దగ్గరగా వున్నా ఎవర్ని చూడలేదు. ఆడవాళ్ళ వేపు నాగరత్నం జరిగింది. రంగారావు వకసారి స్వామిని వకసారి రాజ్యాన్ని చూస్తున్నాడు. రాజ్యం రెప్ప అర్పకుండా స్వామికేసి చూస్తోంది అర్చన పూర్తి అయి హారతి ఇస్తున్నారు. స్వామి సజీవంగా వక్కసారి అందరి కళ్ళల్లో కదిలి పిల్చినట్టయింది. ఆడా మొగా అంతా వో పక్కకిచేరి ముందుకి కదులు తున్నారు.

జబర్దస్తీ

ఒక రైతు బస్తీ వచ్చి గారడీవాడు తమాషాలు చేస్తుంటే చూసి చూసి, కొంతసేపటికి తన జేబులో డబ్బు పోయిందని పోలీసుకు ఫిర్యాదు చేశాడు.

"జేబులోంచి డబ్బు తీస్తుంటే దొంగని పట్టుకోలేకపోయూరా" అన్నాడు పోలీసు.

"అదికూడా గారడీలో భాగమే గాబోలు, మనం గొడవ చెయ్యడ మెందుకని వూరుకున్నానండి."

రాజ్యం వెనక్కి చేరాడు రంగారావు నెమ్మదిగా. హారతిచీటీ ఇచ్చింది మళ్ళా తనివితీరా స్వామిని చూసింది పూజాని జరగండనే అదిలింపుకి ముందుకు జరుగుతూ దేవుణ్ణి చూస్తూ వెళ్లింది రాజ్యం. ఇవతల మండపంలోనికి వచ్చి కూర్చొని తండ్రి కోసం చూస్తోంది రఘు పెత్తండ్రితో మాట్లాడుతూ రాజ్యం దగ్గరికి వచ్చాడు వాళ్ళతో వచ్చిన వాళ్ళు అంతా అక్కడికి చేరారు.

"ఏమే రాజ్యం! మీ ఆయన ఎలాగో కష్టపడి నీ దగ్గరకి చేరితే, నువ్వు చూడనయినా చూడకపోవడం అన్యాయం సుమా!" అంటూ కొంటెగా రంగారావుకేసి చూశాడు రఘూ.

కిందకెళ్ళే బస్సు సిద్ధంగా వుంది. రాజ్యం తండ్రి "వెళ్ళిపోదామా" అన్నాడు. ఇద్దరికే చోటు వుండడంతో రాజ్యం, తండ్రి వెళ్ళారు. రంగారావుకి బస్సులో వెళ్ళాలనివున్నా ఖాళీ లేకపోవడంతో మళ్ళీ వాళ్ళలో ఇరుక్కు కూర్చోవడం తప్పలేదు. రాజ్యం తన్ను పరాయివాడిలా చూడ్డం రంగారావుకి కొంచెం కోపం వచ్చినా, ఈసారి రానీ అప్పుడు ఏడిపించా అనుకుని సర్దుకున్నాడు

ఆ సాయంకాలం రాజ్యం, తండ్రి వెళ్ళాలని బయలుదేరితే "ఎందుకూ అందరం పొద్దున్న వెళ్ళిపోవచ్చుగా" అని రాజ్యం తల్లి అనడంతో ఆ పూటకి ఆగిపోవలసి వచ్చింది. రఘు తల్లి "పిల్లని ఇప్పుడు మనతో తీసుకువెడితే మళ్ళా వాడు వచ్చేదాకా మనదగ్గర ఉంటుందా?" అని రఘు తండ్రిని అడిగింది.

"వాళ్ళు రఘూనే వాళ్ళతో తీసుకెళతామంటున్నారు ఏదో ఒకటి తేల్చుకోండి. తెల్లారి బయలుదేరవచ్చు" అని రఘు తండ్రి చెప్పాడు రఘుకి సెలవు లేకపోవడం మూలానా పట్నం దగ్గర కనక అక్కడికి కావాలంటే వచ్చివెళ్ళిపోతానన్నాడు రంగారావుతో. కాంతమ్మకి ఆ సలహా చాలా సంతోషంగావుంది.

రాజ్యం తల్లీ వాళ్ళతో వెళ్ళాలని బయలుదేరింది రంగారావు వచ్చి రఘుని చెల్లెల్ని తనతో తీసుకెడుతున్నానని, రాజ్యాన్నికూడా పంపమని రాజ్యంతండ్రికి చెప్పాడు. "తనెందుకు వాళ్ళంతా వున్నారుగా?" అంది రాజ్యం. రఘు తల్లిని, పెత్తల్లినీకూడా రమ్మని కాంతమ్మ పిల్చినా వెళ్ళేందుకు సుముఖంగా లేకపోవడంతో రాజ్యాన్ని వాళ్ళతో బస్సెక్కించి వచ్చాడు రాజ్యం తండ్రి.

రంగారావు తండ్రిపక్కన కూర్చోవడంతో రాజ్యంకేసి చూసే ధైర్యంలేక తలవంచుకూర్చున్నాడు

రఘూకి వాళ్ళు అంతా ఒకచోటే కూర్చున్నా, కొయ్యబొమ్మల్లా మాట్లాడక పోవటంచూచి చిరాకేసింది.

ఆ రాత్రి రంగారావుగదిలో రఘూకి పడక ఏర్పరచడం, మధ్యగదిలో కాంతమ్మ సాయంత్రమే పక్క వేసుకోవడంతో రంగారావుకి తన పడక ఎక్కడ అన్న సమస్య వచ్చింది. అవధానికి, తండ్రికి మధ్య గదిలోనే వేశాడు రంగారావు. కాంతమ్మ కూతురికి ఏవో రహస్యంగాచెప్పి, పాల

చెంబు ఇచ్చి పంపించి. రంగారావు ఈజీ చెయిర్ మెట్ల గదిలో వేసుకుని పడుంవాల్చాడు. రాజ్యం వంటగదిలో పొడిగా వున్నచోట పక్క పరచుకుంది కానీ ఎలకల సైన్యం కిందకి దిగటంతో ముడుచుకూర్చున్నది.

తెల్లవారాక నాగరత్నం "ఇవాళ వెడతారటమ్మా. మళ్ళీ రెండు నెలల్లో వస్తారట" అని అగి "పోనీ నేను కూడా వెడితే ఏం?" అని నెమ్మదిగా అంది. "ఆదేమిటే నిన్ను ఎల్లా పంపడం? ఇప్పుడు మళ్ళీ తొందర్లోనే వస్తానంటున్నాడుగా!" అని కాంతమ్మ అంది. "మళ్ళీ బొంబాయినించి బదిలీ అవుతే నేను ఎల్లా చూస్తానమ్మా-" గారంగా అంటోంది నాగరత్నం. "నేను ఒప్పుతున్నా మీ నాన్న మండిపడతారు ఈ మాట వింటే" అంది కాంతమ్మ. "నాన్నకి నెమ్మదిగా నువ్వు చెప్పిచూడు. వింటా" రంది తల్లితో.


ఇదే సమయం అని రంగారావు "అమ్మ చెప్పింది. అక్షరాలా నిజం. మన యింటి ఆనవాయితీ తప్పించడం మంచిదికాదు. అధమం ఓ రెండేళ్ళు కొత్త కోడలు పుట్టింట్లో వుండాలి. అల్లుడైతే ఈ లోపల ఆ గడప తొక్క కూడదు. కోడలయితే మరో కొన్నేళ్లు. అనాది నించి వచ్చే ఆచారం" అన్నాడు రంగారావు.

నాగరత్నం రోషంతో పక్క విసురుని లేచి కూర్చుని "నువ్వేం చెప్పనక్కర్లేదు. నాన్నమాట మీద మహా నువ్వు నడిచినట్లు చెబుతున్నావు. ఎవరికి చెప్పకుండా ఆవిడని తెచ్చుకు కాపరం చేస్తున్నావుగా?" అన్న గార్ని అని అని మాట రాక ఆయాస పడుతోంది.

"ఏమిటే గందరగోళం" అంటూ తండ్రి నాగరత్నాన్ని అడిగాడు. "ఏముంది మీ అమ్మాయి అల్లుడితో ఇవాళే వెడతానంటోంది. మీ అబ్బాయి మన యింటి ఆనవాయితీ తప్పించకూడదని చెప్తున్నాడు" అని కాంతమ్మ చమత్కారంగా చెప్పాననుకొని నవ్వుకుంది.

"మన పిల్లల దేముందిలే! వాళ్ళ వదిన తెచ్చిన మార్పే" గోడ వారగా నిల్చున్న రాజ్యం కేసి చూస్తూ నాగరత్నం తండ్రి కొద్దిగా నవ్వుతూ అన్నాడు

"మీ నాన్న మళ్ళా మనుష్యుల ధోరణిలో పడ్డారోయ్ అబ్బాయి" అంది కాంతమ్మ. "మొదట మీ నాన్న సర్దాగానే వుండేవారు. వాళ్ళ నాన్నకి చెప్పకుండా బల్లకట్టుదాటి మా వాళ్ళ యింటికి వచ్చేసేవారు" అంటూ తృప్తిగా ఒకసారి అందరికేసి చూసి "పోన్లే అల్లుడు వల్లనో, కోడలు వల్లనో మారడం కావాలి. ఆయన మారితే ఏం తనకి? నాకు వచ్చే చిరాకు ఎక్కువయింది. అది తగ్గ



"హూష్. పోపో అవతలికి."

తుందని నాకు తోచదు." అని తన సంగతి చెప్పడం పూర్తి కాకుండానే "ఏమేవ్ కోడలు పిల్లా ! అల్లా నిల్చుని మా మాటలు వినకపోతే వెళ్ళి కుంపటి ముట్టించరాదూ" అని గంభీరంగా కాంతమ్మ మొహం పెట్టింది. రఘు వచ్చి "మీలో మార్పు మా అమ్మ వచ్చి వుంటే కలిగేదేమో" అన్నాడు.

సాయంత్రం బొంబాయి రైలుకి రఘు బయలుదేరాడు. నాగరత్నంకూడా వస్తుక్కూర్చుంది. రఘు వద్దన్నా వస్తానని పట్టుపట్టింది. స్టేషనుకి అంతా బయలు దేరారు. కాంతమ్మ కారు ఎక్కుతూంటే వెనుక నుంచి ఎవరో తుమ్మడంతో అక్కడే మెట్ల మీద కూలబడి "మీరు వెళ్ళండి" అని వాళ్ళకి చెప్పింది."నాగరత్నం! జాగ్రత్తేవ్" అంటూ కళ్ళు వత్తుకుంటూ, బొడ్డులో దోపుకున్న కొంగువిప్పి కొంత డబ్బు కూతురు చేతిలో పెట్టింది. రైలు కదిలేముందు రఘు ఓ కాగితం పేకెట్టు తీసి రాజ్యం చేతిలో పెట్టాడు.

నాగరత్నం అదేమిటో అన్న కుతూహలంతో రఘు పక్కన ఖాళీ చేసుకు తొంగి చూస్తోంది. రైలు కదిలింది.

రంగారావు నవ్వుతూ "వెడదాం పద" అంటూ రాజ్యం భుజమీద వేసిన చెయ్యి తండ్రివున్నాడని గుర్తుకురాగానే తేలు కుట్టిన వాడిలా తీసేసుకుని ముందుకు నడుస్తున్నాడు. వెనక వచ్చే రాజ్యం తన అసమర్థతకి నవ్వుతోందేమోనని అనుకుంటున్నాడు. స్టేషను గేటు దాటాక "బండి ఎక్కు" అని సౌమ్యంలేని మామగారి కంఠంలోంచి వచ్చిన మాట వినగానే ఉలిక్కిపడి రాజ్యం బండిలో చేరింది మైలు

రాళ్ళ మధ్య ఎడంలా రంగారావు ముడుచుకు కూర్చున్నాడు ఇద్దరి మధ్యా. బండివాడు విశాలంగా జరగడంతో రాజ్యం హద్దు దాటి రంగారావుకి దగ్గరయింది తన ధైర్యం ప్రదర్శిద్దామన్న ఆలోచన పూర్తి కాకుండానే బండివాడి ఆజ్ఞతో తండ్రి దగ్గరకి జరిగాడు రంగారావు.

ఇల్లు వచ్చేసినందుకు తండ్రి ఆనందంగా దిగాడు.

"అప్పుడే వచ్చిందే" అన్న మెరుపు రంగారావు మొహంలోకి వచ్చి మాయమయింది.

రఘు, నాగరత్నం మాటలు ఎల్లా మొదలు పెడతారో అని వూహించుకుంటూన్న రాజ్యానికి అప్పుడే అంతరాయం వచ్చినందుకు విసుగు మొహంలో కదిలింది.

మామగారు ముందు మేడపైకి వెళ్ళారన్న ధైర్యంతో, వయ్యారంగా కొంగు జరుపుకుంటూ చీకట్లో నెమ్మదిగా మెట్లు ఎక్కుతోంది రాజ్యం.

మెట్ల మలుపు దగ్గర రాజ్యం చెవి పట్టుకు ఆపి "ఇప్పుడు ఏమనుకుంటున్నట్టు నన్ను గురించి" అన్నట్టు రాజ్యం కళ్ళల్లోకి చూశాడు రంగారావు.

దూరంగా వున్న వీధి దీపం ఇచ్చిన కాంతి రాజ్యం కళ్ళ మీదికి కొద్దిగాచేరి "ఇంత పిరికివాడా" అన్న ప్రశ్న మెరసినట్టు అయింది రంగారావుకి. "నిజమే. తనకి అన్నీ వున్నాయి ఏం లాభం ఇంకా కొంచెం చొరవ, ధైర్యం వుంటే ఎంత బావుండునో అని నిట్టూరుస్తూ రాజ్యం వెనక నడుస్తూ మేడపైకి చేరాడు రంగారావు ●

ఆరుద్ర బాతాఖానీ

లోగడ నేను "ఆనంద వాణి" వారపత్రికలో పన్‌చేస్తూ ఈ శీర్షిక నడిపేవాడిని. సంపాతకుని అనుమతితో పాఠక మహాశయులకు అచ్చుతప్పుల విందు చేసేవాడిని. యథా సక్తితో అదే ఇందులో కొన సాగించుతాను.

"ఆకాశవాణి నిలయ విద్వాంసుడు" అని ప్రచురించడానికి బదులు "రాకాశవాణి నిలయ విద్వాంసుడు" అని ప్రకటించినందుకు వారు కోషించినందువలన మేము ఆ ముద్రారాక్షసమును సవరించినాము. ఈసారి "ఆకాశవాణి విలయ విద్వాంసుడు" అని బాతాఖానీ అయినది. వారు మరలా నొచ్చుకున్నారు. మూడవసారి మరలా సవరించినాము. "ఆకాశవాణి నిలయ విధ్వంసుడు" అని అచ్చు తప్పినది. ఇందుకు మా సానిబూతులు సమర్పించినాము—

కొత్తవాటితోబాటు కొన్ని పాత బాతాఖానీలు మనవి చేసుకొంటాము. అనగా మీకు నివేదిస్తామని కాదు. "మనవిగా" సొంతము చేసుకుంటామని కపిహృదయము, పొరపాటు, కరిహృదయము.

దిన పచ్చికలో సంపాదకీరము.

సత్యం శవం సుందరం

మహాభారము : అరణ్యపర్వతము.

సత్యంవధ : ధర్మం చెర

శుక శప్తతి పంటిదే హింస వింశతి.

ఎంతవారలైనా కొంత దాసులే.

పాఠక మహాశనులారా !

ఇంతే సగంతులు, చెత్తగించవలెను.

ఫ్లాక్ లీడరు.

ప్రార్థన

బాలగంగాధర తిలక్

దేవుడా
రక్షించు నా దేశాన్ని
పవిత్రులనుండి పతివ్రతలనుండి
పెద్దమనుషులనుండి పెద్దపులులనుండి
నీతుల రెండు నాల్కలు సాచి బుసలుకొట్టే
నిర్హేతుక కృపా సర్పాలనుండి
లక్షలాది దేవుళ్ళనుండి, వారి పూజారులనుండి
వారి వారి ప్రతినిధులనుండి
సిద్ధాంత కేసరులనుండి సిద్ధులనుండి
శ్రీ మన్మద్గురు పరంపరనుండి

దేవుడా
నలభైకోట్ల మనుష్యుల, నిజమైన ప్రాణంవున్న
మనుష్యులతో నిండిన దేశం నాది
ఆకలిబాధలూ ఆందోళనలూ సమస్యలూ
విరివిగా ఉన్న విచిత్ర సౌధం మాది
కడుపునిండుగా ఆహారం గుండెనిండుగా ఆశ్లేషం
బ్రతుకు పొడుగునా స్వాతంత్ర్యం
కొంచెం పుణ్యం కించిత్ పాపం, కాస్త కన్నీరు
మరికాస్త సంతోషపు తేనీరు
చాలు మాకు తండ్రీ

నరదాగా నిజాయితీగా జాలి జాలిగా
హాయి హాయిగా బ్రతుకుతాం
మాకు నటనలు వద్దు - మా చుట్టూ కటకటాలు వద్దు-
గొప్పలూ గోసాయి చిట్కాలూ వద్దు

దేవుడా
కత్తి వాదరకు తెగిన కంఠంలో
ఆగిపోయిన సంగీతాన్ని వినిపించు,
మానవ చరిత్ర పుటలలో నెత్తురొలికి
మాసిపోయిన అక్షరాల్ని వివరించు
రహస్యసృష్టి సానువులనుండి జారిపడే
కాంతి జలపాతాల్ని చూపించు
మమ్మల్ని కనికరించు
చావు పుట్టుకల మధ్య సందేహంలాంటి
జీవితంలో నలువైపులా అంధకారం
మంచిగంధంలాగ పరిమళించే మానవత్వం
మాకున్న ఒకే ఒక అలంకారం
అలల వెచ్చని పాన్పుమీద స్వప్నాల పుష్పాలు జల్లుకుని
అదమరచి కాసేపు విశ్రమించడాని కనుమతించు తండ్రీ!





వివాహజీవితంలో సెక్స్...

(సెక్స్‌పర్ట్)

- సెక్స్ బూతు కాదు.
- అది జీవికి సహజ ధర్మం.
- దాన్ని గురించిన శాస్త్రీయ విజ్ఞానం ఆరోగ్యవంతమైన జీవితానికి అత్యవసరం.

సెక్స్ ను గురించి చదవాలని వుందా? హాయిగా, నిర్భయంగా చదవండి. దాంపత్య సుఖాలను, విధులను గురించి చదవడంలో దోషంలేదు.

ఎవరైనా చూస్తున్నారేమోనని సందేహంతో యిటూ అటూ చూడకండి... ఎవరైనా వచ్చినా కంగారుపడి పేజీలు తిప్పివేయకండి. మీకు చదవాలని వున్నప్పుడు స్వేచ్ఛగా చదివెయ్యండి. మీకు పెళ్ళి అయిందా? అయితే భార్యభర్త లిద్దరూ కలిసి చదవండి. [పెళ్ళి కాబోయే యువతీ యువకులు సెక్సును గురించి చదివేందుకు సిగ్గుపడక్కర్లేదు. సైన్స్ విషయాలు తెలుసుకుంటున్నామని సగర్వంగా చదవండి.]

పెళ్ళయి చాలా కాలమైనా ఒక్కసారి కూడా పరిపూర్ణంగా "సెక్స్" తృప్తినిపొందలేక పోయినవారు అనేక మంది వున్నారు. ఒకావిడకు పెళ్ళయి అప్పుడే ఏడేళ్ళవుతోంది. నల్గురు పిల్లలు కూడా పుట్టారు. అయినా యింతవరకు ఆవిడ పరిపూర్ణ దాంపత్య సుఖాన్ని అనుభవింపలేదట. ఆవిడ ఒక్కరేకాదు, అనేకమంది జీవితాలలో ఇటువంటి బాధలెన్నో మరుగుపడిపోయి వుంటాయి. హృదయాల మధ్యనున్న తెరలు తొలగించి, ఒకరి బాధ నొకరు తెలుసుకుని పరిపూర్ణ సుఖాన్ని పొందడానికి భార్యాభర్తలు కృషి చెయ్యాలి.

బూతు కాదు

పెళ్ళయినా "సెక్స్" తృప్తి పొందలేక పోవడానికి కారణమేమిటి? మన సంఘంలో "సెక్స్" అంటే బూతుకింద పరిగణిస్తారు. చిన్నతనంలో "సెక్స్" విషయాలలో కుతూహలం చూపిస్తే పెద్దవాళ్ళు చీవాట్లుపెడతారు. "సెక్స్" అంటే తెలుసుకోవాలని వున్నా ఏదో చాటునా మాటునా ఎవ్వరూ చూడకుండా రహస్యంగా తెలుసుకోవలసిందేకాని స్వేచ్ఛగా తెలుసుకునేందుకు వీల్లేదు. "సెక్స్" వాంఛ చుట్టూ అనేకంగా కట్టుబాట్లు, నీతి నియమాలు ఒకటేమిటి- ముళ్ళతీగల్లా అనేక నిర్బంధా లున్నాయి. చిన్నతనమంతా అటువంటి భయాలతో గడిపితే పెళ్ళయిన తర్వాత "సెక్స్" సమస్యలు రాకమానవు. ఆ భయాలు ఇంకా నరాల్లో వేళ్లాడుతూవుండిపోయి పూర్తిగా "సెక్స్" తృప్తిని పొందకుండా కూడా చేస్తాయి.

"సెక్స్" ను గురించిన అజ్ఞానం వలన అనేక మంది సుఖాన్ని పొందలేకపోతున్నారు. మగవాళ్ళలో చాలా మందికి తమ భార్యలకు శారీరకంగానే కాకుండా, మానసికంగా కూడా సంతోషాన్ని యివ్వాలన్న విషయం తెలియదు. "సెక్స్" అనుభవం యిద్దరికీ తృప్తికరంగా వుంటేనే ఎక్కువ ఆనందం వుంటుందని తెలియని ఆడవాళ్ళనేకమంది వున్నారు. "సెక్స్" అనుభవాన్ని ఏదో తప్పనిసరి కాలకృత్యం క్రింద పరిగణించే భార్యలున్నారు. అటువంటి వారు "సెక్స్" ను గురించి విధాయకంగా చదవాలి. పిల్లలు పుట్టిన తర్వాత సాధారణంగా ఆడవాళ్లు తమ శక్తిని, కాలాన్ని కేవలం పిల్లలకే కైంకర్యం చేస్తారు. భర్తకి సుఖాన్ని యిచ్చి సుఖం పొందాలన్న విషయం క్రమక్రమంగా మరచిపోతారు. తల్లిగా మారిన స్త్రీ భర్తకు ప్రేయసిగా వుండడానికి అంతగా ఆసక్తి చూపదు. దానికి కారణం ఓపిక సడలిపోవడమేమో ననిపిస్తుంది. కాని పరిశీలిస్తే వారి దృష్టిలో "సెక్స్" అనుభవం వినోదం కోసం, ఆనందం కోసం కాదని, ప్రధానంగా సంతానాభివృద్ధి కోసం అని తెలుస్తుంది. అందుచే వారు కోల్పోయే సుఖాన్ని వారే తెలుసుకోలేకపోతారు.

చాలామంది ఆడవాళ్లు "సెక్స్" అనుభూతిలో అంతగా ఉద్రేకం పొందకుండా వుండేందుకు ప్రయత్నిస్తారు. భర్త ఉద్రేకంలో ఒళ్లు తెలియకుండా వున్నప్పుడు తాముకూడా ఉద్రేకంలో ఒళ్ళు మరచిపోతే భర్తకు పూర్తిగా లొంగిపోయి నట్లయిపోతుందని అంతగా చలించకుండా "సెక్స్" అనుభవంలో పాల్గొంటారు. ఈ విధంగా

మగవారిపై ఆడవారు తమ ఆధిక్యతను చూపించడానికి యత్నించడం కేవలం తెలివితక్కువ తన మనవచ్చు. అర్థంలేని ఆ ఆధిక్యత కోసం వారు కోల్పోతేమే పూర్తి సెక్స్ అనుభవం సుఖాన్ని వారు తెలుసుకోలేక పోతున్నారు.

ఏటేటా కాన్పులు

ఏటేటా కాన్పులు వస్తూంటే "సెక్స్" అనుభవ మంటే చాల మంది ఆడవాళ్ళకి భయం, ఏవగింపూ ఏర్పడుతుంది. అటువంటి వాళ్ల "సెక్స్" విషయాలలో సరియైన సలహాలు పొంది, "బర్త్‌కంట్రోలు" పద్ధతులు తెలుసుకుంటే స్వేచ్ఛగా ఏ భయాలులేకుండా "సెక్స్" సుఖాన్ని పొందవచ్చు.

కొంతమంది మగవాళ్లు, ఆడవాళ్లు ఇంటి పనులలోనో, ఆఫీసు పనుల్లోనో మునిగిపోయి దాంపత్య సుఖం కోసం పాటుపడడం జీవితపు నిజమైన పని అని మర్చిపోతారు. వారు తమ పనులతో అలసిపోయి విసిగిపోయి తాము చేసే పనుల జాబితాలో ఆఖరిపనిలా "సెక్స్" ని పెట్టుకొని ఏదో అవగొట్టేద్దాం అన్న భావంతో "సెక్స్" పని ముగిస్తారు.


కొంత మందిలో భర్తకన్నా భార్యకో, భార్యకన్నా భర్తకో "సెక్స్" వాంఛ అధికంగావుండవచ్చు. అటువంటప్పుడు "సెక్స్" వాంఛ అధికంగా లేనివారికి కష్టం. విసుగు కలుగుతుంది. ఆ దంపతులకు దాంపత్య సుఖం అంతగా వుండదు. "సెక్స్" వాంఛ అసాధారణంగా తక్కువగా వుంటే వెంటనే సరియైన డాక్టర్ సలహా పొంది బలానికి మందు పుచ్చుకుని జీవితాన్ని సుఖవంతం చేసుకోవడానికి ప్రయత్నించాలి. సతీ పతులకు అన్నివిధాలా ఉజ్జీ కుదిరితేనే జీవితంలో సుఖం వుంటుంది.

ఆయుధం కాదు

పెద్ద మనిషి అయి నప్పటినుంచి ప్రతి ఆడపిల్లా "సెక్స్" ని ఒక ప్రబలమైన ఆయుధంలా వుపయోగించడం నేర్చుకుంటుంది. ఆ "సెక్స్" ని ఎవరికీ లభ్యం గాకుండా వెనక్కి దాచివుంచి బోలెడు మెప్పులు పొందుతుంది—మంచి పిల్ల అని అనిపించుకుంటుంది. ఆ అమ్మాయికి ఆ అలవాటు పెళ్ళయిన తర్వాత కూడా వుంటుంది. భర్త తనకి నచ్చిన పనులు చేస్తే బహుమతిగా 'సెక్స్' ఆనందాన్ని యిస్తుంది. భర్త తన కేమైనా కోపం తెప్పిస్తే శిక్షగా 'సెక్స్' ను నిరాకరిస్తుంది. ఆడవాళ్లు 'సెక్స్' ని ఈ విధంగా ఒక ఆయుధంలా వుపయోగిస్తే వాళ్ళ దాంపత్య సుఖం తప్పకుండా చెడిపోతుంది. వాళ్ళ భర్తలు విసిగిపోయి చెడుత్రోవలు కూడా పట్టవచ్చు. 'సెక్స్‌వాంఛ' మొగుడూ పెళ్ళాల మధ్య సహజమైనది. దానిని అణచిపెట్టేందుకు, వెనక్కి నెట్టేందుకు ప్రయత్నించడం చాల పొరపాటు. భార్యాభర్తల 'సెక్స్' సుఖం వారి హృదయాలలోవున్న పరస్పరానురాగానికి భౌతికరూపమని చెప్పవచ్చు. అందుచే వా రిరువురు "సెక్స్" సుఖాన్ని పూర్తిగా అనుభవించేందుకు యత్నించాలి.

మార్పు అవసరం

ఒక్కొక్కప్పుడు "సెక్స్" అంటే విసుగు పుడుతుంది. దానికి అనేక కారణాలు


సెక్సరీ

వచ్చేదే



ప్రత్యేక సంచిక

వుండవచ్చు. నిత్య జీవితంలో మార్పులేమీ లేకపోవడంవల్ల, భార్యాభర్తలిద్దరూ చాలాకాలంనుంచి కలసివుండడంవల్ల,వివాహ జీవితంలో మొగుడూ పెళ్ళాల మధ్య సాధారణంగా వచ్చే తగవులవల్ల, "సెక్స్" అంటే మోజు, క్రొత్తదనం పోయి ఏదో విసుగు, అసహ్యం కలుగుతుంది. అటువంటి విసుగు కలగకుండా చేసుకోవాలంటే"సెక్స్" అనుభవాన్ని అప్పుడప్పుడు వేర్వేరు వింత వింత విధానాలలో అన్వేషించాలి. పడక గదులు, చుట్టూ దృశ్యాలు మారుస్తూ వుండాలి. అంతే కాని భర్తలు భార్యల్ని, భార్యలు భర్తల్ని మారిస్తే ఎక్కువ కొత్త ఆనందం వస్తుందనుకోడం పొరపాటు. ఒకర్ని ఒకరు ఆరాధించుకుంటూ చాలకాలంనుంచివిడిపోకుండా స్థిరంగా కలిసివున్న భార్యాభర్తలే ఎక్కువ "సెక్స్" సుఖాన్ని పొందగలరని అనుభవం వున్నవాళ్ళ కందరికీ తెలుసు.

"సెక్స్" సుఖాన్ని పూర్తిగా అనుభవించేందుకు సులభమార్గాలు అనేకం వున్నాయి. మొగుడూ పెళ్ళాలు ఒకరికొరకు "సెక్స్" సుఖాన్ని విరివిగా యిచ్చేందుకు కుతూహలంగా వుండాలి. "ఇప్పుడుకాదు" అని అనాలని వున్నప్పుడు "సరే" అనడం నేర్చుకుంటే కాలం సంతోషంగా గడిచిపోడం మొదలిడుతుంది. ఏదో తీరికవున్నప్పుడే "సెక్స్" సుఖాన్ని పొందేందుకు చూడకూడదు. "సెక్స్" సుఖంకోసం మనం చక్కగా తీరిక చేసుకోవాలి. పడుకు నేవేళకు బొత్తిగా అలసిపోకుండా వుండేందుకు ఆడవాళ్లు పనులు పెందరాళే చక్కబెట్టుకోవాలి. వీలుంటే మధ్యాహ్నంవేళ కొంచెంసేపు నిద్రపోతే రాత్రి పక్కదగ్గరకి వచ్చేటప్పటికి అలసటగావుండదు. భార్య వంటింట్లోపని ముగించుకుంటూన్నప్పుడు భర్త ఒక కునుకు తీస్తే భార్యాభర్త లిద్దరు రాత్రి సరదాగా గడపచ్చు. కేవలం రాత్రి పూటే "సెక్స్" అనుభవం పొందాలని ఏమీ లేదు. ప్రొద్దునే మొగుడూ పెళ్ళా లిద్దరూ నిద్రలోంచి నేదతీరి మేల్కొంటే అప్పుడు "సెక్స్" సుఖం పొందడం చాల హాయిగా వుంటుంది. ఎప్పుడూ "సెక్స్" అనుభవానికి కాలనిర్ణయం పెట్టకూడదు. ఎవరికి ఎప్పుడు ఆనందంగావుంటే అప్పుడు అనుభవించాలి.

ముద్దు ముచ్చటలు

పగలల్లా ఒకరితో ఒకరు దెబ్బలాడుకుని రాత్రి "సెక్స్" సుఖం పొందాలని చూస్తే అంత ఆనందంగా వుండదు. ఒకరిమీద ఒకరు ప్రేమను ప్రకటించుకుంటూ వుండడం అలవాటు చేసుకోవాలి. అప్పుడప్పుడు ప్రేమతో ముద్దులుపెట్టుకోడం ఒక మంచి అలవాటు. ముద్దులో అద్భుతమైన శక్తులు వున్నాయి. ఎక్కువగా ముద్దులు పెట్టుకున్నకొద్దీ ఎక్కువగా యిద్దరూ సన్నిహితు లవుతారు. అప్పుడు మీకు "సెక్స్" తృప్తిని పొందేఅవకాశాలు ఎక్కువవుతాయి.

మీకు పెళ్ళయి చాలకాలమైందా ? పెళ్ళయిన మొదటిరోజుల్లో మీ రిద్దరు ఒకరికోసం ఒకరు ఎంతగా ఎదురు చూసుకునేవారో జ్ఞాపకంచేసుకోండి. మొదటి ముద్దుల్లోని కొత్తదనం, మొదటిరాత్రి మాధుర్యం గుర్తుకు తెచ్చుకోండి. మీకు పిల్లలు వుంటే వాళ్ళని జాగ్రత్తగా మీకు తెలిసినవారికి వప్పచెప్పి ఒక్కరాత్రి వాళ్ళకి దూరంగా గడపండి. ఒకరి నొకరు తప్ప మిగతా విషయాలన్నీ మరచిపోయి. చీకూచింతాలేకుండా క్రొత్తగా పెళ్ళయినవాళ్ళలా మళ్ళీ ఒక్క రాత్రి గడిపేందుకు యిద్దరూ ప్రయత్నించండి. మళ్ళీ మీ జీవితంలో ఏవో కొత్త సంతోషాలు ప్రవేశించినట్టు తెలుసుకుంటారు.


ఇవన్నీ చేసినా మీకు "సెక్స్" తృప్తి లభించకపోతే మీలో ఏవో "సెక్స్" సమస్యలు తీవ్రమైనవి వుండివుంటాయి. అటువంటప్పుడు మీరు ప్రత్యేకమైన సలహా పొంది మీ జీవితాల్ని సుఖవంతంగా చేసుకొనడానికి ప్రయత్నించాలి.

ఈ వ్యాసం ముగించే ముందర "సెక్స్" సుఖం పొందేందుకు భార్యాభర్తలు చేయవలసిన పనులు విడివిడిగా వివరిస్తా :

భర్త కర్తవ్యాలు

అప్పుడప్పుడు మీరు మీఆవిడను యింటి పనులనుంచి, బాధ్యతలనుంచి,పిల్లల గొడవ నుంచి దూరంగా తీసుకు వెళ్ళండి. ఆవిడకు తెలియకుండా ముచ్చటైనవేమైనా కొని ఆవిడ కిచ్చి ఆశ్చర్యం, సంతోషం కలిగించండి.

వచ్చే సంచికలో



ఆవిడంటే మీకు చాల యిష్టమని తెలియచేయాలి. కష్టపడి ఆవిడ ఇంటిపను లన్నీ చేసుకుంటూవుంటే ఆవిడ పనుల్ని మెచ్చుకుంటూ వుండాలి. ఆడవాళ్లు చాల అల్పసంతోషులు. వాళ్ళని మెచ్చుకుంటే వాళ్ళకి ఎంతో ఆనందంగా వుంటుంది. వంట చెయ్యడం, పిల్లల్ని చూడ్డం, ఇంటిబాధ్యత నిర్వహించడం ఆడవాళ్ళ శక్తుల్ని తోడేస్తూ వుంటాయి. ఆడది కష్టపడుతూ వున్నట్టు మగవాడు గుర్తించకపోతే ఆవిడకు ఎంతో బాధ కలుగుతుంది. కోపం, అసహ్యం కూడా కల్గుతాయి, ఆవిడ పనిచేస్తున్నందుకు ఆవిడను మెచ్చుకోవడం మరచిపోకూడదు. చాలా కష్టమైన పనుల్లో ఆవిడకి సాయంచేస్తూ వుండాలి.

ఆవిడ లేకపోతే మీరు వుండలేరని ఆవిడకు తెలియచెయ్యాలి. ఆడవాళ్ళని జయించేందుకు "ముద్దు" బ్రహ్మాండమైన ఆయుధమనవచ్చు. వాళ్ళమీద యిష్టం తెలియజేస్తూ

ముద్దుపెట్టుకుంటూ వుండాలి. ముఖ్యంగా 'సెక్స్' సుఖం కలగాలంటే "సెక్స్" క్రియకు ముందర, తర్వాతకూడా మగవాళ్ళు ఆడవాళ్ళని తియ్యటి మాటలతోటి, ముద్దులతోటి చాలసేపు తృప్తిపర్చాలి. మగవాళ్లు కేవలం "సెక్స్" క్రియతో తృప్తి పడిపోతారు. కాని ఆడవాళ్ళకు "సెక్స్" క్రియ ఎంత ముఖ్యమో, తియ్యటి మాటలు, ముద్దులూకూడా అంత ముఖ్యమే. ఈ విషయం మగవాళ్లు గుర్తిస్తే వాళ్ళ భార్యలకు ఎక్కువ సంతోషం కలిగే అవకాశా లున్నాయి.

భార్య విధులు

భార్య చేయవలసిన పనులు :

ఆడవాళ్లు ఆకర్షణీయంగా వుండేందుకు ప్రయత్నించాలి - ముఖ్యంగా రాత్రివేళ భర్త దగ్గరకు వెళ్ళేప్పుడు అందంగా కన్పించేందుకు ప్రయత్నించాలి. కొంతమంది ఆడవాళ్లు మంచి చీరలు ఎవరేనా యింటికి వచ్చినప్పుడో, పొరుగువాళ్లు చూసేందుకో, ఎక్కడికేనా వెళ్ళేటప్పుడో కట్టుకుంటారు, మొగుడు దగ్గరకు నలిగిపోయిన మామూలు కట్టుడు చీరలతో వెడతారు. ఇది చాల పొరపాటు. భర్తను సంతోషపెట్టడానికి ఆడవాళ్లు అన్నివిధాలా ప్రయత్నించాలి. భర్త దగ్గరకు ఎప్పుడూ చింకిరిగా వెళ్ళకూడదు.

మొగుడుతో అస్తమానం విసుగ్గా మాట్లాడకూడదు. మొగుడు యింటికి రాగానే ఇంట్లో గొడవలు చిరాకెత్తించేవి చెప్పొద్దు. ఏవైనా ముఖ్యమైన కబుర్లు చెప్పండి. సరదాగా మాట్లాడండి. గొడవలేవైనా వుంటే తర్వాత చెప్పొచ్చు.

మీకు "సెక్స్" అంటే యిష్టమున్నట్టు మీ ఆయనకు తెలియచెయ్యండి. మీకు "సెక్స్" సుఖం తృప్తి కలిగిస్తున్నట్టు ఆయన్ని మెచ్చుకోండి. మీ అంతట మీరే ఆయన దగ్గర నుంచి "సెక్స్" సుఖం అప్పుడప్పుడు కోరుతూ వుండండి. మీ దృష్టిలో మీ ఆయన చాల గొప్ప వాడన్నట్టు మీ ఆయనకి తెలియచెయ్యాలి. ఆయన్నిగురించి చులకనగా అందరిలోనూ మాట్లాడకండి. మీకెంత కోపం కలిగినా ఆయన్నిగురించి చులకనగా మాట్లాడకూడదు. ఆయన సన్నమనో, లావుఅనో, పొట్టిఅనో, నలుపుఅనో మీరు ఎత్తిపొడిస్తే ఆయన జీవితంలో తీరని బాధకలుగుతుంది. ఆయ నింక మీతో సుఖపడలేరు. మీరంటే ఆయనకింక నమ్మకం వుండదు. అనవసరంగా మీ దాంపత్య సుఖం దగ్ధమైపోతుంది. అందుచే ఎప్పుడూ ఆడవాళ్లు భర్తలను గౌరవించడం అలవాటు చేసుకోవాలి. పొరపాటునైనా చులకనమాట అనకూడదు.

ఒకరినుంచి ఒకరు "సెక్స్" సుఖం పొందేందుకు ప్రయత్నించడమే కాకుండా ఒకరికొకరు ఎక్కువగా "సెక్స్" సుఖాన్ని యిచ్చేందుకు ప్రయత్నిస్తే మీ దాంపత్య జీవితంలో నూతనాధ్యాయం ప్రారంభమవుతుంది. ●

● *ఇంటి యజమానురాలి కంటే యజమానికే సమస్యా లెక్కువ. వాటితో ముఖ్యమైంది యజమానురాలు.*

పెళ్లయినవారికి 'సెక్స్' పరీక్ష

● ఆడవారికి, మగవారికి వేర్వేరుగా ప్రశ్నలు యివ్వబడ్డాయి. 8 ప్రశ్నలకు పైగా మీ సమాధానం "ఉహూఁ" అయితే "సెక్స్" సుఖాన్ని మీరు విరివిగా యివ్వగలరు. 7 ప్రశ్నలకే మీ సమాధానం "ఉహూ" అయితే కొద్ది ప్రయత్నంతో మీరు యింకా ఎక్కువ సుఖాన్ని యివ్వగలరు. 5 ప్రశ్నలకు పైగా మీ సమాధానం "ఊఁ" అయితే మీరు వెంటనే ప్రత్యేకంగా సలహా పొందడం అవసరం.

ఆడవారికి ప్రశ్నలు

1. మీ భర్త "సెక్స్" క్రియకు కుతూహలం చూపినపుడు సాధారణంగా మీరు తలపోటుగా వుందనో, అలసటగా వుందనో అంటూంటారా
2. "సెక్స్" క్రియలో మీకు ఏది ఎక్కువ ఆనందం కలిగిస్తుందో, ఏది మీకు యిష్టం లేదో మీ భర్తతో చెప్పడానికి సిగ్గుపడి, చెప్పడం మానేశారా ?
3. మీ చుట్టాలదగ్గరా, స్నేహితుల దగరా మీ భర్తను గురించి మీరు చులకనగా మాట్లాడుతూ వుంటారా ?
4. మీ భర్తను గురించి కాకుండా, ఇతర మగవాళ్ళను గురించి మీరు గొప్పగా మాట్లాడుతూ వుంటారా ?
5. మీ భర్త మీకు అద్భుతమైన "సెక్స్" సుఖం కలిగిస్తున్నట్టు మీ భర్తతో చెప్పకుండా వున్నారా ?
6. రాత్రి పొద్దుపోయేదాకా యింటి పనులు చేసుకుంటూ, మీ భర్తతో సరదాగా కాలం గడిపేందుకు మీరు తీరిక చేసుకోరా ?
7. రోజల్లా పనిచేసి యింటికి అలసివచ్చిన భర్తచే మీరు యింటి పనులుకూడా చేయిస్తూవుంటారా ?
8. మీకు యిష్టంలేని పనులు మీ భర్త చేసినప్పుడు శిక్షగా "సెక్స్" సుఖం యివ్వడం నిరాకరిస్తూ వుంటారా ?
9. మీ భర్త సరదాకోసం కాకుండా, మిగతా ఆడవాళ్ళకు ఈర్ష్య కలిగించడం కోసమే మీరు మంచి మంచి బట్టలు వేసుకుంటారా ?
10. పిల్లలు పుట్టిన తర్వాత మీ భర్తతో మీరు సరదాగా కాలం గడపడం మానేశారా ?

మగవారికి ప్రశ్నలు

1. మీ ఆఫీసు కాగితాలు యింటికి తీసుకొచ్చి రాత్రి చాలసేపు అయ్యేదాకా

మీరు పనిచేస్తూ వుంటారా ?

2. మీ ఆవిడకు తెలియకుండా ఏవైనా వస్తువులు కొని, మీరు మీ ఆవిడకిచ్చి ఆనందం, ఆశ్చర్యం కలిగించి చాలా కాలమయి పోయిందా ?

3. ఇతరుల ఎదురుగా మీ ఆవిడను మీరు నిందిస్తూ వుంటారా ?

4. మీ ఆవిడను అప్పుడప్పుడు సరదాగా సినిమాకో, షికారుకో తీసుకువెళ్ళేందుకు మీరు విసుక్కుంటూంటారా ?

5. ఇంటిదగ్గర మీరు తీరికగా వున్నప్పుడు కూడా మీ ఆవిడ యింటి పనులు అతి కష్టంతో చేసుకుంటూంటే మీరు మీ ఆవిడకు సాయంచేయకుండా చూస్తూ వూరుకుంటారా ?


6. మీ మెప్పుకోసం మీ ఆవిడ కష్టపడి ఏవైనా చేస్తే మీరు మెచ్చుకోడం బదులు వంకలుపెడుతూ వుంటారా?

7. మీకు "సెక్స్" అనుభవం కావలసినప్పుడు తప్ప యితర సమయాల్లో ఎప్పుడూ మీ ఆవిడతో శృంగారంగా మాట్లాడరా ?

8. "సెక్స్" క్రీడ అయిపోయిన వెంటనే మీ ఆవిడతో ప్రేమగా కబుర్లు చెప్పకుండా మీరు పక్కకు తిరిగిపోయి నిద్రపోతారా ?

9. మీ ఆవిడకు అభిలాషగా వుందని మీకు తెలిసినప్పుడు కూడా మీరు "సెక్స్" క్రియంటే కుతూహలం చూపించరా ?

10. మీ ఆవిడ మీకు "సెక్స్" సుఖంచాలా యిస్తున్నట్టు మీ ఆవిడతో మీరు చెప్పడానికి నిర్లక్ష్యంచేశారా ?



మీ పదాటోపం

1. ఈ క్రింది మాటలలోని విశేషం ఏమిటో కనిపెట్టండి :
బలాకము, కుసుమము, ఎడద, రమాధవుడు, కాననము, పావురాయి, మకరందము, ముదిమి, రహదారి, తామరసము.

టైమెంత ?

2. గడియారం కేసి చూడకుండా చెప్పండి : ఆరు, ఏడు గంటల మధ్య గంటల ముల్లు, నిమిషాల ముల్లు ఎప్పుడు కలుసుకుంటాయి ?

మెథడుకు మేధ

3. ఈ క్రింది హెచ్చవేతలో "క" ల బదులు ఏ అంకెలు వేస్తే సరిపోతుంది ?

```
    2 క క
    క 3 క
    -----
    క 6 క
  8 క క
క క క 6
-----------
క క క క 7 7
```

సూచన : హెచ్చించే సంఖ్యకు, హెచ్చింపబడే సంఖ్యకు చివర అంకెలు 7-1 గాని, 9-3 గాని వెయ్యండి.


డ్రూ డి ల్స్.

వెనక పేజీలోని డ్రూడిల్స్ కనిపెట్టిన మహానుభావుడు రాజర్ ప్రైస్ అనే దొర. జాగ్రత్తగా చూసి వాటి అర్థం కనుక్కోండి. అర్థం దొరక్కపోతే 118 వ పేజీ చూడండి.

జవాబులు : 1. ఈ మాటలలో ఒకటో, రెండో అక్షరాలను తీసివేసినా అర్థం మారదు. అలా తీసివేయగా మిగిలే మాటలు : బకము, సుమము, ఎద, మాధవుడు, కాన, పారాయి, మరందము, ముది, దారి, తామర.

2. ఆరు ముప్ఫయి రెండు నిమిషాలకు.

3. రెండువందల అరవై ఏడును ఎనిమిది వందల ముప్ఫయి ఒకటితో హెచ్చిస్తే రెండు లక్షల అరవై ఒక్క వేల ఎనిమిది వందల డెబ్బయి ఏడు వస్తుంది.



డ్రూడిల్స్ : వెనుక పేజీలో చూడండి

షుక్రియా

దోస్త్
కటిక చీకట్లో కళ్ళ కడ్డంగా కన్నీళ్ళతో
ఒంటరిగా తల వొంచుకు వెళ్ళిపోతున్న
కేశవరావ్‌ని
ఆగమన్నావ్
స్నేహం పన్నీటిలో ముంచెత్తి
ఆజ్ఞాపించావ్
నరాల్ని మీటి గీతం ఆలపించమన్నావ్
అబ్బ, అంతకంటేనా, అవశ్యం
నాదబ్రహ్మ సంగీతాన్ని వినిపిస్తా నా గీతంలో
గడ్డిపరకల్ని సైతం నాగుబాములుగా తల లూయిస్తాను
గడమీద గడసాని పడిపోకుండా చేస్తాను
ఈ అక్షరాల శిలలకి శాపవిముక్తి చేస్తాను
మాయ తివాసీమీద మరో తీరానికి తీసికెడతాను
భావాల పంజరంలో చిలకల్ని పలికిస్తాను
పరిస్థితుల్ని ఇష్టంవచ్చినట్లు నృత్యం చేయిస్తాను
పాడుపడి శిథిలమై చీకటి జీరాడే యీ లోకంలో
ఒక్కొక్క కొవ్వొత్తి ఆశతో వెలిగిస్తాను
జీవితంనిండా విచ్చలవిడిగా పెరిగిన బ్రహ్మజెముడికి
గులాబీలు పూయిస్తాను
బ్రతకడంలో థ్రిల్ చూపిస్తాను
కాని, ఆన
ఈ అర్థరాత్రి ఒక్కక్షణం
నా గొంతు విప్పేముందు
సప్త సముద్రాల్ పోటెత్తడం ఆగిపోవాలి
నదులు కాసేపు ప్రవహించడం మానుకోవాలి
మీ ఇళ్ళలో దీపాల్ని ఆరిపెయ్యాలి
గుసగుసలు మానెయ్యాలి
ఎక్కడి వాళ్ళక్కడే నిలిచిపోవాలి
ఒక్క క్షణం
కన్నీటిలో కారుచిచ్చు రగుల్కొంటుంది
ఆనంద బాష్పాల అమృతం ఆవిర్భవిస్తుంది
ఖామోష్

కేశవరావు

ఆర్యా,

జ్యోతి మొదటి సంచికలో "తెలుగోపనిషత్" చదివి ఆనందించాను గాని, రాసినాయన తెలుగువాళ్ళ లక్షణాలలో ముఖ్యమైన మరి కొన్నిటిని మరిచిపోయారు. వాటిలో ఒకదాన్ని ఈ క్రింద పొందుపరుస్తున్నాను.

గొప్పవాళ్ళను తెలుగువాళ్ళలో జమకట్టుకోవడం తెలుగువాడి ముఖ్యలక్షణం. గొప్ప తెలుగువాళ్ళని కనిపెట్టడానికి ఒక సులభోపాయం వుంది. గొప్పవాళ్ళ జాబితాను ముందు తయారుచేయాలి; తరవాత వాళ్ళ పుట్టు పూర్వోత్తరాలలో తెలుగుదనంకోసం ఆరా తీయాలి. అయితే బాగా తెలుగువాళ్ళని ఈ జాబితాలోకి రానివ్వకూడదు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్ తెలుగువారైనప్పటికి పేరులో అరవదనం వుంది గనుక గొప్పవారే. హిందీ సినిమాల్లో జైరాజ్ తెలుగువాడే. శంకర్ - జై కిషన్‌లలో ఒకాయన తెలుగువాడు. వహీదా రహమాన్ తెలుగు తార. నిజమేకాని —

ఇతర ప్రాంతాలకు వెళ్ళిపోయి గొప్పవాళ్ళయి పోయిన తెలుగువాళ్ళని చూసి తెలుగువాడు ఆట్టే గర్వించడు. కనక ఇంకా గొప్ప తెలుగువాళ్ళ కోసం అన్వేషణ సాగిస్తాడు.

"లాల్ బహదూర్ శాస్త్రి తెలుగువాడల్లేనే వుండే. సినిమా కథలు రాసే పండిట్ ముఖ్‌రాంశర్మ, మ్యూజిక్ డైరెక్టరు సలీల్ చౌదరి తెలుగుదేశంనుంచే వెళ్ళివుంటారు. శరత్‌బాబు బెంగాలీలో రాసినా మనవాడే అయివుండాలి. లేకపోతే ఆ తెలుగు వాతావరణం ఇంకోడికెలా వస్తుంది ?" ఇలా పోయిపోయి, సోమర్‌సెట్ మాఘం ఇంటిపేరు సోమరిశెట్టి అయివుంటుందని అనుమానించడందాకా పోగల స్తోమత ఒక్క తెలుగు వాడికే వుంది.

త్యాగరాజుని అరవ్వాళ్ళు ఆరాధించేస్తున్నారని పసికట్టేదాకా ఆయన పాటలకి తెలుగుదేశంలో ఏమంత ప్రకాస్తి ఏర్పడినట్టు తోచదు.

— తెలుగు ఫెలో

చైత్రయాత్ర

నిర్మాణంలో ఉన్న చిత్రాలు

అనురూపా వారు ఒక సాంఘిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇంకా పేరు నిర్ధారించలేదుగాని "అనురాగం" కావచ్చునేమో అని దర్శకులు రామినీడు అన్నారు. ఈమధ్యనే మరొక పాటను - భానుమతి పాడిన ఆత్రేయ రచనను - రికార్డు చేశారు. ఈ పాట సినిమాలో పతాక సన్నివేశం దరిదాపులలో వస్తుందట. ఇంతకు ముందే రెండు పాటలు రికార్డు అయ్యాయి. ముహూర్తం నాటిది భానుమతి పాడిన పిల్లల పాట"సన్నజాజి పూవులోయ్, సంపెంగ తీవలోయ్"అన్నది. మల్లాది రామకృష్ణ సాహిత్యం. రెండవది ఆత్రేయ రచనే. ఘంటసాల పాడారు. ఈ పాట రంగస్థలంపై హరనాథ్ పాడుతున్నట్టు చిత్రీకరణ జరుగుతుందట. ఇది మీరు చదివేసరికి మూడు పాటల చిత్రీకరణ పూర్తయివుంటుంది.

ఈ చిత్రానికి సంగీతరి పెండ్యాల. భానుమతి కంఠం, పెండ్యాల సంగీతం కలియడం యిదే మొదటిసారి. (ఎన్నో సంవత్సరాల క్రిందట "గృహప్రవేశం" రోజుల్లో పెండ్యాల సహాయ సంగీత దర్శకునిగా వుంటున్నప్పుడు ఒకసారి కలిసినా, అది సంగీత దర్శకునిగా కలియడం కాదు.) "నా మనసులో వున్నది వరసగా మలుస్తున్నారు పెండ్యాల" అని భానుమతి, "నేను చెప్పిన సంగతు లన్నిటికీ కొత్త శోభలు కూర్చుతున్న దీ అమ్మాయి కంఠం" అని పెండ్యాల మురిసిపోతున్నారనుకుంటాను. ఇటువంటి అత్యుత్తమ కళాకారులు యిద్దరు కలియడం అందరికీ ఆనందం కదా!

ఈ చిత్రానికి సమకూడిన తారాగణం: నాయికా నాయకులు భానుమతి, గుమ్మడి కాక జి. వరలక్ష్మి, జానకి, హరనాథ్, రేలంగి, గిరిజ, వాసంతి, ఛాయాదేవి, పేకేటి, రమణారెడ్డి, చలం, మోహన్‌దాసు. కళ రాజేంద్రకుమార్. ఛాయ నాగేశ్వర్రావు. ఇటువంటి తారాగణంతో, యింతటి సాంకేతిక బలంతో, రామినీడు సారథ్యంతో చిత్రం యెంతో బ్రహ్మాండంగా వుండాలి.



అభినేత్రికి అందమైన అంత్యప్రాస

ఆ మధ్య విజయ, వాహినిలో కుమార్ వేసిన జమీందారు యింటి సెట్టులో షూటింగ్ జరుగుతుండగా వెళ్ళి చూశాను. సెట్ చాలా అధునాతనంగా, అందంగావుంది. భానుమతి, గుమ్మడి, హరనాథ్, రమణారెడ్డి, రేలంగి, జి. వరలక్ష్మి మున్నగువా రంతా ఈ సెట్పై పనిచేశారు.

పి ఎ పి చిత్రం

కొన్ని రోజుల క్రిందట ప్రత్యగాత్మను కలుసుకొనడానికని ప్రసాద్ అర్ట్ పిక్చర్స్‌వారి ఆఫీసుకి వెళ్ళాను. వారు లేరని తిరిగి వచ్చేస్తుండగా అప్పుడే యింటినుంచి తిరిగి వస్తున్న ప్రత్యగాత్మ యెదురై లోనికి తీసుకువెళ్ళారు. మధ్య గదిలో సంగీత దర్శకులు చలపతిరావు తబలా పరివేష్టితులై వుండడం చూసి నేను ప్రశ్నార్థకంగా ప్రత్యగాత్మ వంక చూశాను.

ఆ వరస యిరుసులలో పడి నలిగి పోతున్నారు కాబోలు చలపతిరావు నా రాకను గమనించలేదు.

వారి తదుపరి తెలుగు చిత్రానికి మొదటి పాట తయారు చేస్తున్నామని చెప్పి యిది సరదా పాట అని కూడా అన్నారు.

ఈ పాటను మార్చి నెలాఖరు లోగా రికార్డు చేస్తామని అన్నారు. రచయిత యెవరో యింకా నిర్ణయించలేదట. ఇంకెవరు అయివుంటారు? కామెడీసాంగ్ అన్నారు కదా! అయితే ఆరుద్ర, కాకపోతే కొసరాజు అని నా వూహ. ప్రత్యగాత్మతో మాట్లాడి బయటకు వచ్చేస్తుండగా చలపతిరావుగారు నన్ను గమనించి కూర్చోబెట్టి ఆప్యాయంగా పలకరించి, చూచాయగా అనుకుంటున్న వరసలు రెండు మూడు వినిపించి, రికార్డింగ్ నాటికి తప్పక రావాలని హెచ్చరించి పంపించారు.

ప్రత్యగాత్మతో మాటలాడడంలో తెలిసిన తక్కిన విషయాలు: సంగీత ప్రధానమైన ఈ తెలుగు చిత్రంలో నాయికా నాయకులు కృష్ణకుమారి, నాగేశ్వరరావు. నిర్మాణమంతా హైదరాబాదులోనే జరుగుతుంది. నృత్య దర్శకత్వం హీరాలాల్‌కి వప్పగించారట. కాబట్టి ఈ చిత్రంలో నృత్యాలకు ప్రాముఖ్యం వుంటుందని నా అంచనా. ప్రఖ్యాత హిందీ కథకులు గుల్షన్ నందా వ్రాసిన పత్థర్-కీ-హోంట్ ఈ చిత్రానికి ఆధారమట. సంభాషణలు ఆత్రేయ. దర్శకత్వం, తెరకు అనుసరణ ప్రత్యగాత్మే.


చిత్రంలోని మొదటి సీను గురించి ప్రత్యగాత్మ విపులంగా చెప్పారు. అందులోని విషయం కళాకారుడూ, కళా ప్రియుడు అయిన నాయకుడు ఒక ప్రమాదపు ప్రభావ వశాత్తు మతి స్తిమితం కోల్పోవడం. వారు

• ఒక సినిమా నటుడు : "నేనసలు మొదట్లో రాజకీయాల్లోకి పోదామా, నటుణ్ణవుదామా అని మథన పడ్డాను. చివరికి ఏదైనా ఒకటేగదా అని నటుణ్ణయ్యాను."



గట్టిగా శేత కొమ్మల కులుకు నిన్ను
రొట్టెముక్కల మధ్యను పెట్టి రనుచు
ఏల ఇట్టుల చింతింతువే టొమాటో?

అన్నపూర్ణావారి "చదువుకున్న అమ్మాయిలు" లో



అతివ లిద్దరి మధ్య నా గతిని గనుమ !
హాస్య రసభరితమైన ఒక సన్నివేశం

చెబుతుంటేనే యింత హృద్యంగా వుంది. ఇక తెరకెక్కిన తరువాత యెంత చక్కగా వుంటుందో.

వారే మరొక విషయం కూడా తెలిపారు. ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌వారు శ్రీ ఎల్వీ ప్రసాద్‌గారితో కలిసి "కులగోత్రాల"ను హిందీ, తమిళ భాషలలో పునర్నిర్మించ నున్నారట. తమిళ చిత్రంలో శివాజీ, సరోజా, య(ఎ)స్వీ రంగారావు నటించ నున్నారని వార్త. సంగీతం కె. వి. మహాదేవన్ నిర్వహిస్తారని అధికార వార్త. హిందీ చిత్రానికి ఒక్క రాజేంద్రకుమార్‌నే బుక్ చేశారు. నాయిక వేషం యెవరికి దక్కుతుందో యింకా తెలియదు. ఈ చిత్రానికి సంగీతం రోషన్ సమకూరుస్తారు.

కొత్త పాటలు

కొన్నేళ్ళుగా ప్రైవేటు రికార్డులంటే బూతు కామికప్పు అనే అర్థం ప్రజలలో ప్రబలింది - సకారణంగానే. అందులో కొన్ని మరీ అసహ్యంగా, పచ్చి బూతుగా, జుగుప్స కలిగించేటట్టుగా, చిన్న చిన్న పిల్లల మనసులు చెడేటట్టుగా వున్నాయి. అటువంటి రికార్డుల రొద యిటీవల తగ్గింది. దీనికి కొంతవరకు కారణం ఒకానొక అసహ్యపు రికార్డుమీద పోలీసువారు తీసుకున్న చర్యేనని నా అనుమానం, ఆ పర్యవసానానికి భయపడో. శ్రోతల కోరికలపై కొత్తగా యేర్పడిన భక్తివల్లనో ఈ మధ్య మంచి ప్రైవేటు రికార్డులూ వస్తున్నవి. వాటిలో మచ్చుకు మూడు. మొదటిది- రెండు జానకీ శ్రీనివాస్‌ల యుగళ గీతాలు ఉన్నది. జి.ఇ. 37534. రాజశ్రీ రచనలు, శ్రీరాం వరుసలు ఆధునిక పద్ధతిలో అందంగావున్నాయి. మరొక రికార్డు జి. ఇ. 37538. ఇందులో వున్నవి జానకి పాడిన ఒక జావళి, ఒకపదం. ఆనంద్‌కుమార్ మాటలు, అంతరాత్మ, సాలూర్ కటీర్ షాల వరుసలు సంప్రదాయ సిద్ధమైన పద్ధతిలో సరసంగా వున్నాయి. మరొక-రికార్డులో ఎన్. 96225- ఘంటసాల సోలో గీతాలు. ఆరుద్ర సాహిత్యం, ఘంటసాల సంగీతం జానపద శైలిలో కమ్మగా వున్నాయి. ఇటువంటి మేలైన పాటలు సినిమాలకైనా భూషణప్రాయాలు.

పెంపుడు కూతురు

గత మాసం మొదటి రెండు వారాలలో రెండు తెలుగు చిత్రాలు విడుదలైనాయి. చిత్రాలు అంతంతమాత్రంగానే వున్నా, రెంటిలోను సంగీతంమాత్రం బలు సొగసుగా వుంది. మొదట విడుదలైన చిత్రం పద్మినీవారి సాంఘికం "పెంపుడు కూతురు"

ఈ చిత్రం చూసినవారు గుర్తుపెట్టుకునేవి జానకి గుడ్డిపిల్లగా చూపిన నటన. ఐ. రా. కృష్ణమూర్తి కలం నుంచి వెలువడిన (తర్కానికి అందని) కథ, నవరసోపేతమూ, రసకల్లోలితమూ అయిన టి. జి. లింగప్ప సంగీతం, పూర్వపరాలకు పొత్తు కుదిరించకుండా విపరీతపు పోకడలు పోయిన బి. ఆర్. పంతలు దర్శకత్వం. ఈ అఖరిది సినీ ప్రపంచపు సప్త విచిత్రాలలో ఖచ్చితంగా ఒకటి.


మలుపులకు కొదువ లేని ఈ కథలో నాయకుడు రఘు. అతని తల్లి పార్వతమ్మ. తండ్రి తిరపతి. రఘూ, తిరపతి జూదగాళ్ళు. పాపం ఆ ఇల్లాలును అష్టకష్టాలు పెడతారు. ఇటువంటి నికృష్టపు పని చేయడం వలన హీరో పాత్ర చాలవరకు దెబ్బతిన్నది. తండ్రీ కొడుకులు కలసి తల్లి చనిపోయిన వెంటనే ఆమె నగలు ఉమకు (రఘు చెల్లి) తెలియకుండా తీసి, సరి సమానంగా పంచుకొని జూదాని కుద్యుక్తులు కావడంతో ఆ పాత్రలోని ఉదాత్తత పూర్తిగా నశించింది.

ఉమ కథాదిన లేకపోయినా కథాంతానికి ఉత్తమ యిల్లా లవుతుందని ముందే తెలుస్తుంది. ఈ అమ్మాయి వాసు అనే ధనిక యువకుణ్ణి ప్రేమిస్తుంది. పెళ్ళి చేసుకుంటుంది. తరువాత కొద్దిరోజులకు వాసు అమెరికా వెడతాడు. వెళ్ళాలి మరి. లేకపోతే కథ నడవదు. వాసు తిరిగి వచ్చేసరికి అతని చెల్లెలు మంజులకు కళ్లు పోవడం, ఆమెకు తను ద్వేషించే రఘుతో వివాహం కావడం, అది ఆమె తెలుసుకొని రఘుని యింట్లోంచి వెళ్ళగొట్టడం, ఆమె నర్సింగ్ హోమ్‌లో చేరడం, ఉమ యింట్లోంచి వెళ్ళగొట్టబడడం, ఒక సినీ ధర్మాత్ముని చెంత జేరి కొడుకుని కనడం మొదలైన తతంగమంతా జరుగుతుంది.

వాసు తిరిగి వచ్చేస్తాడు. ప్రేక్షకుల ప్రాణాలు కుదుటపడేలా అందరూ కలుసుకుంటారు. ఇంతలో మంజులకు దృష్టి తిరిగి వచ్చేస్తుంది. ఈ కట్టుకు కథలో రేలంగి గుణాలను వెంటాడడం, రామారావు కుస్తీ పట్లు మొదలైన పెట్టుడు హాస్యం లేకపోతే బాగుండేది. ఈ కథగాపులగం మరికొంత సయించేది.

ప్రధాన పాత్రధారులు జానకి, రామారావు, దేవిక, హరనాథ్ బాగా నటించారు. ఈ రెండవ జోడీ ప్రేయసీ ప్రియులుగా నప్పకపోవడం వారితప్పు యెంతమాత్రమూ కాదు. చిన్న పిల్లలా కనపడదామని దేవిక చాలా ప్రయత్నించింది. కాస్త హెచ్చు స్థాయిలో మాట్లాడడం, చిలిపి వేషాలేయడం మొదలైన చేష్టలు. అవి చాల మట్టుకు చేష్టలుగానే వుండిపోయినవి.

హాలులో గడిపిన రెండున్నర గంటల కాలంలో నిజంగా హాయిగొలిపే నిమిషాలు లింగప్ప చలవవే. బిగువైన లీల జావళి, కేవలం పియానో (! ఆశ్చర్యార్థకము) విని పించే జానకి పియానో పాట, భావయుక్తంగా సుశీల పాడిన సోలో, హుషారెత్తించే మొదటి ఘంటసాల బృంద గీతం - ఒక దాన్ని మించి మరొకటి వున్నాయి. కొసరాజు, అనిసెట్టి పాటలు బాగానే వున్నా, కథా గమనానికి అన్ని విధాలా తోడ్పడింది సి. నారాయణరెడ్డి వ్రాసిన మూడు గేయాలు.



ఒకరు వినరు, ఒకరు అనరు; ఇహ మనం చేయగలిగింది కళ్ళు మూసుకోవడమే.!

"చదువుకున్న అమ్మాయిల" మధ్యా హీరో

వీటిలో ఉపయోగించబడిన ప్రతి మాటకు ఒక సార్థకత వుంది.

జావళికి గోపాలకృష్ణన్ సమకూర్చిన నాట్యం చాల పేలవంగా వుంది. వి. రామమూర్తి ఛాయ కన్నులకు విందైనది. నరసరాజు సంభాషణలు కొంత కొత్తగా, కొంత పాతగా, అక్కడక్కడ అతికినట్లు వున్నవి. ఒకవేళ ఈ అతికినట్లుగా వున్నవి వారివి కావేమో!

వాల్మీకి

రెండవ చిత్రం జూపిటర్ వారి పౌరాణికం (?) "వాల్మీకి". ఇందులో ఆకర్షించేవి వాల్మీకిగా రామారావు నటన, ఘంటసాల సంగీతం మాత్రమే.

రత్నాకరుడు బందిపోటు దొంగ, రాకుమారి కల్యాణి అతనిని ప్రేమిస్తుంది. రత్నాకరుడు, తార (మరొక బందిపోటు కూతురు) పరస్పరం ప్రేమించుకుంటారు. కథ యింతవరకు రాబిన్‌హుడ్ లేక బాదల్ లేక జయంమనదే. తార రత్నాకరుల కల్యాణ సమయానికి కల్యాణి, దుందుభి అనే దుష్టుడు మరణిస్తారు. ఇదొక ఘట్టం.

లక్ష్మీదేవివలన ప్రోత్సహించబడి నారదుడు రత్నాకరునికి పాపపుణ్యాల మర్మాన్ని తెలియజెప్పి మంత్రోపదేశం చేయడం మరొక ఘట్టం. చివరి ఘట్టం తపస్సుచేస్తూ వల్మీక గర్భితుడైన రత్నాకరుని చెవిలో నారదుడు తారక

మంత్రం ఊదడం, అతని తపోగ్ని ప్రజ్వరిల్లి ఫలించడం, చివరకు రామాయణ గానం చేయడం. ఆ మధ్యలో యెక్కడో క్రౌంచ మిథున గాథ ఫొటో వుంటుంది.

ఈ కథనంలో వెంటనే తప్పులు 'దొరకకపోయినా కొన్ని చోట్ల వెలితిగా కనపడడం మాత్రం వాస్తవం. ఆ వెలితి కొట్టొచ్చినట్టు కనబడిన సన్నివేశం ఒకటి: తన పాపాన్ని అనుచరులు, తలిదండ్రులు, చివరికి ప్రేమించి పెళ్ళి చేసుకున్న భార్య కూడా పంచుకోరని తెలుసుకొని కుములుతున్న రత్నాకరునికి నారదుడు నారాయణ మంత్రం ఉపదేశించిన దృశ్యం అది. సకల జీవ నాడుల్ని సహితం కదిలించ వలసిన దృశ్యం నిర్జీవంగా తయారయింది. ఈ లోపంలో కొంత సంగీత దర్శకునిది. మిగిలినదంతా దర్శకులు సి. యస్. రావుది. మంత్రోపదేశ దృశ్యం ఆ మంత్రఘోషతో హృదయాలను కదిలించడమే కాకుండా ఆ పవిత్ర భావాన్ని ప్రేక్షకుల మనస్సులో కలిగించగలగాలి. ఇక్కడ ఈ హరి కథలో ఒక పిట్టకథ. ఆయిదారేళ్ళ క్రితం "సాక్షి గోపాల్'' అనే హిందీ చిత్రం వచ్చింది. అందులో నాయకునికి మంత్రోపదేశం 'జనమ్ జనమ్‌కీ పాప్‌కటే, భరమ్ కీ బాదల్ దూర్ హటే, జోముఖ్‌సేయిక్‌బార్‌కహే శ్రీకృష్ణం శరణంమమ' అనే పాటద్వారా జరుగుతుంది. చరణం, చరణం తరువాత "శ్రీ కృష్ణం శరణం మమ'' అని దిగువ స్థాయిలో గురువు అంటే శిష్యుడు పై స్థాయిలో అంటాడు. ఆ పవిత్ర నామ ఘోష హృదయాంతరాళంలో ప్రతిధ్వనించి ప్రత్యణువుని పునీతం చేస్తుంది. దీనికి కారణం సంగీత దర్శకుడు ఎస్. యన్. త్రిపాఠి. ఆమాత్రం ప్రజ్ఞ ఘంటసాలకు లేదనా? ఎందుకు లేదు. భేషుగ్గా వుంది. కాని ఎందుచేతనో దర్శక, సంగీత దర్శకులు కలసి ఆ అంతస్తుకోసం ప్రయత్నించలేదు.

నటీనటవర్గంలో కంటికి కనబడేది, ఇంటికి వచ్చిన తరువాత మనసులో నిలబడేది వాల్మీకిగా రామారావే. వృద్ధవాల్మీకిగా అతడు చూపిన హావ భావ ప్రకటనలు అదే వయసు భీష్ముని పోలిక యేమాత్రం కనిపించకుండా నేర్పుతో నిర్వహించారు. రాజసులోచన, లీలావతి, తలా ఒకటిన్నర పాటా పాడుతూ గ్లామర్ చూపించారు. కాంతారావు, రాజనాల, రఘురామయ్య, విష్ణు, విలను, నారదులుగా బాగా, నయంగా, మామూలుగా వున్నారు.

పాటలన్నీ యేదో విధంగా బాగానే వున్నాయి. "జలల జలల జలధర'' అన్న సుశీల పాట, జానకి, లీలల కంఠాలు అద్భుతంగా మేళవించబడిన "ముదముగనే దెపుడో'', ఘంటసాల, సుశీల యుగళ గీతం, ఘంటసాల భజన, సంగీతంలో సాహిత్యంలో సరసుల మెప్పునంద గలవు. రాగమాలికగా చేయబడిన రామాయణగాథ మనోహరమైన సంగీతం, మృదులమైన రచన.

తక్కిన సాంకేతికాంశాలు అంతగా హంగులు కావు.

● ఆ మధ్య కొన్ని చిత్రాలకు తాపీ, ఆరుద్రా కలిసి రచన చేశారు. "ఒకాయన తాపీ, రెండో ఆయన ఆదుర్దా" అని ఒక పెంకి ఘటం చమత్కరించింది.

మన్మోహన గానం

కొద్ది రోజుల క్రిందట మదన్ మోహన్ (బొంబాయి సంగీత దర్శకులు) ఎ. వి. ఎం. వారి "మన్మౌజీ" రీ రికార్డింగు కని మద్రాసు వచ్చారు. మన ప్రసిద్ధ నేపథ్య గాయకులు పి. బి. శ్రీనివాయిస్ వారితో యింటర్వ్యూ యేర్పాటు చేసి ఎ. వి. ఎం. స్టుడియోకి తీసుకువెళ్ళారు. ఆ మరుసటి దినం హోటల్లో వారిని మళ్ళీ కలుసుకున్నాము.



స్వర సమ్రాట్
మదన్ మోహన్

మొదటి రోజు రీ రికార్డింగు గొడవలలో ఉండీ కూడా మమ్మల్ని యెంతో ఆప్యాయంగా పలకరించారు. పలకరించడమే కాదు, తమ పనికి కొంత సేపు స్వస్తి చెప్పి ప్రక్కనే వున్న ప్రొజెక్షన్ హాలుకి తీసుకువెళ్ళి ఆ చిత్రంలో నాలుగు రీళ్ళు పాట లున్నవి వేయించారు. ఆ నాలుగు పాటలలోను వారి ప్రత్యేకత పారిజాత పరిమళంలా పలకరించింది.

ఈనాడు హిందీ సంగీతంగా చెలామణీ అవుతున్న గావుకేకలు, పెడబొబ్బలు, వాద్య సమ్మేళనపు ధణం ధణలు వారి సంగీతంలో మచ్చుకైనా వినరావు. ఇప్పుడే కాదు యెప్పుడూకూడా వారి సంగీతం అటువంటి వెఱ్ఱి పోకడలు పోలేదు. వారి ఆత్మ స్థైర్యం అటువంటిదీ, కార్యదక్షతా అటువంటిదే.

వారి మొదటి చిత్రం "ఆంఖే(". అప్పటి నుంచి యిప్పటిదాకా మదన్మోహన్ సంగీతంలో గమనించదగ్గవి రెండు. వారి ప్రత్యేక శైలి, సులభంగా తెలిసేటటువంటి వాద్యానుసరణ. వా రుపయోగించే వాద్య గోష్ఠిలో సాధారణంగా సితార్, సారంగ్ మొదలైన భారతీయ వాద్యాలే పుష్కలంగా వుంటాయి. ఇక వారు సమకూర్చే వరుసలు. వీటిలో కూడా చాలా మటుకు భారతీయ దృక్పథమే. భారతీయందనమే కనపడుతూంటుంది.

మరునాడు హోటలులో కలుసుకున్నప్పుడు ముందు రోజు చూచాయగా తెలిపిన విషయాలనే మరింత విపులంగా చెప్పారు. "పాటకు వరుస ఐదు పది నిమిషాల లోనే ఊహిస్తాను. మహా అయితే పావు గంట అవుతుంది. వాద్యానుసరణ అమర్చుకోడం, ఆ పాటను పాడబోయే కంఠానికనువైన సంగతులు సంతరించడం మరొక అరగంట పడుతుంది. అంతకన్న యెక్కువ సేపు తీసుకుంటే ఆ బలవంతపు బ్రాహ్మణార్థం పాటలో కనపడుతుంది.'' అన్నారు.

సినిమా పాటకు ఒకే రాగ మంటూ



ముఖపత్ర సుందరి

ఫొటోలు : భూషణ్





అట్ట మీద
బొమ్మలోని
గోడ మీద
బొమ్మలోంచి
తొంగిచూచు
అమ్మాయికి
మా కృతజ్ఞత

ఉండాలా అని శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు ఈ విధంగా జవాబిచ్చారు: "నిజానికి సినిమా పాటలకు ఒక రాగ మంటూ ఉండకూడదు. ఎందుకంటారా? ఒక రాగానికి యెన్నో నిబంధనలు, కట్టడులు ఉంటాయి. ఇవి యేర్పరచినవారు తెలివితక్కువ వారేం కారు. మేధావులే వారు. కాని వారి దృష్టిలో ఒక రాగ స్వరూపానికి రంగులు వేయడానికున్న కాల వ్యవధి మన కున్న మూడున్నర నిమిషాలు కాదు. అంతకు పదింతలకు పైగానే. ఇంతకాలంలో ఒక కళాకారుడు చూపే ప్రావీణ్యాన్ని, వేసే సంగతులను, కల్పించే స్వరాలను ఒక పద్ధతిలో, ఒక పరిధిలో వుంచడానికి అన్ని కట్టుబాట్లు అవసరమైనవి."

"కాని మన సినిమాలలోనో?" అని ప్రశ్నిస్తూ, తామే యిలా సమాధానించారు: "మన కున్నవి మూడు నిమిషాలు. ఈస్వల్ప కాలంలో రక్తి కట్టించాలంటే శాస్త్రీయ నిబంధనలు వేగలేని బంధనాలే అవుతాయి. సినిమా సంగీతానికి ప్రధానోద్దేశం మొదటి సారి విన్నపుడే ప్రేక్షకుని మనసు చూరగొనడం."

"కొన్నికొన్ని సన్నివేశాలలో-ముఖ్యంగా చారిత్రిక, పౌరాణిక చిత్రాలలో-కథ ననుసరించి నిర్దిష్ట రాగాల్నే ఉపయోగించవలసి వస్తుంది. అటువంటప్పుడు తగినంత లాలిత్యాన్ని అందులో జొనిపి దానిని ఉపయోగించడం సమంజసం. ఇటువంటి అరుదైన సన్నివేశాలకు తప్ప రాగ నియమం తక్కిన వాటికి వుండకూడ" దన్నారు.

"నేను ఒక పాటకు వరస చేసేటప్పుడు అది ఏ రాగంలో చేద్దామా అని ఆలోచించను. ఏ వరసలో చేస్తే దానికి లక్ష్య సిద్ధి కలుగుతుందో ఊహించి ఆ విధంగా చేస్తాను. అది ఒకే రాగంలో వుంటే సరే సరి. లేకపోయినా ఫరవాలే"దంటూ లలిత గీతానికి రక్తిసాధనే ధ్యేయమని పునరుద్ఘాటించారు.

డ్రూడిల్స్:

1. అప్పుడే కడిగిన వంటింట్లోకి అడుగుపెట్టిన ఇంటాయన
2. పళ్ళూడిన దువ్వెన; లేక నెరిసిన మీసం; లేక తిరగేసిన క్రావడి
3. పూ బంతి; తిరగేసిచూస్తే బంతి పువ్వు.
4. వృథాగా ఎక్స్‌పోజ్ అయిన ఫిలిమ్.
5. చేతగాని సాలీడు కట్టిన సాలిగూడు; లేక చిక్కుపడిన దారపు వుండ; లేక పికాసో పెయింటింగ్.
6. ఎనిమిది.

వారి సంగీతంతో సన్నిహిత సాంగత్యం లేనివారికి ఈ మాటలు వింతగా తోచవచ్చు. వీటిని బట్టి శాస్త్రీయత అంటే మదన్మోహన్‌కి గౌరవం లేదని, వారి సంగీతం కలగలుపుల మయం అని ఊహిస్తే అంతకన్న భ్రాంతి మరొకటి వుండదు. ముందే చెప్పుకున్నట్టు వారి సంగీతంలో "భార తీయందనాని"కే ప్రాముఖ్యం, శాస్త్రీయత అంతర్వాహినిగా వుంటుంది. రంజకత్వానిదే రాజ్యం. వారు తమకు శాస్త్రం క్షుణ్ణంగా తెలుసునని ప్రగల్భించకపోయినా వారి సంగీతంతో పరిచయం వున్నవారికి వారి శాస్త్ర పరిజ్ఞానం తెలియకపోదు. కొన్నిచోట్ల అవసరాన్ని బట్టి పాశ్చాత్యపు పోకడలను చూపించినా వాటిలో కొత్తదనం, మెత్తదనం రెండూ వుంటాయి. అంతకన్న సంగీతంలో యెవరు మాత్రం కోరేదేముంటుంది?

వారి రాబోయే చిత్రాలలో ముఖ్యమైనవి "జహనారా", "ఘజల్", ఎ. వి. ఎం.రివా తదుపరి చిత్రం.

పౌరాణిక చిత్రం

రాజ్యం పిక్చర్సువారు ఈ నెల 4 వ తేదీన కొత్త చిత్రం ప్రారంభించారు. ఇది విరాట పర్వం కథ. మొదటి రోజు ఇంద్రదర్బారుతో షూటింగు ప్రారంభమైంది. ఊర్వశి, అప్సరసలు నృత్య గానాలతో అర్జునుని సభకు ఆహ్వానించే ఘట్టం. అర్జున పాత్రలో రామారావు, ఇంద్రుని పాత్రలో లొల్లా సూర్యనారాయణ (కొత్త నటుడు). ఊర్వశి పాత్రలో పద్మినీ ప్రియదర్శిని నటించారు.

ఇప్పటికి నాలుగు పాటలు రికార్డయిన ఈ చిత్ర సంగీత దర్శకుడు సుసర్ల దక్షిణామూర్తి. మాటలూ, పాటలూ సముద్రాల రాఘవాచార్యులు. వెంపటి సత్యం నృత్యాలూ, టి. వి. యస్. శర్మ కళా సృష్టిస్తున్నారు: రెహమాన్ చిత్రీకరిస్తున్నారు; కమలాకర కామేశ్వరరావు దర్శకత్వం వహిస్తున్నారు.

సావిత్రి, రంగారావు, రేలంగి, దండమూడి రాజగోపాలరావు, మిక్కిలినేని, విజయలక్ష్మి, సంధ్య మున్నగువారు తారాగణంలో వున్నారు. ఈ నెలాఖరుకు మరో సెట్టుమీద పని జరగనున్న ఈ చిత్ర నిర్మాతలు—లక్ష్మిరాజ్యం, శ్రీధరరావు.

మెహబూబ్ వారి "సన్ ఆఫ్ ఇండియా" ఈ మధ్యనే ఆంధ్ర దేశ పర్యటన మొదలుపెట్టాడు. నిర్మాతలకు మంచి వుద్దేశాలు, సాంకేతిక బలగం, కావలసినంత డబ్బు వుండి కూడా ఈ చిత్రం యింత నిర్వీర్యంగా తయారవడం విచారించదగ్గ విషయం. కథ యేమిటో తెలుసా? ఆధునిక వేషంలో బాలనాగమ్మ. ఆ కొడుకు రక్షించేది తల్లిని కాదు తండ్రిని. ఒకటి కాదు వెతికి చూపాలంటే యెన్నో పోలికలున్నాయి. మాయలఫకీరూ వున్నాడు. గొండ్లసంగూ వుంది, ఆఖరికి తంబళ్ళపెద్ది కూడా వుంది.

మెచ్చుకో దగ్గవి: మాస్టర్ సజీద్ నటన, కుంకుం నాట్యం, నటన. నౌషాద్ పాటలు రెండు, అద్భుతంగా రికార్డు చేయబడ్డ గీతాదత్ క్లబ్ డ్యాన్సు పాట. అతి విచిత్రమైన విషయం: ఫరీదూన్ యిరాని ఛాయాగ్రహణచంద్రికకు ఈ చిత్రంలో గ్రహణం పట్టడం.

ఏదియేమైనా మెహబూబ్ అంటే గౌరవ భక్తి ప్రపత్తు లున్నవారు అవి పోగొట్టుకోవాలనుకుంటే ఒకసారి చూడవలసిన చిత్రం. ●

తుదిమాట

● ఒక తొంభై యేళ్ళ పండు ముసలిని చూసి మురిసిపోయి, ఆయన జీవిత విశేషాలు అడిగి తెలుసుకున్నాడో యువకుడు.

"భగవంతుడు దయదలచి మీకు మళ్ళీ యౌవనం ప్రసాదించి, నూరేళ్ళ జీవితం. మళ్ళీ బతకడానికి అవకాశం యిచ్చాడనుకోండి. ఈ సారేం చేస్తారు?" అని అడిగాడు.

ముసలాయన బుర్ర గోక్కుని ఒక్క నిమిషంపాటు ఆలోచించాడు.

"మధ్య పాపిడితో క్రాపింగు పెట్టుకుంటాను..." అన్నాడు ఉత్సాహంగా.

● "ఏరా ఇందాక నీ వాచీ కిందపడినట్టుంది, ఆగిపోలా?"

"ఆగిపోక, నేల లోపలికి పోతుందనుకున్నావా?"

● "నా మనస్సు మార్చుకున్నానోయ్."

"సంతోషం. ఇప్పుడన్నా బాగా పని చేస్తోందా?"

● ఒక ఆవు కాఫీ హోటల్లోకి వెళ్ళి "కాఫీ కావాలి" అంది.

సర్వర్ నిర్ఘాంతపోయాడు.

"ఏం? ఆవు మాట్లాడటమేమిటని ఆశ్చర్యపోతున్నావా?"

"అదికాదు. ఆవులు కూడా కాఫీ తాగుతాయా అని."

● జడ్జి: "నువ్వు పర్సు తీస్తుండగా చూశామని నలుగురు సాక్ష్యం చెబుతున్నారు. ఇప్పుడైనా ఒప్పుకుంటావా లేదా?"

దొంగ: "అయ్యా! సాక్షుల మాటలే మీరు నమ్మేటట్టయితే, నేను పర్సు తీస్తుండగా చూడలేదని సాక్ష్యం ఇవ్వగలవాళ్ళని నలభై మందిని పట్టుకురాగలను."

● ఒకరంటే ఒకరికి పడని ప్రసిద్ధ అమెరికన్ గాయనీమణు లొకసారి కలుసుకున్నపుడు ఒకావిడ చెప్పింది:

"నా గొంతుకను 25 వేల డాలర్లకు ఇన్స్యూర్ చేశాను."

"అలాగా! మరి ఆ డబ్బంతా ఏం చేశారు?" అని రెండో ఆవిడ అడిగింది.

● "మనంత తెలివి తక్కువ దద్దమ్మలింకెవరూ వుండరు."

"బహువచనం మానేద్దూ."

"పోనీ. నీ అంత తెలివితక్కువదద్దమ్మ వుండడు."

● ఒక లావుపాటావిడ అన్ని సైజులలోను వున్న అరడజనుమంది పిల్లల్ని వెంటేసుకుని బస్సులో ఎక్కింది. వాళ్ళగోల భరించలేక కండక్టరు "ఏమమ్మా! అందరినీ వెంటేసుకు రాకపోతే సగంమందిని ఇంటి దగ్గిర విడిచిపెట్టి రాగూడదుటమ్మా!" అని విసుక్కున్నాడు.

"ఇప్పుడు చేసిన పని అదే నాయనా!" అందావిడ శాంతంగా.


విశాలాంధ్రలో
విజయ ఢంకా మ్రోగిస్తున్న
ఉత్తమ చిత్రం!
తప్పక చూడండి!
నవీనచిత్రా వారి
సవతికొడుకు
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం:
వై. రంగారావు
డిస్ట్రిబ్యూటర్లు:
ఆంధ్రా: మహాలక్ష్మి పిక్చర్స్...
సీడెడ్: భాస్కర్ పిక్చర్స్......
నైజాం: శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్
REVATHI